





www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★



ఇప్పుడు వీస్తున్న 'కవిత' గాలి; దిశ ఎటు?

సమస్యాత్మక దశలో బంగ్లాదేశ్ రాజకీయ సంక్షోభం

లోపలి పేజీల్లో



సంపుటి 08, సంచిక: 180 | శుక్రవారం | 30-05-2025 | కరీంనగర్ Published from: **Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar** పేజీలు: 12+8 | వెల రూ. 5.00




నైరుతి రుతుపవనాల విస్తరణ

## బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం

రాష్ట్రంలో మూడురోజులు వర్షాలు

పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ

ప్రజాపక్షం/హైదరాబాద్

నైరుతి రుతుపవనాల విస్తరణతో పాటు బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండం పశ్చిమ బెంగాల్‌బంగ్లాదేశ్ తీరాల వెంబడి వేగంతో దాదాపు ఉత్తరం వైపు కదిలి తీవ్ర వాయుగండంగా మారిందన్నారు. ప్రస్తుతం సాగర్ ద్వీపానికి ఆగ్నేయంగా 60 కిలోమీటర్ల, దిఘాకు తూర్పు ఆగ్నేయంగా 110 కిలోమీట దూరం, బాలాసోర్కు 160 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందన్నారు. ఉత్తరం వైపు కదులుతూ సాగర ద్వీపం, ఖేపుపారా (బంగ్లాదేశ్) మధ్య తీరం దాటే అవకాశం ఉందని తెలిపారు. ఆగ్నేయ రాజస్థాన్ నుంచి వాయువ్య బంగాళాఖాతం మీదుగా పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ తీరాలకు ఆనుకొని ఉత్తర మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, గంగానది, బెంగాల్ మీదుగా సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో వాయుగుండం కేంద్రం వరకు ద్రోణి కొనసాగుతుందన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో రాబోయే మూడురోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 5 నుంచి 7 డిగ్రీల వరకు తక్కువగా ఉండే అవకాశం ఉందని చెప్పారు. గురువారం భూపాలపల్లి, ములుగు, తరువాయి 2లో

మోదీ కాలంచెల్లిన నాణెం..

# భావి ప్రధానిగా రాహుల్‌గాంధీ

అప్పటి వరకూ విశ్రమించొద్దు



కాంగ్రెస్ కార్యకర్తలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్బోధ

పాక్‌తో మోదీ యుద్ధం విరమిస్తే.. బిజెపి తిరంగయాత్రలా?

హైదరాబాద్‌లో జైహింద్ యాత్రలో పాల్గొన్న సిఎం, పిసిసి చీఫ్, మంత్రులు

ప్రజాపక్షం / హైదరాబాద్

కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీని దేశానికి ప్రధానిగా చూసే వరకూ కాంగ్రెస్ శ్రేణులు విశ్రమించొద్దని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. మోదీ కాలం చెల్లిన నాణెం లాంటి వారని, దేశానికి రాహుల్ గాంధీ లాంటి నాయకుడు కావాలన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, గాంధీ కుటుంబానిదని ఆయన గుర్తు చేశారు. ఎఐసిసిసి పిలుపు మేరకు టిపిసిసి ఆధ్వర్యంలో జై హింద్ యాత్ర గురువారం మేడ్చల్ నియోజకవర్గంలో జరిగింది. జైహింద్ యాత్ర బాచుపల్లి విఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి ప్రారంభమై నిజాంపేట కొలన్ గోపాల్ రెడ్డి కన్వెన్షన్ వరకు కొనసాగింది. ర్యక్రమంలో తరువాయి 2లో





భారత రాజ్యాంగ పరిరక్షణకు, కార్మిక హక్కుల సంరక్షణకు

# ఉద్యమాలు ఉధృతం

ఎఐటియుసి జనరల్ కౌన్సిల్ సమావేశంలో అమర్‌జిత్ కౌర్ పిలుపు



**జైపూర్ ( రాజస్థాన్) :** బడా కార్పొరేట్ అధిపతుల లాభాల కోసమే పనిచేస్తున్న మోదీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, నిరంకుశ, విధానాలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని, జులై 9వ తేదీ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఎఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్ కౌర్ పిలుపు ఇచ్చారు. రాజస్థాన్ రాజధాని నగరం జైపూర్‌లో ఎఐటియుసి జనరల్ కౌన్సిల్ సమావేశాలు గురువారం ప్రారంభం అయ్యాయి. ఇందిరాగాంధీ పంచాయత్ రాజ్ అండ్ గ్రామీణ్ వికాస్ సంస్థాన్ ఆడిటోరియంలో మూడు రోజుల పాటు జరగనున్న సమావేశాలకు ఎఐటియుసి జాతీయ అధ్యక్షుడు రమేంద్ర కుమార్ అధ్యక్షత వహించారు. గత సెప్టెంబర్ లో విశాఖపట్నంలో జరిగిన జనరల్ కౌన్సిల్ సమావేశాల తర్వాత జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సంభవించిన రాజకీయ ఆర్థిక పరిణామాలపై, ఎఐటియుసి నిర్వహించిన కార్యకలాపాలపై ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్ కౌర్ జనరల్ కౌన్సిల్ సమావేశాలలో సవివరమైన నివేదికను సమర్పించారు. ఈ సమావేశంలో అమర్‌జిత్ కౌర్ మాట్లాడుతూ పెహల్గామ్ ఉగ్రవాద ఘటన అనంతరం భారత్ –పాక్ దేశాల మధ్య తలెత్తిన సైనిక ఉద్రిక్తతల నేపథ్యంలో మే 20 వ తేదీన తలపెట్టిన సార్వత్రిక సమ్మెను కార్మిక సంఘాలు జూలై 9 వ తేదీకి వాయిదా వేసుకున్నాయని, దేశ సార్వ భౌమత్వం, జాతీయ సమైక్యత అంశంపై కార్మికవర్గం తన బాధ్యతను ప్రకటించిందని అన్నారు. అయితే బిజెపి ప్రభుత్వనేతలు జాతీయ సమైక్యతకు, సామాజిక సామరస్యానికి భంగం కలిగే ప్రసంగాలు సాగించారని, చివరికి సైనిక చర్యల గురించి తరువాయి 2లో



# తెలంగాణ ఫిలిం అవార్డులు-2024



## ప్రకటించిన జ్యూరీ

- ఉత్తమ చలన చిత్రం- కల్కి 2998ఎడి
- ఉత్తమ బాలల చిత్రం -35 చిన్న కథ కాదు
- ఉత్తమ నటుడు అల్లు అర్జున్
- ఉత్తమనటి నివేదా థామస్
- ఉత్తమ దర్శకుడు నాగ్ అశ్విన్
- ఉత్తమ సంగీత దర్శకుడు భీమ్స్
- చిన్న చిత్రాలకు జ్యూరీ పెద్ద పీట
- జూన్ 14న ప్రదానం



ప్రజాపక్షం/హైదరాబాద్

గద్దర్ తెలంగాణ ఫిలిం అవార్డు 2024 అవార్డులను ప్రభుత్వం ప్రకటించింది. సీనియర్ నటి జయసుధ నేతృత్వంలో నియమించిన జ్యూరీ నెలరోజుల పాటు సినిమాలు చూసి ఈ అవార్డులను ఎంపిక చేసింది. 10 ఏళ్ల తర్వాత తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గద్దర్ పేరుమీద ఏర్పాటు చేసిన సినిమా అవార్డులను జూన్ 14వ తేదీన ప్రదానం చేయనున్నారు. కల్కి సినిమాకు నాలుగు, లక్కీ భాస్కర్ సినిమాకు నాలుగు, రజాకార్ సినిమాకు మూడు, 35 చిన్న కథ కాదు సినిమాకు మూడు అవార్డులు లభించాయి. పొట్టెల్, రాజు యాదవ్ , గ్యాంగ్ స్టార్, ఆయ్ ...మేమ్ ఫ్రెండ్స్ అండి, ఊరు పేరు భైరవకోన వంటి సినిమాలకు జ్యూరీ పెద్ద పీట వేసింది. అవార్డులకు సంబంధించిన నివేదికను జ్యూరీ ఛైర్మన్ ప్రముఖ సినీనటీమణులు జయసుధ, ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజు నేత్వంలో జ్యూరీ బృందం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలకు అందజేసింది. అనంతరం గురువారం తెలంగాణ ఫిలిం డవలప్‌మ్మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జ్యూరీ ఛైర్మన్ జయసుధ, ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్‌రాజులు అవార్డుల వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో ఎఫ్‌డిసిఎండీ హరీష్, ఈడి కిషోర్ బాబు , జ్యూరీ సభ్యులు జీవిత, మసాదే లక్ష్మినారాయణ, వివిన్ ఆదిత్య, శివ నాగేశ్వర్ రావు, శ్రీనాథ్ , విజయ్ కుమార్, డాక్టర్ గౌతమ్, ఉమా మహేశ్వర్ రావు , ఏడిద రాజా, పాల్గొన్నారు.

**ఉత్తమ చలన చిత్రంగా'కల్కి 2998 ఎడి :**

ఉత్తమ చలన చిత్రంగా 'కల్కి 2998 ఎడీని వరించింది. అదేవిధంగా ద్వితీయ ఉత్తమ చిత్రంగా 'పొట్టెల్ ' తృతీయ ఉత్తమ చిత్రంగా 'లక్కీ భాస్కర్ ' సినిమాలు ఎంపికయ్యాయి. ఉత్తమ బాలల చిత్రంగా '35 చిన్న కథ కాదు', ఉత్తమ చారిత్రాత్మక చిత్రంగా ''రజాకార్'', డాక్టర్ ఎం. ప్రభాకర్ రెడ్డి ఉత్తమ ప్రజాదరణ చిత్రంగా ''ఆయ్ ...మేమ్ ఫ్రెండ్స్ అండి '' చిత్రాలు ఎంపికయ్యాయి. ఉత్తమ తొలి చిత్రం దర్శకుడిగా ఎదు వాశి ( కమిటీ కుర్రాళ్ళు ) సినిమాను ఎంపిక చేశారు. ఉత్తమ జాతీయ సమైక్యత, సామజిక చిత్రంగా ''కమిటీ కుర్రాళ్ళు'' ఎంపికయింది.

**వ్యక్తి గత అవార్డులు :**

ఉత్తమ దర్శకుడిగా సింగిరెడ్డి నాగ్ అశ్విన్ (కల్కి), ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ (పుష్ప2), ఉత్తమ నటిగా నివేత థామస్ (35 చిన్న కథ కాదు) గద్దర్ తెలంగాణ ఫిలిం అవార్డులను గెలుచుకున్నారు. ఉత్తమ సహాయ నటుడిగా ఎస్ జె సూర్య (సరిపోదా శని వారం), ఉత్తమ సహాయ నటిగా శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్), ఉత్తమ సంగీత దర్శకుడిగా భీమ్స్ సిసిరోలియో (రజాకార్), ఉత్తమ గాయకుడిగా సిద్ శ్రీరామ్ ఊరు పేరు భైరవకోన సినిమాలోని ''నిజమేనే చెవుతున్న జానేజానా'' పాటకు అవార్డు దక్కింది. పుష్ప2 సినిమాలోని ''సూసేకి అగ్గిరవ్వ మాదిరి ఉంటాడే నా సామీ'' పాటకు ఉత్తమ గాయనిగా శ్రేయ గోషాల్ ను గద్దర్ తెలంగాణ ఫిలిం అవార్డు వరించింది. ఉత్తమ తరువాయి 2లో

101 శాతం బిజెపిలో బిఆర్ఎస్

# విలీనానికి ప్రయత్నాలు

మరోసారి ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు – కెటిఆర్‌పై పరోక్ష విమర్శలు



ప్రజాపక్షం/హైదరాబాద్

ప్రస్తుతం బిఆర్ఎస్‌ను బిజెపిలో విలీనం చేసేందుకు 101 శాతం ప్రయత్నాలు జరుగుతున్నాయని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. తాను కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నానన్న ప్రచారాన్ని ఖండించారు. తాను చివరిసారిగా కాంగ్రెస్‌తో మాట్లాడింది 2013లోనేనని, కాంగ్రెస్ పార్టీలో తాను చేరటానికి ప్రయత్నం చేశాననటం అబద్ధమన్నారు. హైదరాబాద్‌లో కవిత గురువారం మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తన పార్టీ బిఆర్ఎస్ అని, తన నాయకుడు కెసిఆర్ అని ఆమె స్పష్టం చేశారు. బిఆర్ఎస్‌లో కెసిఆర్ మాత్రమే తన నాయకుడని తెలిపారు. కెసిఆర్ తప్ప, ఇతర నేతల నాయకత్వంలో తాను పనిచేయనని కుండ బద్దలు కొట్టినట్లు ఖరాఖండిగా చెప్పారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న వారిని గౌరవిస్తానని కవిత తెలిపారు. మా నాన్నకు తాను లేఖ రాస్తే తప్పేంటి? అయినా నీకు నొప్పి ఏంది ? అంటూ ఆ కవిత ప్రశ్నలు సంధించారు. ఇంటి ఆడబిడ్డపై ఎటు పడితే అటు మాట్లాడితే సరి కాదన్నారు. తనకు నీతులు చెబుతోన్న బిఆర్ఎస్ పార్టీ నేతలు, తెలంగాణ ప్రయోజనాలపై దృష్టి పెట్టాలంటూ సూచించారు. కెసిఆర్ నీడలో పని చేస్తోన్న వారు, తనపై ప్రతాపం చూపిస్తున్నారంటూ మండిపడ్డారు. దమ్ముంటే కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చిన సిఎం రేవంత్ రెడ్డి, బిజెపిపై మీ ప్రతాపం చూపించాలంటూ ఈ సందర్భంగా పార్టీ నేతలకు ఆమె సవాల్ విసిరారు. తాను అసలే మంచి దాన్ని కాదని, తాను నోరు విప్పితే తట్టుకోలేరంటూ బిఆర్ఎస్ నేతలను హెచ్చరించారు.

**ట్వీట్‌లతో ఉద్యమాలా? అని కెటిఆర్‌పై విసుర్లు**

క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేయకుండా, ట్విట్టర్‌లో మెసేజ్‌లు పెడితే సరిపోతాయా? అంటూ ఆమె కెటిఆర్‌ను ఉద్దేశించి ప్రశ్నలు లేవనెత్తారు. తనను రేవంత్ రెడ్డి కోవర్ట్ అనటం కరెక్టేనా? అని నిలదీశారు. పెయిడ్ ఆర్టిస్ట్‌లతో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ బిఆర్ఎస్ పార్టీ నేతలపై కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తరువాయి 2లో




చిన్న పిల్లల 'మలి ఒడి' అంగన్‌వాడీ

03


ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే

# తెలంగాణది అగ్రస్థానం



కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు రాకున్నప్పటికీ ఎకరం కూడా ఎండిపోనివ్వలేదు

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి

అనాలోచితంగా అహంకారంతో గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించిందని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం నిరుపయోగంగా ఉన్నా ఒక్క ఎకరం ఎండిపోకుండా దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ధాన్యం పండించడం జరిగిందని స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌తో కలిసి కరీంనగర్ ఉమ్మడి జిల్లా తరువాయి 2లో

మావోయిస్టు కీలక నేత

# హిడ్మా అరెస్ట్



**కోరాపుట్ (ఒడిశా):** మావోయిస్టు అగ్రనేత కుంజుమ్ హిడ్మాను ఆంధ్ర–ఒడిశా సరిహద్దు (ఎఒబి)లో పోలీసులు అరెస్ట్ చేశారు. కొరాపూట్‌లో హిడ్మాను అదుపులోకి తీసుకున్న పోలీసులు అతడి నుంచి ఎకె 47తో పాటు, 35 రౌండ్ల మందు గుండు సామగ్రి, 117 డిటోనేటర్లు (ఎలక్ట్రిక్, నాన్‌ఎలక్ట్రిక్), గన్‌పౌడర్, రేడియోలు, కత్తులు, మావోయిస్టు సాహిత్యం సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.. మావోయిస్టు వర్గాల్లో హిడ్మాగా పేరుపొందిన కుంజుమ్ హిడ్మా అలియాస్ మోహన్ ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టు కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. మూడు రాష్ట్రాల ఉమ్మడి యాంటీనక్సల్ ఆపరేషన్‌లో భాగంగా, ఒడిశాలో జిల్లా వాలంటరీ ఫోర్స్‌ను ద్వారా ఆయనను అదుపులోకి తీసుకున్నారు. మావోయిస్టుల ఏరివేతలో భాగంగా తరువాయి 2లో

ఆపరేషన్ సిందూర్

# ఇంకా ముగియలేదు

ప్రధాని నరేంద్ర మోదీ పునరుద్ఘాటన

**గ్యాంటక్:** పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టడానికి ఉద్దేశించిన ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని ప్రధాని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. ఉగ్రదాడులకు ఆపరేషన్ సిందూర్ సరైన సమాధానమని ఆయన వ్యాఖ్యానించారు. సిక్కిం 50వ రాష్ట్ర అవతరణ దినోత్సవానికి మోదీ హాజరుకావాల్సి ఉండింది. అయితే, తరువాయి 12లో

## ఆ రోజు ఎంతో దూరంలో లేదు

పిఒకె ప్రజలు భారత్‌లో కలుస్తారని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జోస్యం

**న్యూఢిల్లీ:** పాక్ ఆక్రమిత కశ్మీర్ (పిఒకె)లోని ప్రజలు భారత దేశంలో కలిసిపోయే రోజు ఎంతో దూరంలో లేదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెలిపారు. ఢిల్లీలోని సిఐఐ బిజినెస్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పిఒకెలో ఉన్న ప్రజలంతా, భారత కుటుంబంలో నాగమని వ్యాఖ్యానించారు. అక్కడి వారి అభిప్రాయాలు కూడా ఇదే విధంగా ఉన్నాయని అన్నారు. అందుకే వారు భారత స్రవంతిలో తరువాయి 12లో

# ప్రపంచం WORLD NEWS

## ద.కొరియా నేవీ గస్తీ విమానం నేలకూలి నలుగురు మృతి



సియోల్ : దక్షిణ కొరియా సైనిక విమానం నేలకూలిపోవడంతో అందులో ప్రయాణిస్తున్న నలుగురు మరణించారు. సముద్రతలంపై గస్తీ నిర్వహించే నావికాదళ విమానం కుప్పకూలిపోయిందని, అందులో ఉన్న ఇద్దరు కమిషన్డ్ ఆఫీసర్లు, మరో ఇద్దరు నాన్ కమిషన్డ్ ఆఫీసర్లు మరణించారని ఆ దేశ నావికాదళం ప్రకటించింది. ఈ ఘటనపై దర్యాప్తుకు ఆదేశించారు. గురువారం తెల్లవారుజామున 1.43 గంటలకు ఎ.పి–3 నావికాదళ విమానం గస్తీ నిమిత్తం బయలుదేరిన ఈ విమానం ఐదు నిమిషాల్లో 1.48 గంటలకు నేల కూలిపోయిందనీ, దీనికి గలకారణాలు అంతుబట్టడంలేదని, ఇది మిస్టరీగా ఉందని, విచారణ వేగంగా చేస్తున్నట్లు నావికాదళం ప్రకటించింది. జేజు ఐలాండ్‌లో తిరిగే ఈ విమానం శిక్షణ నిమిత్తం పోహాంగ్‌కు వెళ్ళినప్పుడు ప్రమాదం జరిగింది.

# ‘డోజ్’కు ఎలాన్‌మస్క్ గుడ్‌బై



**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డోనాల్ ట్రంప్ పాలనా యంత్రంగ బాధ్యతల నుండి తప్పుకుంటున్నట్లు ప్రపంచ కుబేరుడు, ట్రంప్ కుడిభుజంలా కాపుకాస్తూ వస్తున్న స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ ప్రకటించారు. మస్క్ పాత్ర పరిమితమైనదేననీ, ఆయన ఎప్పటికైనా ట్రంప్ ప్రభుత్వ యంత్రాంగం నుండి వైదొలగుతారని ముందు నుండీ అందరూ ఊహించిన విషయమే. కానీ ట్రంప్ ఎజెండాలోని చట్టసభకు సంబంధించిన అంశాలను విమర్శించిన మరునాడే మస్క్‌ను ‘డోజ్’ బాధ్యతలనుండి ఉపసంహరించే ప్రక్రియ ప్రారంభం కావడం విశేషం.

‘‘ఒక ప్రత్యేక ప్రభుత్వ ఉద్యోగిగా నా బాధ్యతలు పూర్తయ్యాయి, ప్రభుత్వ యంత్రంగంలో వృథాను అరికట్టేందుకు తనను ప్రత్యేక బాధ్యతల్లో నియమించిన ట్రంప్‌కు నా కృతజ్ఞతలు’’ అని ఎక్స్ వేదికగా ఎలాన్‌మస్క్ ప్రకటించారు. ప్రభుత్వ వ్యవస్థను పటిష్టంచేసి దానిని ఒకగాడిన పెట్టి సరైన దారిలో నడిపించడంవరకే డోజ్ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. ఎలాన్‌మస్క్ అధికారం చేపట్టిన తర్వాత డోజ్ ఏర్పడిన తర్వాత వారినికి 10 బిలియన్ డాలర్ల మేరకు డోజ్ వల్ల ప్రభుత్వ యంత్రాంగానికి వృథా ఖర్చులు తగ్గాయి. జో బైడెన్ పాలనాకాలంలో మంజూరు చేసిన లీజులు, గ్రాంటులు, కాంట్రాక్టులను రద్దుచేయడం, వాటిల్లో కోతలు విధించడంపైనే డోజ్ ప్రధానంగా దృష్టిసారించింది. ప్రపంచ సంస్థలకు అందించే సహాయంలో కూడా ట్రంప్ వల్ల కోతలు పడ్డాయి. ఫెడరల్ బడ్జెట్‌లో రెండు ట్రిలియన్ డాలర్ల మేరకు కోతలు పడేట్టు చూస్తానని వృథా అరికడతానని ఎలాన్‌మస్క్ తొలుత ప్రతిజ్ఞ చేశారు.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ (డోజ్) అనేక ఒక ప్రత్యేక విభాగాన్ని ఎలాన్‌మస్క్‌కోసం డోనాల్డ్ ట్రంప్ ఏర్పాటు చేశారు. ఈ శాఖలో భారత సంతతికి చెందిన వివేక్ రామస్వామి కూడా భాగస్వామిగా ఉన్నారు. ప్రభుత్వంలో ఉన్న వృథా వ్యవయాలను నిర్మూలించడం, ప్రభుత్వ యంత్రాంగం శక్తిసామర్థ్యాలను, పనితీరు వేగాన్ని పెంచడం, సమర్థవంతంగా పనిచేసేవిధంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని తీర్చిదిద్దడం, సమాచార సాంకేతిక వ్యవస్థ ద్వారా ప్రభుత్వ వ్యవస్థలను అధునీకరించి గరిష్ఠస్థాయి ఫలితాలు సాధించడం ఈ ‘డోజ్’ ప్రత్యేక మంత్రిత్వశాఖ లక్ష్యం. ఐతే ఎలాన్ మస్క్ తీసుకున్న నిర్ణయాలు ఒక దశలో దేశంలో తీవ్ర విమర్శలకు గురయ్యాయి. ట్రంప్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతను సృష్టించాయి. ఉద్యోగాల్లో కోత, వేలాదిమందిని రికామికీగా ఇళ్ళకు పంపేయడంతో ప్రజల్లో అసంతృప్తి చెలరేగింది. పైగా మరోవైపు ఎలాన్‌మస్క్ వ్యాపార లాభాల్లో కూడా కోత పడటంతో ఇక వ్యాపారాలపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని మస్క్ భావిస్తూ వచ్చారు. రెండు నెలల క్రితమే ఆయన ఒక ప్రకటన చేస్తూ తాను ‘డోజ్’ నుండి వైదొలగుతాననీ, తన వ్యాపారాలపైనే ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తానని ప్రకటన చేశారు. అప్పటినుండి ఆయన ట్రంప్‌తో రాసుకుపూసుకు తిరగడం, వారిద్దరి క్లోజ్డ్ సర్క్యూట్ ఫోటోల ప్రచురణ తగ్గిపోవడం ప్రారంభమైంది. ట్రంప్ దేశాధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేసిన క్షణాల్లోనే 14158 కార్యనిర్వాహక ఉత్తర్వు ద్వారా ఆయన డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎఫీషియన్సీ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు.

# 2న మళ్ళీ రష్యా–ఉక్రేన్ ప్రత్యక్ష చర్చలు

### అమెరికా విదేశాంగమంత్రికి లోవరోవ్ ఫోన్‌కాల్

**మాస్కో :** ఉక్రేన్‌తో రెండో విడత శాంతి చర్చలకు రష్యా ముహూర్తం నిర్ణయించిది. జూన్ రెండో తేదీన ఇస్తాంబుల్‌లో ఉక్రేన్‌తో ముఖాముఖీ సంప్రదింపులు చేస్తామని రష్యా ప్రకటించింది. రష్యాతో తాము శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నామనీ, కానీ శాంతి చర్చలకు సంబందించిన నిబంధనలను ముందుగానే ప్రకటించాలని ఉక్రేన్ చెప్పింది. రష్యా ప్రభుత్వం ఇప్పటికే ఉక్రేన్‌తో చర్చలకు సంబంధించి సుదీర్ఘమైన విరణాత్మకమైన ఒక మెమొరాండంను తయారు చేసింది. ఒప్పంద పత్రాల తయారీ కార్యక్రమం తుదిదశలో ఉందని రష్యా ఉన్నతాధికార దౌత్య ప్రతినిధులు గడచిన 48 గంటలుగా ప్రకటనలు చేస్తున్న తరుణంలో ఇస్లాంబుల్‌లో చర్చలకు ప్రకటన వెలువడింది. ఇస్తాంబుల్‌లో చర్చల నిమిత్తం ప్రత్యేక ప్రతిపాదనలను రష్యా సిద్ధం చేసిందని రష్యా విదేశాంగమంత్రి సెర్గీ లోవరోవ్ గురువారంనాడు అమెరికా విదేశాంగమంత్రి మార్కో రుబియోకు ఫోన్ ద్వారా తెలియజేశారు. రష్యాను ఆనుకుని ఉక్రేన్‌లో ఉన్న రష్యన్ భాష మాట్లాడే ప్రజలపై అణచివేత చర్యలు చేపట్టకూడదని, రష్యా మాతృభాషను, ఉక్రేన్‌లో ఉన్న రష్యా సంస్కృతిని కాపాడాలని, తాము ఆక్రమించిన భూభాగాలను తమ స్వాధీనం చేయాలని, నాటో కూటమి రష్యా దిశగా విస్తరించకూడదనీ, ఉక్రేన్‌కు నాటో కూటమి సభ్యత్వం ఇవ్వకూడదని రష్యా గడచిన మూడు సంవత్సరాలుగా చేస్తున్న డిమాండ్లనే ఈ మెమొరాండంలో కూడా ఇంకా వివరణాత్మకంగా పేర్కొన్నట్లు భావిస్తున్నారు. కానీ మెమొరాండంలో ఉన్న విషయాలను చర్చలకు ముందుగానే తాము మీడియా ద్వారా బహిరంగంగా చర్చించేందుకు సిద్ధంగా లేమని రష్యా నిర్ద్వంద్వంగా ప్రకటించింది. ఈ చర్చలకు ఎలాంటి షరతులు విధించారన్న విషయాన్ని క్రెమ్లిన్ వర్గాలు బయటపెట్టలేదు. ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్స్కీ మాత్రం ఈ సారి చర్చలు రష్యా–ఉక్రేన్ మధ్య ద్వైపాక్షికంగా కాకుండా అమెరికా ప్రతినిధులు కూడా పాల్గొనేవిధంగా త్రైపాక్షిక చర్చలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. రష్యా–ఉక్రేన్ మధ్య మే 16వ తేదీన ఇస్తాంబుల్‌లో మొదటిసారి ముఖాముఖీ జరిగిన చర్చలు విఫలమయ్యాయి. ఐతే మరోసారి చర్చలకు రెండు దేశాలూ ఆనాడే సుముఖత వ్యక్తం చేశాయి. గడచిన శుక్ర,శని,ఆది(మే 23,24,25) వారాలలో రెండు దేశాలు దాదాపు 1000 మంది వంతున బందీ సైనికులను పరస్పరం అప్పగింతలు చేసుకున్నాయి. మే 29 నాటికి రెండు దేశాలమధ్యా యుద్ధం,1,190 రోజులకు చేరింది. మే నెలలో ఒకవైపు చర్చల ప్రస్తావన చేస్తూనే మరోవైపు రష్యా భారీస్థాయిలో ఉక్రేన్‌పై దాడులను ఉద్ధృతం చేసింది. ఆ దేశానికి తీవ్ర నష్టం కలిగించింది.

ఒకవైపు చర్చల ప్రక్రియ కొనసాగుతుండగా మరోవైపు యుద్ధం కొనసాగుతోంది. రష్యా వెస్ట్ బ్యాటిల్ గ్రూప్ ఉక్రేన్‌కు చెందిన 37 డ్రోన్ నియంత్రణ కేంద్రాలను ధ్వంసం చేసినట్లు రష్యా బ్యాటిల్ గ్రూప్ ప్రతినిధి ఇవాన్ బిగ్మా టాస్ వార్తాసంస్థకు చెప్పారు. దక్షిణాన డోనెట్క్స్‌లోని క్రమటోర్క్స్‌లోని ఉక్రేన్‌కున్న బలమైన కేంద్రాలను కూడా తుడిచిపెట్టినట్లు చెప్పారు.

## తెలంగాణ ఫిలిం అవార్డులు2024

(మొదటి పేజీ తరువాయి)

హాస్య నటుడిగా జ్యూరీ ఇద్దరినీ ఎంపిక చేసింది. ’’మత్తువదలరా2’’ సినిమాలో నటించిన వెన్నెల కిషోర్ , సత్య ఇద్దరికీ కలిపి ఉత్తమ హాస్య నటుడి అవార్డు ప్రకటించింది. అంతేకాకుండా ఈ సినిమాలోనే హీరోయిన్ గా నటించిన ఫరియా అబ్దుల్లాను జ్యూరీ ప్రత్యేక అవార్డు వరించింది. మత్తువదలరా2 సినిమాలో ఆమె నటించడంతో పాటు ర్యాప్ పాటను రాసుకుని ఆమెనే పాడినందుకు ఫరియాను జ్యూరీ ప్రత్యేక అవార్డుకు ఎంపిక చేసింది. దీంతో మత్తువదలరా2 సినిమాకు మూడు అవార్డులు లభించాయి. అలాగే ఉత్తమ బాల నటుల అవార్డును కూడా ఇద్దరికీ ఇచ్చారు. ’35 చిన్న కథ కాదు’ సినిమాలో నటించిన అనుదేవ్ పోతుల, ’’మెర్సీ కిల్లింగ్’’ సినిమాలో నటించిన బేబీ హారిక కు ఉత్తమ బాల నటుల అవార్డు లభించింది. ఉత్తమ కథ రచయితగా శివ పాలడుగు (మ్యూజిక్ షాప్ మూర్తి), ఉత్తమ స్క్రీన్ ప్లే రచయితగా వెంకీ అట్లూరి ( లక్కీ భాస్కర్ )లకు అవార్డు లభించింది. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాతో ఆస్కార్ అవార్డును అందుకున్న పాటల రచయిత చంద్ర బోస్ ’’రాజు యాదవ్’’ సినిమాలో రాసిన ’’లేదే లేదే లేదే ప్రేమసలే లోకం లోన ప్రేమే లేదసలే’’ అనే పాటకు గద్దర్ తెలంగాణ ఫిలిం అవార్డు ఉత్తమ గేయ రచయితగా జ్యూరీ ఎంపిక చేసింది. ఉత్తమ సినిమాటోగ్రాఫర్ గా విశ్వనాథ్ రెడ్డి (గామి), ఉత్తమ ఎడిటర్ గా నవీన్ నూలి (లక్కీ భాస్కర్), ఉత్తమ ఆడియోగ్రాఫర్ గా అరవింద్ మీనన్ (గామి), ఉత్తమ నృత్య దర్శకుడిగా గణేష్ ఆచార్య ’’దేవర’’ సినిమాలోని ఆయుధ పూజ పాటకు అవార్డు లభించింది. ఉత్తమ ఆర్ట్ డైరెక్టర్ గా అదినితిన్ జిహాని చౌదరి(కల్కి), ఉత్తమ యాక్షన్ క్రియోగ్రాఫర్ గా చంద్ర శేఖర్ రాథోడ్ (గ్యాంగ్ స్టార్ ), ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్ గా నల్ల శ్రీను (రకజార్) అవార్డుకు ఎంపికయింది. ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్ అవార్డును కూడా ఇద్దరికి ఇచ్చారు. కల్కి సినిమాలో డిజైన్ చేసిన కాస్ట్యూమ్స్ కొరకు అర్చన రావు , అజయ్ కుమార్ లకు ఈ అవార్డుకు ఎంపిక చేశారు.

నెలరోజుల పాటు 62రెండు సినిమాలను చూసిన జ్యూరీసభ్యులు నలుగురికి జ్యూరీ అవార్డులు ఇచ్చే అవకాశం ప్రభుత్వం కల్పించింది. దీంతో జ్యూరీ సభ్యులు హీరో, హీరోయిన్ , సినిమా, డైరెక్టర్ ఇలా నాలుగు విభాగాల నుంచి ఎంపిక చేశారు. లక్కీ భాస్కర్ లో హీరోగా నటించిన మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్, పొట్టెల్ సినిమాలో నటించిన హీరోయిన్ అనన్య నాగళ్ళ, సినిమా దర్శకు లు సుజిత్ అండ్ సందీప్, రాజు యాదవ్ సినిమాలను జ్యూరీ అవార్డులకు ఎంపిక చేసింది. ఈ 4 కాకుండా మత్తువదలరా2 సినిమాలో హీరోయిన్ గా నటించి ర్యాప్‌సాంగ్ రాసుకుని పాడిన ఫరియా అబ్దుల్లా ప్రతిభను పరిగణలోకి తీసుకుని స్పెషల్ జ్యూరీ అవార్డుకు, గద్దర్ తెలంగాణ ఫిలిం అవార్డుకు ఉత్తమ పుస్తకంగా రెంటాల జయదేవ్ రాసిన ’’మన సినిమా ఫస్ట్ రీల్’’ను ఎంపిక చేశారు.

## తీవ్ర వాయుగుండం

(మొదటి పేజీ తరువాయి)

కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల వర్షాలు కురుస్తాయన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. జూన్ ఒకటిన కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ జిల్లాలో వర్షాలు కురిసే సూచనలున్నాయని చెప్పారు. జూన్ 2న భువనగిరి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేశారు.

## హిడ్మా అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

భారత ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టిన విషయం తెలిసిందే. ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవ రావు అలియాస్ బసవరాజు ఎన్‌కౌంటర్ తర్వాత ఆపరేషన్ కగార్ మరింత దూకుడుగా కొనసాగుతోంది. ఛత్తీస్‌గఢ్‌తో పాటు ఎఒబి ప్రాంతంవైపు కూడా భద్రతా బలగాలు పెద్ద ఎత్తున దృష్టిసారించాయి. కాగా, కొందరు మావోయిస్టు అగ్ర నేతలు తాము లొంగిపోవడానికి సిద్ధంగా ఉన్నామని పోలీసులకు సమాచారం అందిస్తున్నట్టు ప్రచారం జరిగింది. అదే సమయంలో హిడ్మా అరెస్టును పోలీసులు ప్రకటించడం గమనార్హం. కోరాపుట్ జిల్లాలో హిడ్మాను అరెస్ట్ చూపించారు పోలీసులు. ఒడిశాలోని బోయిపారిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్గూడ గ్రామానికి సమీపంలో ఉన్న అటవీప్రాంతంలో హిడ్మాను అరెస్ట్ చేసినట్టు పోలీసులు వివరించారు. ముఖ్యంగా ఒడిశాలో కొన్ని ప్రాంతాల నుంచి భారీగా పేలుడు పదార్థాలును తీసుకువస్తున్నారన్న విశ్వసనీయ వర్గాల సమాచారంలో పక్కా పథకం ప్రకారం హిడ్మాను అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు.

## రాహుల్‌గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రితో పాటు టిపిసిసి అధ్యక్షుడు బి.మహేష్‌కుమార్‌గౌడ్, ఎఐసిసి తెలంగాణ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, ప్రభుత్వ సలహాదారులు, మంత్రులు, ఎంపిలు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కొలన్ గోపాల్‌రెడ్డి కన్వెన్షన్‌లో జరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తూ యుద్ధం బిజెపి, ప్రధాని మోదీ సొంత వ్యవహారం కాదని, దేశ భద్రత అంశమని, దేశ ప్రజలు వీరతిలకం దిద్ది యుద్ధం చేయమంటే అమెరికా అధినేత ట్రంప్ చెప్పారని మోదీ యుద్ధం విరమించారని, మోదీ ప్రభుత్వం దేశ భద్రతను ట్రంప్ దగ్గర తాకట్టు పెట్టిందని విమర్శించారు. భారత సైనికుల ఆత్మస్థైర్యాన్ని బిజెపి దెబ్బతీస్తే వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు కాంగ్రెస్ జైహింద్ యాత్ర చేపట్టిందన్నారు. మరి నేడు దేనికోసం బిజెపి నేతలు తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. పహల్గామ్‌లో భారతీయుల గుండెల్లో తూటాలు దించిన ఒక్కరు కూడా ప్రాణాలతో ఉండొద్దని ఆనాడు నెక్లెస్ రోడ్ వేదికగా నినదించామని, ప్రపంచ పటంలో పాకిస్థాన్ కనిపించొద్దని, ఇందుకు ప్రధానికి మనమంతా మద్దతుగా ఉంటామని ప్రకటించామన్నారు. అఖిలపక్ష భేటీకి హాజరై రాహుల్ గాంధీ, మల్లికార్జునఖర్గే స్పష్టంగా కేంద్రానికి మద్దతు పలికారని తెలిపారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేసుకునేందుకు పాక్‌పై యుద్ధం చేయాలని, రాజకీయాలకు అతీతంగా అండగా ఉంటామని స్పష్టంచేశారని, కానీ నాలుగు రోజుల యుద్ధం తరువాత ఏం జరిగిందో గానీ అర్థాంతరంగా మోదీ ప్రభుత్వం యుద్ధాన్ని ముగించిందన్నారు. యుద్ధ విరమణ చేసే ముందు ఎందుకు అఖిలపక్షం అభిప్రాయం తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధ తంత్రాన్ని నడిపించగలడని, ఆనాడు చైనాపై యుద్ధం ప్రకటించి చైనాకు గట్టిగా బుద్ధి చెప్పిన ఘనత అప్పటి ప్రధాని ఇందిరా గాంధీదన్నారు. భారత సైన్యంలోని జవాన్ కల్నల్ సంతోష్‌ను చైనా పొట్టన పెట్టుకుంటే మోదీ కనీసం చైనాకు బుద్ధి చెప్పే ప్రయత్నం చేయలేదన్నారు. 1971లో భారత్ పాక్ యుద్ధం సమయంలో అమెరికా మధ్యవర్తిత్వం అవసరంలేదని నిర్మొహమాటంగా చెప్పిన ధీశాలి ఇందిరాగాంధీ అన్నారు. ఆనాటి యుద్ధంలో ఇందిరాగాంధీ పాకిస్తాన్‌ను రెండు ముక్కలు చేసి చూపారని సిఎం గుర్తుచేశారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితో పాకిస్థాన్‌ను రెండుముక్కలు చేయాలని, ఇందుకు మద్దతుగా ఉంటామని కాంగ్రెస్ ప్రకటిస్తున్నదని సిఎం చెప్పారు.

## విలీనానికి ప్రయత్నాలు

(మొదటి పేజీ తరువాయి)

చేయాల్సిన పని చేయకుండా, కేవలం ట్విట్‌కే పరిమితమైతే ఎలా అని కవిత కెటిఆర్ ఉద్దేశించి ప్రశ్నించారు. పార్టీని నడిపించే సత్తా లేనివారు తనకు నీతులు చెబుతున్నారని ఆమె మండిపడ్డారు. తాను లేఖ ఎందుకు రాశానని అంటున్నారని, గతంలో వంద లేఖలు రాశానని, వాటిని కెసిఆర్ చదివాక ప్రతిసారీ చించివేసేవారని గుర్తు చేసుకున్నారు. అంతర్గత విషయాలపై తాను రాసిన లేఖను ఎందుకు బయటపెట్టారని ప్రశ్నించారు. తానుపార్టీకి అండగా ఉన్నప్పటికీ కొందరు తనను దూరం పెట్టాలని చూస్తున్నారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తాను కూడా కెసిఆర్ లాగే ‘తిక్కదాన్ని’ అని, ఎవరికీ భయపడనని స్పష్టం చేశారు. పార్టీ చేయాల్సిన పనుల్లో సగం తానే చేస్తున్నానని, కడుపులో బిడ్డను పెట్టుకుని ఉద్యమంలో ఊరూరా తిరిగానని ఆమె అన్నారు.

**కెసిఆర్‌కు నోటీసులు ఇస్తే పట్టించుకోరా?**

తాను కెసిఆర్‌ను ఎప్పుడు కలిసేది చెప్పనని, దానికి ఎలాంటి డెడ్‌లైన్ లేదని కవిత తెలిపారు. కొత్త పార్టీ పెట్టాల్సిన అవసరం లేదని, ఉన్న పార్టీని కెసిఆర్ కాపాడుకుంటే చాలన్నారు. కెసిఆర్ నాయకత్వంలో తప్ప ఎవరి నాయకత్వంలోనూ పని చేసేది లేదని స్పష్టం చేశారు. కొందరు తామే కెసిఆర్‌ను నడిపిస్తున్నామని చెప్పుకుంటున్నారని, ఆయనను నడిపించే వారు ఉన్నారా అని ఆమె మండిపడ్డారు. బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్‌కు కాళేశ్వరంపై ఏర్పాటు చేసిన కమిషన్ నోటీసులు ఇస్తే, పార్టీ ఎందుకు కార్యాచరణ తీసుకులేదని పార్టీ నేతలను ఆమె సూటిగా ప్రశ్నించారు.

**జైల్లోనే ఉంటా.. బిజెపిలో కలపొద్దని చెప్పా...**

బిజెపికి బిఆర్‌ఎస్‌ను అప్పగించే ప్రయత్నం జరుగుతుందని ఆమె అభిప్రాయమన్నారు. తనను కాంగ్రెస్ కోవర్ట్ అన్నారు. మరి బిఆర్‌ఎస్‌లో బిజెపి కోవర్టులు ఉన్నారనుకోవాలా? అని సందేహం వ్యక్తం చేశారు. తాను జైలులో ఉన్నప్పుడే, బిజెపిలో బిఆర్‌ఎస్‌ను కలపొద్దని కెసిఆర్‌ను కోరానని వెల్లడించారు. తొందరపాటు నిర్ణయం వద్దని జైల్లో ఉన్నప్పుడు కెసిఆర్ కు సూచించానన్నారు. ఆరు నెలలు కాదు, సంవత్సరాలు అయినా జైల్లో ఉంటానని కెసిఆర్ కు తాను స్పష్టం చేశానని కవిత ఈ సందర్భంగా చెప్పారు. జైలు వెళ్ళేటప్పుడు పార్టీకి, పదవికి రాజీనామా చేస్తానంటే కెసిఆర్ వద్దన్నారని గుర్తు చేసుకున్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలే నిజామాబాద్ ఎంపిగా తనను ఓడించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

**వెన్నుపోటు రాజకీయాలు రావు..** బిజెపి నేతలకు చెందిన ఆసుపత్రుల ప్రారంభోత్సవాలకు వెళ్ళింది ఎవరో అందరకీ తెలుసునంటూపార్టీలోని అగ్రనేతలను ఆమె పరోక్షంగా విమర్శించారు. తనలేఖ లీక్ చేసిందెవరు తేల్చమంటే, తనపై పడి ఏడుస్తున్నారంటూ మండిపడ్డారు. పదవులు కోరినట్లు తనపై పత్రికల్లో తప్పుడు వార్తలు రా యించారన్నారు. వెన్నుపోటు రాజకీయాలు తనకు రావని, సూటిగా మాట్లాడుతానన్నారు.

**కొందరు స్థాయికి మించి ఊహించుకుంటు–న్నారు...** సామాజిక తెలంగాణ సాధన కోసం తాను పోరాడుతానన్నారు. మా వాళ్ళు కొందరు, సోషల్ మీడియాలో మహాభారతం క్యారెక్టర్లు వేస్తున్నారంటూ వ్యంగ్యంగా అన్నారు. వారు స్థాయికి మించి ఊహించుకుంటున్నారంటూ ఎద్దేవా చేశారు. వరంగల్ సభ తమ వల్లనే సక్సెస్ అయిందని కొందరు ఊహించుకుంటున్నారన్నారు. కెసిఆర్‌ను మోసేంత పెద్దవాళ్ళు అయిపోయామని వారంతా భావిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎపి సిఎం చంద్రబాబు ఏమి చేసినా, కేంద్రం అడ్డుకోవటం లేదని ఒకింత అసహనాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఇప్పటికీ గోదావరి నదీ జలాలు పంపకం సరిగా జరగలేదన్నారు.

## తెలంగాణది అగ్రస్థానం

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి, ఇందిరమ్మ ఇల్లు, భూభారతి, వరి ధాన్యం కొనుగోళ్లు, వర్షాకాలం పంట సన్నద్ధతపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో గురువారం కరీంనగర్ కలెక్టరేట్‌లో సమీక్షించారు. దేశంలోనే ఖరీఫ్, రబీ సీజన్‌లో రికార్డు స్థాయిలో 285 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం తెలంగాణలో ఉత్పత్తి అయ్యిందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ ఇంత ధాన్యం ఉత్పత్తి కాలేదని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు చేసి రైతులకు మే 28 వరకు రూ.13 వేల కోట్లు చెల్లించామని చెప్పారు. గతంలో మే 28 వరకు 3500 కోట్లు మాత్రమే చెల్లించారని, దీంతో ఏ స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు చెల్లించామో చూడాలన్నారు. రూ.లక్షా 20వేల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా ఉన్నా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మూడు బ్యారేజీల్లో నీళ్లు లేకపోయినా ఎకరం ఎండిపోకుండా రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి చేయించిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదేనని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ చేసింది కెసిఆర్, నిర్మించింది కెసిఆర్ ప్రభుత్వం, కూలింది కెసిఆర్ ప్రభుత్వ హయాంలోనేనని ఉత్తమ్ తెలిపారు. బిఆర్‌ఎస్ మద్దతుతో ఏర్పడిన ఎన్‌డిఎస్‌ఏ చట్టం ప్రకారం విచారణ జరిపితే అర్థరహితంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. జ్యుడిషియల్ కమిషన్ ఇచ్చే విచారణ నివేదిక ప్రకారం ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. సిడబ్ల్యూసి నిబంధనలకు విరుద్ధంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని, తుమ్మడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తే 60 లక్షల కోట్లు మిగిలేదని తెలిపారు. నీటివనరులు ఉండి ప్రజలకు ఉపయోగపడేలా ఉంటే ప్రాజెక్టులు చేపడతమాన్నారు. ఖరీఫ్ సీజన్‌ల ఎస్సారెస్పీ నీటి విడుదల ప్రణాళికలో స్థానిక ఎమ్మెల్యే, ఎంపిలను భాగస్వామ్యం చేస్తామన్నారు. ప్రాజెక్టులో పేరుకుపోయిన సిల్ట్ తీసి పూర్వపు సామర్థ్యం తీసుకుని వస్తామని ఉత్తమ్ చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇరిగేషన్ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేశామన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాలువలు, తూములు, ఓటి మరమ్మత్తు పనులు, ఓఅండ్‌పి క్రింద పూర్తి చేయాలన్నారు. అందుకు సాగునీటి పారుదల శాఖ అధికారులు తక్షణమే ప్రతిపాదన రూపొందించాలని, వెంటనే నిధులు మంజూరు చేస్తామన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. సింగరేణి భూముల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. బండ్ల వాగు ఎత్తిపోతల పథకాన్ని వారం రోజుల్లు ప్రారంభిస్తామని, పాలకుర్తి ఎత్తిపోతల పథకం, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణ పనులకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. యాసంగి పంట సన్న రకాల వడ్లను బాయిల్డ్ రైస్ గా మార్చేందుకు ప్రభుత్వం రైస్‌మిల్లుల ప్రతిపాదనలు ఆమోదిస్తుందన్నారు. రోళ్ల వాగు ప్రాజెక్టు అటవీ అనుమతులు వచ్చేలా జగిత్యాల కలెక్టర్ అవసరమైన చర్యలు తీసుకవాలన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి తీరుతుందన్నారు. నారాయణపురం రిజర్వాయర్, కొండగట్టు ఎత్తిపోతల పథకం, కలికోట సూరమ్మ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. వారం రోజుల పాటు ధాన్య ం కొనుగోళ్ల పట్ల కలెక్టర్లు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. కరీంనగర్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను త్వరలోనే పరిష్కరించి ఇంటి పట్టాలు కేటాయిస్తామని అన్నారు.

**ధరణిని బంగాళాఖాతంలో వేశాం : మంత్రి శ్రీధర్‌బాబు...**

గత ప్రభుత్వం ధరణితో రెవెన్యూ వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని రాష్ట్ర ఐటి పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. అ లాంటి ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పి వేశామన్నారు. భూ సమస్యలు లేకుండా భవిష్యత్తులో రాకుండా భూ భారతి చట్టం తీసుకొచ్చి జూన్ 2 నుంచి అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగు విస్తీర్ణం పెరిగి భారీగా ధాన్యం ఉత్పత్తి అయ్యిందని గత, పాలకులు ప్రచారం చేసుకుంటున్నారని, ప్రస్తుతం కాళేశ్వరం నీళ్లు ఉపయోగించకుండానే రికార్డు స్థాయిలో పంట పండించడం జరిగిందన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఆదేశాలు మేరకు కాళేశ్వరంలో నీటిని నిలువ చేయడం లేదని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి దోహదపడుతుందన్నారు. ఆధార్ కార్డు మాదిరిగా భూధార్ కార్డు ఇస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను పారదర్శంగా ఎంపిక చేయాల్సిన బాధ్యత కలెక్టర్, ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు.

**ఇందిరమ్మ ఇండ్లలో అవినీతికి ఆస్కారం లేదు : మంత్రి పొన్నం ప్రభాకర్...**

ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో ఎక్కడ అవినీతికి ఆస్కారం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మన ప్రభుత్వం నియోజకవర్గానికి 3500ఇండ్లు మం జూరు చేస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను సానుకూలంగా ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలన్నారు. కరీంనగర్ హుస్నాబాద్ నియోజకవర్గంలో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో వందల ఇండ్ల నిర్మాణాలను సైతం పూ ర్తిచేయలేదన్నారు. తమప్రభుత్వం 3500 ఇండ్లను ప్రతి నియోజకవర్గానికి కేటాయిస్తుందని తెలిపా రు. ప్రభుత్వ విప్ శ్రీనివాస్, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్క కొమురయ్య, ప్రభుత్వ సలహాదారుడు వేణుగోపాల్ రావు, రామగుండం, జగిత్యాల, పెద్దపల్లి, చొప్పదండి ఎమ్మెల్యేలు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, డాక్టర్.సంజయ్, విజయరమణారావు, మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణతో పాటు జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఉద్యమాలు ఉధృతం చేయాలి!

(మొదటి పేజీ తరువాయి)

మీడియాకు వివరించిన సోఫియా ఖురేషిని మతం పేరుతో అవమానించే దుస్థితికి కూడా దిగజారారని అమర్జీత్ కౌర్ విమర్శించారు. సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తిన సందర్భంలో జాతీయ సమైక్యతకు, సామాజిక సామరస్యానికి భంగకరంగా వ్యవహరించిన బిజెపి ప్రభుత్వ అజెండాకు వ్యతిరేకంగా పోరాడటం, భారత ప్రజాస్వామ్య, లౌకికవాద రాజ్యాంగాన్ని రక్షించుకోవడం కార్మిక వర్గ కర్తవ్యమని అమర్జీత్ కౌర్ ప్రకటించారు. పెహల్ గావ్ ఘటన జరగడానికి దారిచ్చిన భద్రతా వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి పాలక పక్షాలు , పాలకపక్ష మీడియా సాగించిన తప్పుడు ప్రచారం ప్రజలను యుద్ధ మానసిక స్థితిలోకి నెట్టిందని విమర్శించారు. సామాజిక మాధ్యమాల్లో తీవ్రజాతీయవాదం వికృతరూపం దాల్చి సామాజిక వివేకాన్ని దెబ్బతీసే పరిస్థితి తలెత్తిందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వారెంతగా దేశభక్తితో కాగిగోల చేసినా పఠాన్ కోట్ , పహల్ గావ్ ఘటనలో ప్రభుత్వ వైఫల్యంపై ప్రధానమంత్రి దేశానికి సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. బిజెపిలో అంతరంగిక సమస్యలు వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో, బిహార్ ఎన్నికల ముందు పెహల్ గావ్ ఘటన జరగడం , సైనిక చర్యలకు దిగడం సందేహాలకు తావిస్తున్నదని , దాని వెనుక కుట్ర ఉన్నదన్న అనుమానం వ్యక్తం అవుతోందని అమర్జీత్ కౌర్ అన్నారు. ప్రస్తుతం తీవ్రవాద వ్యతిరేక పోరాటంపై జరగాల్సిన చర్చ అగ్రదేశాల ఆయుధ సామర్థ్యంపైకి మరలిందని, భారత్ పాక్ దేశాల సరిహద్దు చివరికి అగ్రరాజ్యాల ఆయుధ పరీక్షకు రంగస్థలంగా మారిందని , మోదీ ప్రభుత్వం సామ్రాజ్యవాద దేశాల చేతిలో కీలుబొమ్మగా మారిందని అమర్జీత్ కౌర్ ధ్వజం ఎత్తారు. సైనిక చర్యల విరమణ నిర్ణయాన్ని ముందుగా ప్రకటించడంతో పాటు తానే యుద్ధాన్ని నివారించానని డొనాల్డ్ ట్రంప్ పదేపదే ప్రకటించినా మోదీ ప్రభుత్వం మౌనం పాటించడం వల్ల మనదేశ విదేశాంగ విధానం ప్రపంచంలో నవ్వులపాలైందని అన్నారు. పెహల్ గావ్ తీవ్రవాద ఘటనకు వ్యతిరేకంగా ముస్లిములు, పండిట్లు, మొత్తం కాశ్మీరీ సమాజం ఏకమై ముక్తకంఠంతో రోడ్లపైకి వచ్చిందని, ఆ పరిణామంలోని సానుకూల అంశాన్ని విస్మరించి, పాక్ తో యుద్ధం పేరుతో దేశంలో మరోసారి కశ్మీరీ వ్యతిరేక, ముస్లిం వ్యతిరేక విద్వేష ప్రచారాన్ని ఆర్ఎస్ఎస్ బిజెపి సంస్థలు ఉధృతంగా కొనసాగించడం సిగ్గుచేటని అన్నారు. ఇలాంటి విద్వేష ప్రచారాన్ని కార్మికవర్గం ముక్తకంఠంతో ఎదుర్కొంటుందని ఆమె స్పష్టం చేశారు. భారతీయ ప్రజలు చిరకాలంగా నిరంతరం పాలస్తీనా ప్రజలకు మద్దతుగా నిలిచారని, పాలస్తీనా స్వతంత్రరాజ్య డిమాండ ను బలపరిచారని అయితే వాజ్ పాయి కాలంలో మొదలైన ఇజ్రాయెల్ అనుకూల విధానం మోదీ హయాంలో ఇజ్రాయెల్ జాత్యహంకార నరమేధానికి మద్దతు ఇచ్చేస్థాయికి దిగజారిందని , దీనిని భారత ప్రజానీకం వ్యతిరేకించాలని పిలుపు ఇచ్చారు. మతోన్మాదం , మెజారిటీ ఆధిపత్యవాదం , తీవ్రజాతీయవాదం , వంటి భావోద్వేగ అంశాలను మనదేశంలో సాగుతున్న బహిరంగ చర్చలో ప్రధానం చేస్తున్నారని, అయితే కార్మిక వర్గం ఈ ఉచ్చులో పడకుండా పాలకవర్గ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ విధానాలను చర్చలోకి తేవాలని అమర్జీత్ కౌర్ పిలుపు ఇచ్చారు. దేశంలో కార్మికవర్గ, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు విచ్చలవిడిగా కొనసాగు తున్నాయని , వాటిని ప్రతిఘటిస్తూ జులై 9 న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయడానికి ఇప్పటి నుంచి ప్రయత్నాలు ఉధృతం గా సాగించాలని అమర్జీత్ కౌర్ పిలుపు ఇచ్చారు.

ఉద్యోగాల నుండి తొలగించడం, పనిగంటలు పెంచడం, వేతనాలకు కోత పెట్టడం, కార్మిక హక్కులను హరించడం, పాలకపక్షాల విధానంగా తయారయ్యిందని ఆమె విమర్శించారు. కొద్దిమంది కార్పొరేట్ యజమానులకు పదహారు లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేసిన ప్రభుత్వం శ్రామిక ప్రజలపై పెను భారాలను వేస్తోందని అన్నారు.

సెంట్రల్ పే కమిషన్ ను వెంటనే నియమించడం, కనీసవేతనం 36 వేల రూపాయలుగా పెంపుదల, ధరల నియంత్రణ, వలస కార్మికుల సమస్యల పరిష్కారం , గ్రామీణ ఉపాధిహామీ పథకం కార్మికుల పనిదినాల పెంపుదల, భవన ,ఇతర నిర్మాణ రంగ కార్మికుల సమస్యల పరిష్కారం, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ సిబ్బందిగా పరిగణించడం, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మనెంట్ చేయడం , కనీస పింఛను పెంపుదల, ఈపీఎఫ్ సమస్యల పరిష్కారం, అసంఘటిత కార్మికుల జీవన స్థితిగతుల మెరుగుదల వంటి సమస్యలపై ఉద్యోగ కార్మిక వర్గాల పోరాటాలను రెట్టింపు చేయాలని ఆమె పిలుపు ఇచ్చారు.

ఉదయం సమావేశాల ప్రారంభ సూచకంగా ఎఐటియుసి రాజస్థాన్ రాష్ట్ర సమితి అధ్యక్షుడు, జాతీయ ఉపాధ్యక్షుడు ఎంఎల్ యాదవ్ సభా ప్రాంగణంలో ఏఐటీయూసీ పతాకాన్ని ఎగురవేశారు. గత సమావేశాల అనంతరం కన్నుమూసిన జాతీయ అంతర్జాతీయ కార్మికోద్యమ , వామపక్ష నేతలకు , విభిన్న జీవన రంగాలకు చెందిన ప్రముఖులకు, గాజా నరమేధంలో, పహల్ గావ్ తీవ్రవాద దాడిలో, ప్రకృతి విపత్తులలో , పారిశ్రామిక ప్రమాదాల్లో అశువులు బాసిన ప్రజలకు సంతాపం తెలిపే తీర్మానాన్ని ఏఐటీయూసీ జాతీయ ఉపాధ్యక్షుడు విద్యాసాగర గిరి ప్రవేశపెట్టారు. సమావేశం రెండు నిముషాలు మౌనం పాటించింది.

జాతీయ అధ్యక్షుడు రామేంద్ర కుమార్ మాట్లాడుతూ దేశంలో తలెత్తిన నూతన పరిస్తితులకు అనుగుణంగా కార్మికవర్గం తన పోరాటాలను రూపొందించుకోవాలని పిలుపు ఇచ్చారు. సరిహద్దులో పోరాడే సైనికులకు కార్మికవర్గం తప్పనిసరిగా సంఘీభావం ప్రకటిస్తుందని , మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. అయితే ప్రజలను మత ప్రాతిపదికపై విభజించేందుకు పాలకవర్గాలు చేసే కుట్రలను ఎదుర్కుంటుందని ప్రకటించారు. జనరల్ కౌన్సిల్ సమావేశాలలో పాల్గొనే ప్రతినిధులు అందరూ అపారమైన అనుభవం , పరిజ్ఞానం కలిగిన కార్మిక యోధులని, వారికి ఉపన్యాసాలు ఇవ్వాల్సిన అవసరం లేదని, వారి లక్ష్యాలు, మార్గాలు వారికి తెలుసునని అన్నారు. ఎర్రజెండాని భుజాన వేసుకుని పట్టుదలగా ముందుకుపోవడమే ముందున్న కర్తవ్యమని రామేంద్రకుమార్ అన్నారు.

దేశం నలుమూలల నుండి దాదాపు 270 మంది ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు. ఏఐటీయూసీ జాతీయ నాయకులు సి.హెచ్. వెంకటాచలం, శ్రీ కుమార్, సుకుమార్ దామ్లే , వహీదా నిజాం, రామకృష్ణ పాండా తదితరులు పాల్గొన్నారు.



# జనరల్

STATE & REGIONAL NEWS

## ట్రిపుల్ ఐటి కొత్త క్యాంపస్‌ను ఏర్పాటు చేసినందుకు సిఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు

ప్రజాపక్షం / హైదరాబాద్ : మహబూబ్‌నగర్‌లో బాసర రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ట్రిపుల్ ఐటి కొత్త క్యాంపస్‌ను ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా శాసన సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్‌లో జూబ్లీ హిల్స్‌లోని సిఎం నివాసంలో గురువారం రేవంత్‌రెడ్డిని శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జి.మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, జనంపల్లి అనిరుధ్ రెడ్డి, చిట్టెం పర్ణికా రెడ్డి, తూడి మేఘా రెడ్డి, వీర్లపల్లి శంకర్ కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.




# చిన్న పిల్లల ‘మలిఒడి’ అంగన్‌వాడీ

### ఇందిరమ్మ అమృత పథకం ప్రారంభోత్సవం
### త్వరలో ఆశా వర్కర్లకు జీతాలు పెంపు
### మంత్రి సీతక్క

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : పిల్లలకు అమ్మ ఒడి మొదటిది కాగా, రెండో ఒడి అంగన్‌వాడీ అని, పిల్లల ఆలనాపాలనా తల్లిదండ్రుల తర్వాత అంగన్‌వాడీలే చూస్తారని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కౌమార బాలికల్లో ఉన్న రక్తహీనతను తొలగించేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ అమృతం పథకాన్ని గురువారం కొత్తగూడెం క్లబ్‌లో ఎంపి పోరిక బలరామ్ నాయక్, భద్రాచలం, ఇల్లందు, పినపాక,అశ్వారావుపేట ఎంఎల్‌ఎలు డా.తెల్లంవెంకట్రావు, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, మహిళా శిశు సంక్షేమ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనితరామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ, ఐటిడిఎ పిఓ రాహుల్‌తో కలిసి ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా పథకం గోడపత్రికను ఆవిష్కరించిన అనంతరం ఇందిరమ్మ అమృతం పథకం కౌమార బాలికలకు ఇచ్చే పల్లీ, చిరుధాన్యాలతో తయారుచేసిన పట్టీ ప్యాకెట్లను ప్రారంభించారు. ముందుగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆమె పరిశీలించారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ ‘ఆడపిల్లలకు శక్తి నిద్దాం–ఆరోగ్యవంతమైన తెలంగాణాను నిర్మిద్దాం’అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం, కొమరం భీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో దీనిని అమలు చేయనున్నట్లు తెలిపారు. మూడు జిల్లాల వ్యాప్తంగా 50,269 మంది 14–18 సం. ఉన్న కౌమార బాలికలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరనుందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆడ పిల్లలకు సరైన పౌష్టికాహారం లేక అనేక రకాల వ్యాధుల బారిన పడుతున్నారని, ఈ సమస్యను అధిగమించేందుకే ఈ పథకం ప్రవేశపెట్టినట్లు చెప్పారు. పల్లీలు, చిరుధాన్యాలతో కూడిన పట్టీలను నెలకు రెండు సార్లు అంగన్వాడీల ద్వారా అందిస్తారని, వీటిని తినడం ద్వారా రక్తం వృద్ధి చెందడంతో పాటు నెలసరి సమయంలో వచ్చే ఇబ్బందుల నుండి బయటపడటమే కాక మరింత ఆరోగ్యవంతంగా తయారవుతారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడి కేంద్రాల్లో పిల్లలు ఆడుకునేందుకు 57 రకాల ఆటవస్తువులను అందుబాటులో ఉంచామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చిన గర్భిణీలు కింద కూర్చోకుండా బల్లలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పిల్లలు ఇష్టంగా తీనేందుకు గానూ బాలామృతం తయారీలో కొంత మార్పులు చేసి అందిస్తామని, పిల్లలను ఆకర్షించే విధంగా కేంద్రాల్లో బొమ్మలు, పెయింటింగ్స్ వంటివాటితో బోధన చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జిల్లాలో మహిళా శిశు సంక్షేమశాఖ వారు తయారు చేసిన వేస్ట్ నుండి బెస్ట్ చాలా ఆకర్షణీయంగా ఉందని, వాటిని రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శించేలా చూస్తామన్నారు. తొలిసారిగా అంగన్వాడీ కేంద్రాలకు నెలరోజుల పాటు వేసవి సెలవులను ప్రభుత్వం ప్రకటించిందని, అంగన్వాడీ టీచర్లు ఎప్పటి నుండో ఎదురు చూస్తున్న రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.2లక్షలు అందించేందుకు బుధవారం సాయంత్రమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఫైల్‌పై సంతకం చేశారని తెలిపారు. మిషన్ వాత్సల్య పథకం ద్వారా తల్లిదండ్రులు లేని పిల్లలకు నెలకు రూ.4వేలు అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ పథకం కింద జిల్లాకు మంజూరైన రూ.74.64లక్షల చెక్కును పిల్లలకు మంత్రి తన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ నాగలక్ష్మి, సిపిఒ సంజీవరావు, మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి స్వర్ణలత లెనిన, జిల్లా అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళ శిశు సంక్షేమశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





తెలంగాణ ప్రభుత్వము
కలెక్టర్ కార్యాలయం హనుమకొండ
రెవిన్యూ (భూసేకరణ) శాఖ
ఫారం–VII
రూఢి ప్రకటన (డిక్లరేషన్)
(చట్టం సబ్ రూల్ –1, రూల్–25(1) చట్టం–30/2013)

కలెక్టర్ ఫైల్ నెం.G/1341/2017–9 తేది:23.05.2024
ఆర్.డి.ఓ. ఫైల్ నెం.G2/655/2024 తేది:14.05.2024
గెజిట్ నెం. 26/HNK/2025 తేది:24.05.2024

హనుమకొండ జిల్లా వంగర గ్రామము భీమదేవరపల్లి మండల పరిధిలో ఈ దిగువ షెడ్యూలునందు చూపబడిన భూమి విస్తీర్ణము (ఎ. 12.15 గుం.ల) భూమి ప్రజా ప్రయోజనార్థమై అనగా Minoir - 3R of MINOR-2L of Distributory-5 on Gouravelly Right Side Main Canal of Gouravelly Canal Project from 0.050 to 1.200 km, 1.450 to 1.575 & 1.625km to 2.475km కొరకు అవసరమున్నదని తెలంగాణా ప్రభుత్వము / జిల్లా కలెక్టర్ హనుమకొండ గారు భావిస్తున్నారు కావున ఇట్టి ప్రకటన జారిచేయనైనది.

షెడ్యూల్

గ్రామం:వంగర మండలం: భీమదేవరపల్లి జిల్లా: హనుమకొండ

| క్ర. సం. | సర్వే నెం. | భూమి రకం (ఖుష్కి/తరి) | భూమి వర్గం (పట్టా/ప్రభుత్వ/ఇనాం మొ) | భూసేకరణ చేయు విస్తీర్ణము (ఎకరములలో) | పట్టాదారు(ల) పేరు(లు) తండ్రి/భర్త పేరుతో సహా | అనుభవదారు(ల) పేరు(లు) తండ్రి/భర్త పేరుతో సహా | ఎంజాయ్‌మెంట్ ప్రకారం విస్తీర్ణం | ఇతర వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 682 | ఖుష్కి | పట్టా | 4-11 | మ్యాదరి పోచయ్య S/o.చంద్రయ్య, గడ్డం సరోజన W/o.చంద్రయ్య, అబ్బిరవేణి కనుకయ్య S/o.వెంకటయ్య, బొల్లవేణి సమ్మయ్య S/o.రాజయ్య, మంచాల వెంకటయ్య S/o.మల్లయ్య, దొంత రాజు S/o.కొమురయ్య, దొంత రాములు S/o.ఎల్లయ్య, దొంత పెద్ద ఎల్లయ్య S/o.ఎల్లయ్య, దొంత ఐలయ్య S/o.కొమురయ్య, దొంత రాజయ్య S/o.నర్సయ్య, దొంత ఐలయ్య S/o.కొమురయ్య, తాళ్ల లక్ష్మి W/o.చంద్రమౌళి, బంటు రాజయ్య S/o.దుర్గయ్య, బంటు రాజయ్య S/o.రాములు, వేముల లక్ష్మి W/o.చంద్రయ్య, వేముల రాకేశ్ S/o.రాజయ్య, వేముల లక్ష్మి W/o.చంద్రయ్య, బుస్సమల్ల వెంకటయ్య S/o.బొందయ్య, ఖండే రాజయ్య S/o.రాజ దుర్గయ్య, మిడిదొడ్డి చిలకమ్మ W/o.ఆయిలయ్య, గజ్జల వెంకటస్వామి S/o.సాయిలు, బూనాద్రి వెంకటస్వామి S/o.వెంకటయ్య, బూనాద్రి రాజయ్య S/o.వెంకటయ్య, ముద్దమల్ల నారాయణ S/o.దుర్గయ్య, బూనాద్రి ఎల్లయ్య S/o.ఎల్లయ్య, బూనాద్రి పెద్ద రాజయ్య S/o.ఎల్లయ్య, బూనాద్రి పెద్ద ఎల్లయ్య S/o.ఎల్లయ్య, నడిగడ్డ రాజయ్య S/o.దుర్గయ్య, అబ్బవేని అనిల్ S/o.కొమురయ్య, మంద బజారు S/o.అయిలయ్య, సట్ల వెంకటయ్య S/o.వీరయ్య, అబేదా బేగం W/o.నిజాముద్దీన్, బూనాద్రి రమేశ్ S/o.దుర్గయ్య, ముద్దమల్ల రామస్వామి S/o.దుర్గయ్య, బొల్ల కనకయ్య S/o.రాజయ్య, ముద్దమల్ల చంద్రయ్య S/o.దుర్గయ్య, గుండాల కొంరయ్య S/o.రాజయ్య, దుంద్ర లక్ష్మి W/o.అయిలయ్య, ఐత్తుల మల్లయ్య S/o.కొంరయ్య, మ్యాదర సదయ్య S/o.వీరయ్య | పడావ | 1-08 | |
| | | | | | | కేమసారపు సమ్మయ్య | 0-11 | |
| | | | | | | ముద్రబోయిన పోశయ్య | 0-26 | |
| | | | | | | వాగు | 0-04 | |
| | | | | | | Md. అబీదా బేగం W/o. నిజాముద్దీన్ | 0-18 | |
| | | | | | | బొల్లబోయిన సమ్మయ్య | 0-17 | 4 టేకు చెట్లు |
| | | | | | | దేవాలయ భూమి | 1-07 | |
| 2 | 683 | ఖుష్కి | పట్టా | 0-27 | పి.వి. నర్సింహారావు S/o.రంగారావు, బైకన కొంరయ్య S/o.ఎల్లయ్య, రామారపు పద్మ W/o.సారయ్య, బోడ రాజయ్య S/o.కొంరయ్య, బోడ స్వజన W/o.రాజయ్య, ఎల్లబోయిన సుకన్య W/o.అశోక్, రామారపు పద్మ W/o.సారయ్య, బోడ తిరుపతి S/o.కొంరయ్య, బోడ కనకమ్మ W/o.కొమురయ్య, ఈదునూరి ప్రవీణ్ S/o.మొండయ్య, బైరి సుజిత్ S/o.శ్రీనివాస్ | దేవాలయ భూమి | 0-27 | 2 వేప చెట్లు |
| 3 | 768 | ఖుష్కి | పట్టా | 0-35 | మండల సరువ W/o.కొమురయ్య, నాయిని తిరుపతి S/o.కొంరయ్య, అబ్బరవేణి వనజ W/o.రమేశ్ | మండల సరవ్వ W/o. కొమురయ్య | 0-24 | పైప్ లైన్ |
| | | | | | | మండల మొండయ్య S/o.చిలకయ్య | 0-11 | |
| 4 | 769 | ఖుష్కి | పట్టా | 0-33.5 | నాయిని తిరుపతి S/o.కొంరయ్య, టేకుమట్ల ఓదెలు S/o.కొంరయ్య, టేకుమట్ల మల్లయ్య S/o.కొంరయ్య, టేకుమట్ల అయిలయ్య S/o.కొమురయ్య, మండల సమ్మక్క W/o.మొండయ్య | మండల మొండయ్య S/o.చిలకయ్య | 0-11 | |
| | | | | | | టేకుమల్ల మల్లయ్య S/o.కొంరయ్య | 0-07 | పైప్ లైన్ (జాయింట్) |
| | | | | | | టేకుమట్ల ఓదెలు S/o.కొంరయ్య | 0-07 | |
| | | | | | | టేకుమట్ల అయిలయ్య S/o.కొంరయ్య | 0-07 | |
| | | | | | | అబ్బరబోయిన వనజ W/o.రమేశ్ | 0-01.5 | |
| 5 | 772 | ఖుష్కి | పట్టా | 0-20 | కొడారి కోమల W/o.సారయ్య, గాజుల కలమ్మ W/o.రాజేశం, గాజుల కలమ్మ W/o.రాజేశం, కొడారి కోమల W/o.సారయ్య, నాయిని తిరుపతి S/o.కొంరయ్య, బైకన కొమురయ్య S/o.అయిలయ్య, బైకన కొమురయ్య S/o.అయిలయ్య, బైకన కొమురయ్య S/o.అయిలయ్య, నల్లా మోహన్‌రెడ్డి S/o.రాజిరెడ్డి, నాయిని తిరుపతి S/o.కొంరయ్య | అబ్బరబోయిన వనజ W/o.రమేశ్ | 0-04 | |
| | | | | | | నడిగడ్డ రాజయ్య | 0-16 | |
| 6 | 773 | ఖుష్కి | పట్టా | 0-29 | బైకన పోచయ్య S/o.అయిలయ్య, బైకన పోచయ్య S/o.అయిలయ్య, బైకన పోచయ్య S/o.అయిలయ్య, నాయిని తిరుపతి S/o.కొంరయ్య | కుర్రె కొంరయ్య S/o.ఓదెలు | 0-19 | పైప్ లైన్ |
| | | | | | | మండల కనకయ్య S/o. అయిలయ్య | 0-10 | పైప్ లైన్ |
| 7 | 775 | ఖుష్కి | పట్టా | 1-03 | చెవ్వల సమ్మయ్య S/o.మల్లయ్య, మండల కనకయ్య S/o.అయిలయ్య, చెవ్వల రవి S/o.మల్లయ్య | చెవ్వల రవి S/o.మల్లయ్య | 0-12 | పైప్ లైన్ |
| | | | | | | చెవ్వల సమ్మయ్య S/o.మల్లయ్య | 0-20 | పైప్ లైన్ |
| | | | | | | పోతిరెడ్డి మల్లారెడ్డి S/o.అయిలయ్య | 0-11 | |
| 8 | 776 | ఖుష్కి | పట్టా | 1-01.5 | కుర్రే కొమురయ్య S/o.రాయమల్లు, మండల కొంరయ్య S/o.చిలకయ్య, చెవ్వల బుచ్చయ్య S/o.మల్లయ్య, చెవ్వల సమ్మయ్య S/o.మల్లయ్య, చెవ్వల బుచ్చయ్య S/o.మల్లయ్య, చెవ్వల రవి S/o.మల్లయ్య, చెవ్వల సమ్మయ్య S/o.మల్లయ్య, చెవ్వల రవి S/o.మల్లయ్య, చెవ్వల బుచ్చయ్య S/o.మల్లయ్య | పోతిరెడ్డి మల్లారెడ్డి S/o. అయిలయ్య | 1-01.5 | |
| 9 | 787 | ఖుష్కి | పట్టా | 1-04 | బెల్లం యుగేందర్ S/o.భూమయ్య, బైకన సంపత్ S/o.కొంరయ్య, బైకన కొంరయ్య S/o.రాజయ్య, పోతిరెడ్డి మల్లారెడ్డి S/o.అయిలయ్య, పోతిరెడ్డి రాజిరెడ్డి S/o.మల్లారెడ్డి | పోతిరెడ్డి మల్లారెడ్డి S/o. అయిలయ్య | 1-04 | |
| 10 | 786 | ఖుష్కి | పట్టా | 0-10 | చెప్యాల రాజమ్మ W/o. రాంచంద్రారెడ్డి, బైకన రాజయ్య S/o.కొంరయ్య, బైకన కుమారస్వామి S/o.మొండయ్య, సింగం రవి S/o.పోచయ్య, బైకన సంపత్ S/o.కొంరయ్య, బైకన రాజయ్య S/o.కొంరయ్య, బైకన రవి S/o.రాయమల్లు, బాషవేని శ్రావిక W/o.నరేందర్ | బైకన సంపత్ S/o.కొంరయ్య | 0-04.5 | [illegible] |
| | | | | | | బైకని కిషన్ S/o.కొంరయ్య | 0-05 | పైప్ లైన్ |
| | | | | | | బైకన రాజయ్య S/o.కొంరయ్య | 0-00.5 | |
| 11 | 788 | ఖుష్కి | పట్టా | 0-35 | మర్రి కనుకయ్య S/o.మల్లయ్య, బైకవ కిషన్ S/o.కొంరయ్య, బైకన కొంరయ్య S/o.రాజయ్య | బైకన కిషన్ S/o.కొంరయ్య | 0-07 | పైప్ లైన్ |
| | | | | | | బైకన రాజయ్య S/o.కొంరయ్య | 0-22 | పైప్ లైన్ |
| | | | | | | మర్రి కనుకయ్య | 0-01 | |
| | | | | | | రోడ్డు | 0-05 | |
| 12 | 135 | ఖుష్కి | పట్టా | 1-06 | టేకుమట్ల కుమారస్వామి S/o.రాజయ్య, టేకుమట్ల సమ్మక్క W/o.బజార్, గడ్డం మల్లేశం S/o.మల్లయ్య, కాల్వ కొంరయ్య S/o.భూమయ్య, బైకన రవి S/o.రాజయ్య, బైకన రవి S/o.రాజయ్య, బైకన రవి S/o.రాజయ్య, కాల్వ రాజమల్లయ్య S/o.మల్లయ్య, కాల్వ రాజమల్లయ్య S/o.మల్లయ్య, బైకన ఎల్లయ్య S/o.రామయ్య, గడ్డం రమేశ్ S/o.మలయ్య, కాల్వ రాజమల్లయ్య S/o.మల్లయ్య, మండల రాధ W/o.కుమారస్వామి, కస్పోజు కౌసల్య W/o.రాజయ్య, కాల్వ కొంరయ్య S/o.భూమయ్య, బైకన రవి S/o.రాజయ్య, కాల్వ రాజమల్లయ్య S/o.మల్లయ్య, మండల రాధ W/o.కుమారస్వామి | బైకని ఎల్లయ్య S/o.రామయ్య | 0-17 | |
| | | | | | | కాల్వ రాజమల్లు S/o.మలయ్య | 0-18 | 2 వేప చెట్లు |
| | | | | | | కస్పోజు కౌసల్య W/o.రాజయ్య | 0-11 | |
| మొత్తం విస్తీర్ణం | | | | ఎ. 12-15 గుంటలు | | | ఎ. 12-15 గుంటలు | |

చట్టం నెం.30 ఆఫ్ 2013 సెక్షన్ 15 (2) క్రింద తెలిపిన విధముగా ఆసక్తి గల వ్యక్తులను సంప్రదించి తగు విచారణ చేపట్టిన మరియు భూసేకరణపై నిర్ణీత గడువులో వచ్చిన అభ్యంతరాలు పరిష్కరించిన పిదప ఇట్టి రూఢి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

గౌరవెల్లి కాలువ నిర్మాణం కొరకు భీమదేవరపల్లి మండల పరిధిలోని వంగర గ్రామము నందు భూమి సేకరించబడుచున్న నిర్మాణ దశలో సదరు భూమి లేదా సదరు భూమి యొక్క ఏదైనా భాగం, ఇతర భాగాలలో ఉండే గనులు, ఖనిజాలను త్రవ్వు సమయంలో బొగ్గు, ఇనుము రాయి, నాపరాయి లేదా ఇతర ఖనిజాల నుండి వచ్చే ఖనిజాల అవసరం లేదు.

పైన తెలుపబడిన భూసేకరణ చేయు భూముల యొక్క సమూనా జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం, హనుమకొండ లేదా భూసేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి, హనుమకొండ వారి కార్యాలయములో ఏదైనా పని దినమున, పని వేళలో తనిఖీ చేసుకోవచ్చును.

భూసేకరణ చేయు భూమిలో ఎటువంటి నివాస గృహములు లేవు, వ్యవసాయ భూమి భాగములు మాత్రమే సేకరించబడుచున్నవి. ఇట్టి ప్రాజెక్టు భూసేకరణ ద్వారా ఏ యొక్క కుటుంబము కూడా భూనిర్వాసితులు కావడం లేదు. ఏ ఒక్క వృత్తి కళాకారులు కాని, చిరు వ్యాపారులు కాని, వాణిజ్య సముదాయములు కాని, ప్రజల సామూహిక సౌకర్యములు అనగా రోడ్లు, నీటి ట్యాంకులు, పార్కులు సేకరించబడుట లేదు. అందువలన పునరిపాధి మరియు పునరావాస ప్యాకేజ్ ఇట్టి ప్రాజెకటనకు వర్తించదు.

సం/- భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి హనుమకొండ
సం/- అదనపు కలెక్టర్ హనుమకొండ
సం/- జిల్లా కలెక్టర్ హనుమకొండ

DIPR RO NO.161/LA/PP/Advt/Pub/2025-26

# అంతా బరాబర్ ధాన్యం కొనుగోళ్లు - చెల్లింపుల్లో ఇబ్బందులే లేవు

### సజావుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక
### భూభారతి పై పూర్తి స్థాయిలో అవగాహన
### సమీక్షలో పాల్గొన్న మంత్రులు భట్టి, తుమ్మల, కోమటిరెడ్డి, పొంగులేటి




ప్రజాపక్షం/ఖమ్మం : అంతా బరాబర్ ఉమ్మడి ఖమ్మంజిల్లాకు సంబంధించి ధాన్యం కొనుగోళ్లు, భూభారతి, ఇందిరమ్మ ఇండ్లు, విత్తనాలు, ఎరువులు తదితర అంశాలకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు లేవని ఇరు జిల్లాల కలెక్టర్లు తేల్చి చెప్పారు. సమీక్ష సందర్భంగా మంత్రులు పలు అంశాలకు సంబంధించి కలెక్టర్లు పూర్తి వివరణ ఇచ్చారు. గురువారం ఖమ్మం ఐడివోసిలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి, ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు ముజమ్మిల్ ఖాన్, జితేష్ వి పాటిల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లలో ఎటువంటి ఇబ్బంది లేదని, కొనుగోళ్లు పూర్తి చేయడంతో పాటు చెల్లింపులు కూడా పూర్తి చేసినట్లు ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ సైతం ఇదే సమాచారం ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఖమ్మం జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి 845 ఇండ్లకు గాను 30 ఇండ్లు చివరి దశకు చేరుకున్నాయని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. కలెక్టర్ జితేష్ మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణం పైలెట్ ప్రాజెక్టు కింద పనులు ప్రారంభమయ్యాయన్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఖమ్మంజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ 1.21లక్షల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం కొనుగోలు చేసి బోనస్‌తో సహా చెల్లింపులు పూర్తి చేశామన్నారు. నకిలీ విత్తనాలకు సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రానున్న సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఆసుపత్రులను సిద్ధం చేసినట్లు కలెక్టర్ సమీక్షా సమావేశంలో వెల్లడించారు.

**ప్రాధాన్యత కార్యక్రమాలను పూర్తి చేయండి : భట్టి విక్రమార్క**

ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రాధాన్యత కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోళ్లు, ఆరోగ్య ప్రణాళిక, ఖరీఫ్ సాగు తదితర అంశాలకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలన్నారు. కల్తీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుని భవిష్యత్తులో ఎవరూ కల్తీ విత్తనాలు విక్రయించకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దేశంలో ఎక్కడలేనివిధంగా 3,500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం రాష్ట్రంలో రూ.22.500వేల కోట్లతో 4.50 లక్షల ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ధరణి పేరుతో రైతులు ఎదుర్కొన్న ఇబ్బంది పునరావృతం కారాదని ఆయన అధికారులకు సూచించారు. రైతులకు భూ భారతిపై అవగాహన కల్పిస్తూ భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. జూన్ రెండున రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆయన సూచించారు.

**నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు : కోమటిరెడ్డి**

నకిలీ విత్తనాలకు సంబంధించి కఠిన చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నకిలీ విత్తనాల ద్వారా రైతులు నష్టపోవడానికి వీలు లేదని జిల్లా ఇన్‌చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. నకిలీ విత్తనాలపై తీసుకుంటున్న చర్యలను ఎప్పటికప్పుడు మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని ఆయన సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని, నూటికి నూరు శాతం అర్హులైన పేదలకు ఇండ్లు దక్కాలని ఆయన సూచించారు. నిర్మాణ పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి జరగాలన్నారు. విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు.


**కొరత రాకుండా చూసే బాధ్యత కలెక్టర్లదే : తుమ్మల**

ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కలెక్టర్లదే నని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. విత్తనాల కొరత రాకుండా రైతులకు ఏ విత్తనాలు అవసరమో ఆ విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. విత్తన నిల్వల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ఆయన సూచించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి జిల్లాలో ఎటువంటి బకాయిలు లేవని ఆయన తెలిపారు.

**అనుభవంలో ఉన్న అసైన్‌మెంట్‌కు పట్టాలు : పొంగులేటి**

అసైన్‌మెంట్ భూములకు సంబంధించి వాస్తవ సాగులో ఉన్న వారికి, నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వ ఆలోచనగా ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వీటికి సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని అధికారులకు సూచించారు. సాదాబైనామాకు సంబంధించి ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయని హైకోర్టు నుంచి స్టే తొలగిన వెంటనే అర్హత ఉన్న సాదాబైనామాదారుల సమస్యలు పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. జూన్ మూడు నుంచి 20 వరకు అన్ని రెవెన్యూ గ్రామాల్లో తహసీల్దార్ల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించాలని మంత్రి ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అనర్హులకు ఎక్కడైనా ఇండ్లు మంజూరు చేస్తే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని పొంగులేటి హెచ్చరించారు. జూన్ 10లోపు పైలెట్ ప్రాజెక్టు కింద మంజూరైన ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు.

## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు : కూనంనేని



ఇందిరమ్మ ఇండ్ల పథకంలో పేదలకే ఇండ్లు మంజూరు చేయాలని కొత్తగూడెం శాసన సభ్యుడు కూనంనేని సాంబశివరావు సూచించారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి కొలతలను ప్రభుత్వం సవరిస్తే బాగుంటుందని సూచించారు. పేదలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఇంటి నిర్మాణాలు పూర్తయ్యేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు సామాగ్రి తక్కువ ధరకు పేదలకు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని చోట్ల ట్రాక్టర్ యజమానులను అధికారులు వేధిస్తున్నారని ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరారు. ధాన్యంలో తరుగు పేరుతో రైసుమిల్లుల వద్ద కోత విధిస్తున్నారని, ఇది సరికాదని దీనిపై చర్యలు తీసుకోవాలని సాంబశివరావు మంత్రులను కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందించేందుకు సిబ్బంది కొరత ఉందని దానిని పూర్తి చేయాలన్నారు. సమీక్షా సమావేశంలో ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి, శాసన సభ్యులు మట్టా రాగమయి, రాందాస్ నాయక్, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, భద్రాద్రి కొత్తగూడెం ఎస్‌పి బి. రోహిత్‌రాజ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్త కళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిఎఫ్‌వో సిద్దార్థ్ విక్రంసింగ్, అదనపు కలెక్టర్లు శ్రీనివాసరెడ్డి, వేణుగోపాల్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోదీ సర్కార్

### ఎఐటియుసి రాష్ట్రసమితి ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్




ప్రజాపక్షం / హైదరాబాద్ : అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, 4కోడ్‌లను తెచ్చి కార్మికుల హక్కులను మోదీ ప్రభుత్వం కార్మిక ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, నేలరాయటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎఐటియుసి రాష్ట్రసమితి ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ అన్నారు. రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లో గురువారం జరిగిన ఎఐటియుసి జాతీయ సమితి సమావేశంలో గత జాతీయ సమితి సమావేశం నుంచి ఈ సమావేశం వరకు జరిగిన కార్యకలాపాల రిపోర్టు ప్రవేశపెట్టిన సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎఐటియుసి బలమైన సంఘంగా, జాతీయ రాష్ట్ర పిలుపులను విజయవంతం చేస్తున్నామని ఆయన తెలిపారు. తెలంగాణ ఎఐటియుసి పోరాటాల వలన 4వేల మంది అంగన్‌వాడీలను పర్మనెంట్ చేయించటం జరిగిందని ఆయన తెలిపారు. వారి వేతనాలు రూ.6,750/– నుండి నెలకు రూ.13,650/– లకు పెరిగిందన్నారు. రాష్ట్రంలో మైగ్రేట్ వర్క్‌ను ఐక్యం చేసి పోరాట ఉద్యమం ద్వారా వారికి కార్మిక చట్టాలు అమలు చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బీడి ఫెడరేషన్, ... నిర్మాణ కార్మిక సంఘాల రాష్ట్ర మహాసభలను విజయంతంగా నిర్వహించామని అన్నారు. రాష్ట్రంలో ఆర్‌టిసి కార్మికులకు సిసిఎస్ డబ్బులు వెయ్యికోట్లు వెంటనే చెల్లించి, ఆర్‌టిసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగాలుగా నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు, అంగన్‌వాడీ, ఆశా ఉద్యోగులకు నెలకు రూ.26వేల జీతం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మూడు లక్షల రూపాయల అప్లియేషన్ ఫీజును చెల్లించినట్లు ఆయన తెలిపారు. జాతీయ సమితి సమావేశాలకు ఎండి యూసఫ్, ఎస్.బాల్‌రాజ్ సింగ్ నర్సింహారావు, ఎస్.విలాస్, కరుణ కుమారి, టి.సమ్మయ్య, వై.ఓదుయ్య, సాదాటి ప్రసాద్, ఎం.ప్రవీణ్‌కుమార్, హసినా బేగం, సీతామహాలక్ష్మి, కె.రాజ్‌కుమార్, సారయ్య, బిజి.క్లెమెంట్, ఎస్.రత్నం, ప్రేమ్‌పావని, తదితరులు పాల్గొన్నారు.

### 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా...
## జూన్ 1న బిసిల రాష్ట్ర స్థాయి సమావేశం
### జాజుల శ్రీనివాస్ గౌడ్

ప్రజాపక్షం/హైదరాబాద్: బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు, దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన లక్ష్యంగా బిసిల రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం నిర్వహించనున్నట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. హైదారబాద్ బంజారాహిల్స్‌లోని కళింగ భవన్ లో జూన్ 1న నిర్వహించనున్న విస్తృత సమావేశంలో భవిష్యత్తు బిసి ఉద్యమ కార్యాచరణపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి బిసి సంక్షేమ సంఘం, అనుబంధ సంఘాల బాధ్యులు, బిసి సంఘాల ప్రతినిధులు, నియోజకవర్గ నేతలు హాజరు కావాలని ఆయన కోరారు . రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, స్థానిక సంస్థలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై త్వరలో సమావేశంలో చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామన్నారు.


మున్సిపాలిటీ కార్యాలయం దేవరకద్ర మున్సిపాలిటీ
మహబూబ్ నగర్ జిల్లా (టి.ఎస్)
ఈ-ప్రొక్యూర్మెంట్ షార్ట్ టెండర్ నోటీసు
ఈ–ప్రొక్యూర్మెంట్ ప్లాట్‌ఫాంలో ఒక పనికి టెండర్ పిలువబడింది, బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభం తేదీ: 30.05.2025, ఉదయం 10.30 గం.లకు, బిడ్ డాక్యుమెంట్ డౌన్లోడ్ ముగింపు తేదీ: 02.06.2025, సాయంత్రం 5.30 గం.లకు, మరిన్ని వివరాలను ఈ–ప్రొక్యూర్మెంట్ మార్కెట్ ప్లేస్‌లో చూడవచ్చు. https://tender.telangana.gov.in కార్యాలయం బిడ్లను ఆహ్వానిస్తోంది. కమిషనర్, దేవరకద్ర మున్సిపాలిటి, తెలంగాణ రాష్ట్రం. ఫోన్స్: 9440656778, 9347102284.
Sd/- కమిషనర్, దేవరకద్ర మున్సిపాలిటి
DIPR R.O.No: 2732-PP/CL/ADVT/1/2025-26 Date: 29-05-2025

GHMC గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
ఎల్.బి.నగర్ సర్కిల్ – 4
షార్ట్ టెండరు నోటీసు
NIT No. 06/EEC-4/LBNR/GHMC/2025-26, తేదీ 28.05.2025, పని పేరు: నిర్వహణ పనులు 4 సంఖ్యలు; అంచనా మొత్తం: రూ. 36.50 లక్షలు; ప్రారంభ తేదీ/బిడ్ల రసీదుల చివరి తేదీ మరియు సమయం: 30.05.2025 మధ్యాహ్నం 3 గం.లకు, 06.06.2025 మధ్యాహ్నం 3 గం.లకు; పేరు మరియు చిరునామా అధికారి సెల్ నంబర్: శ్రీ వి. కార్తీక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎల్.బి.నగర్, సర్కిల్–4, జిహెచ్‌ఎంసి, (ఫోన్): 9701365519, మరిన్ని వివరాల కోసం eprocurement@ https://tender.telangana.gov.inలో చూడవచ్చు.
Sd/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎల్.బి.నగర్, సర్కిల్–4, GHMC
DIPR R.O.No: 2749-PP/CL/ADVT/1/2025-26 Date: 29-05-2025

ప్రజాపక్షం
శుక్రవారం, మే 30

# ఉగ్రవాదులను అప్పగిస్తేనే చర్చలు

పాకిస్థాన్‌తో చర్చల విషయంలో భారతదేశం తన వైఖరిని స్పష్టం చేసింది. కొన్నేళ్ళ క్రితం తామిచ్చిన ఉగ్రవాదుల జాబితాలోని వారిని అప్పగించే ప్రక్రియను ప్రారంభించిన తరువాతే పాకిస్థాన్‌తో చర్చలు మొదలవుతాయని మన దేశ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. మూడు రోజుల క్రితం పాకిస్థాన్ ప్రధాని షెహ్‌బాజ్ షరీఫ్ భారతదేశంతో చర్చలకు సంసిద్ధతను వ్యక్తపరిచారు. నాలుగు దేశాల పర్యటనలో భాగంగా ఇరాన్ దేశ గడ్డపై, ఆ దేశ ప్రధాన మంత్రి పెజెష్కియెన్ వెంట ఉండగా, టెహ్రాన్‌లో మీడియా సమావేశం ద్వారా షరీఫ్ ప్రతిపాదన చేశారు. కశ్మీర్ సహా, ఉగ్రవాదం, నదీ జలాలు, వాణిజ్యానికి సంబంధించిన అన్ని అంశాల పరిష్కారానికి భారతదేశంతో చర్చలకు సుముఖత వ్యక్తీకరించారు. ఆ వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి గురువారం స్పందించారు. పాకిస్థాన్‌పై చర్చలు ద్వైపాక్షికమేనని చెబుతూనే, తామిచ్చిన జాబితాలో ఉగ్రవాదుల అప్పగింత ప్రారంభించిన తరువాతే ఇరు దేశాల మధ్య సంభాషణ సాధ్యమని స్పష్టం చేశారు. కశ్మీర్, ఉగ్రవాదం, సింధూ జలాలు, వాణిజ్యం అనే నాలుగు అంశాలను ముందుకు తీసుకువచ్చారు పాకిస్థాన్ ప్రధాని. వాటిలో కశ్మీర్ విషయంలో పిఒకె అప్పగింతపైనే మాట్లాడుతామని, ఉగ్రవాదుల అప్పగింత మొదలుపెట్టాలని భారత్ తన వైఖరిని తెలియజెప్పింది.

ఇదే అంశంపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గురువారం ఢిల్లీలో సిఐఐ వార్షిక సదస్సులో ప్రసంగిస్తూ పిఒకె, ఉగ్రవాదం తప్ప మరో ఇతర అంశంపై చర్చల ప్రసక్తే లేదంటూనే పిఒకెపై కొన్ని వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పిఒకె) ప్రజలు మనవాళ్ళేనని, మన కుటుంబంలో భాగమేనని, వారు భౌగోళికంగా, రాజకీయంగా వేరుగా ఉన్నప్పటికీ, వాళ్ళు కూడా వారి ఆత్మభిమానం, ఆత్మ మాట విని, స్వేచ్ఛగా ఎప్పటికైనా తప్పనిసరిగా భారతదేశం ప్రధాన స్రవంతిలోకి తిరిగివస్తారని రక్షణ మంత్రి చేసిన వ్యాఖ్యలు అసలు విషయం కంటే భావోద్వేగాలకు ప్రాధాన్యతనిచ్చినట్లుగా ఉంది. గత కొద్ది రోజులుగా పాకిస్థాన్ ప్రధాని షెహ్‌బాజ్ షరీఫ్ వరుసగా టర్కీ, ఇరాన్, అజర్‌బైజన్ తదితర దేశాలలో పర్యటిస్తూ మద్దతు కోరుతుండగా, భారతదేశ ప్రధాని మోదీ త్వరలో ఎన్నికలు జరగబోయే తన స్వంత రాష్ట్రం గుజరాత్, బిహార్, పశ్చిమ బెంగాల్‌లలో పర్యటనల్లో బిజీగా ఉన్నారు. గుజరాత్‌లో వీధుల్లో రోడ్ షోలు నిర్వహిస్తూ, సిందూర్ ఘనతను స్వంత ఖాతాలో వేసుకునేందుకు పడుతున్న ప్రయాస ప్రజలను విస్మయపరుస్తున్నది. అక్కడి సభల్లో పాకిస్థాన్ ప్రజలను ఉద్దేశించి 'రోటీ కావో వర్నా మేరీ గోలీ హై హీ(రొట్టెలు తినండి, లేదంటే నా తూటా ఉండనే ఉంది)' అంటూ మోదీ మాట్లాడిన తీరును ప్రతిపక్ష కాంగ్రెస్ సినిమా డైలాగులతో పోల్చింది. ఒకవైపు భారత ప్రభుత్వం విదేశాలకు పంపిన ఎంపిల బృందాలలో ప్రతిపక్ష ఎంపిలు పాకిస్థాన్‌ను ఎండగట్టేందుకు అత్యంత సమర్థవంతంగా వాణిని వినిపించడం ద్వారా దేశం విషయంలో అంతా ఒక్కటవుతామనే సంకేతాలిస్తుంటే, ప్రధాని మాత్రం అందులో లబ్ధిని వెతుక్కోవడం సంకుచితత్వమే అవుతుంది. బెంగాల్ సభలో ప్రసంగిస్తూ పవిత్ర సిందూర్ ఖేలా (విజయదశమిన బెంగాలీ మహిళలు ప్రత్యేక పద్ధతిలో సిందూరం ధరించే సంప్రదాయం) భూమిపై నిలబడి మాట్లాడుతున్నానంటూ ఆపరేషన్ సిందూర్‌తో భావోద్వేగాన్ని ముడిపెట్టే ప్రయత్నం చేశారు. ఒకవైపు దేశం రాజకీయాలు, మతాలకు అతీతంగా ఏకతాటిగా ప్రభుత్వానికి అండగా నిలబడితే, ప్రధాని నరేంద్ర మోదీ మాత్రం వచ్చే ఎన్నికలకు ఆపరేషన్ సిందూర్‌ను అస్త్రంగా వినియోగించుకుంటున్నారనేది నిస్సందేహం.

పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, ఆకస్మిక నిలిపివేత, అనంతరం పరిణామాలు, భవిష్యత్తు కార్యాచరణపై తప్పుడు సమాచారం రాజ్యమేలుతున్న తరుణంలో దేశ ప్రజలు స్పష్టత కోరుతున్నారు. ప్రతిపక్షాలు సైతం దేశానికి వివరాలు తెలిపేందుకు, ప్రభుత్వం పారదర్శకతను చాటుకునేందుకు పార్లమెంటు సమావేశాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని పదే పదే కోరుతున్నాయి. ఆపరేషన్ సిందూర్‌కు ముందు, తరువాత రెండు సార్లు అఖిలపక్ష సమావేశాలు మినహా, ఇప్పటికీ రాజకీయ పార్టీలకు ప్రభుత్వం నుంచి పూర్తి సమాచారం లేదు. మరోవైపు తానే యుద్ధాన్ని ఆపానని అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదే పదే రంకెలు వేస్తున్నా భారత ప్రభుత్వ ముఖ్యస్థానాల నుంచి కనీస ఖండన కనపడడం లేదు. తాజాగా అమెరికాలోని న్యూయార్క్ న్యాయస్థానంలో సైతం భారత్–పాక్‌ల మధ్య కాల్పుల విరమణకు టారిఫ్, వాణిజ్యాన్ని ఉపయోగించినట్లు ట్రంప్ బృందం అధికారికంగానే పేర్కొంది. ఇన్ని పరిణామాల మధ్య భారత్–పాకిస్థాన్ ఘర్షణను ఎన్నికల అంశంగా మార్చేసే చిల్లర చేష్టలను నిలిపి, ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పార్లమెంటును ప్రత్యేకంగా సమావేశపరిచి చర్చించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ముమ్మాటికి ఉన్నది.

# ఇప్పుడు వీస్తున్న 'కవిత' గాలి; దిశ ఎటు?



ఎస్‌కె. జకీర్
సీనియర్ జర్నలిస్ట్

''బిఆర్‌ఎస్‌ను బిజెపిలో విలీనం చేసే కుట్ర జరుగుతోంది. నేను వ్యతిరేకిస్తూ వస్తున్న. ఇంటి ఆడబిడ్డపై పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడిస్తున్నారు. నా జోలికొస్తే ఊరుకోను. కెసిఆర్‌ను తామే నడిపిస్తున్నామని కొందరు చెప్పుకుంటున్నారు. నా లేఖ లీక్ చేసిందెవరో చెప్పాలి. కెసిఆర్ కు నోటీసులు ఇస్తే ఎందుకు నిరసనలు తెలపలేదు. ఇంకో నేతకు నోటీసులు ఇస్తే ఎందుకు హంగామా చేశారు. పార్టీ చేయాల్సిన పనులు జాగృతి తరుపున నేనే చేస్తున్న, నామీద పడి ఏడిస్తే ఏమొస్తుంది. కాంగ్రెస్ పార్టీతో రాయబారాలు చేయడం లేదు. నాపై తప్పుడు వార్తలను పార్టీ ఎందుకు ఖండించడంలేదు. బిఆర్‌ఎస్‌లో కెసిఆర్ తప్ప ఇంకెవరి నాయకత్వం అంగీకరించను. నాది బిఆర్‌ఎస్ పార్టీ. నేను జైలులో ఉన్నప్పుడే నాపై కుట్ర జరిగింది. జైలుకు వెళ్లేటప్పుడు పార్టీకి రాజీనామా చేస్తానని చెప్పా. ఇప్పుడు పార్టీ సోషల్ మీడియాలో నన్ను టార్గెట్ చేశారు. పార్టీలో నీతులు చెబుతున్నవారు లేఖ లీకు చేసిన వ్యక్తుల గురించి ఎందుకు మాట్లాడడం లేదు. కెసిఆర్ లాగానే నాకు కూడా తిక్క ఉన్నది'' అంటూ గురువారం బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత చెలరేగిపోయారు.

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పై ఆమె పరోక్షంగా నిప్పులు చెరిగారు. కెటిఆర్ నాయకత్వంలో పనిచేసేది లేదని కవిత తేల్చి చెప్పారు.తనకు కెసిఆర్ మాత్రమే నాయకుడు అని ఆమె స్పష్టం చేయడమంటే ముమ్మాటికీ కెటిఆర్ నాయకత్వాన్ని తిరస్కరించడమే. బిఆర్‌ఎస్‌ను బిజెపిలో విలీనం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నది తీవ్ర ఆరోపణ. కవిత ఆరోపణలు నిజమే అయితే బిఆర్‌ఎస్‌లో కొనసాగాలనుకుంటున్నవాళ్ళంతా 'వేరే దారి' చూసుకోకతప్పదు. కాంగ్రెస్ లేదా బిజెపిలో పార్టీ నాయకులు వలసలు వెళ్లే అవకాశాలను తోసిపుచ్చలేం. కవిత ఎపిసోడ్ చివరకు ఎలా ముగుస్తుందో!

కాగా ''కవితకు రాజకీయాలు ఎందుకు''? అని జర్నలిస్టు మిత్రుడొకరు ఇటీవల ప్రశ్నించాడు. ఆయన కెటిఆర్ అభిమాన సంఘాల్లో సభ్యుడు. ఈ ప్రశ్న కెసిఆర్ ను అడగాల్సిందిగా నేను చెప్పాను. ఆమెకు రాజకీయాలు అవసరం లేదని కెసిఆర్ అనుకొని ఉంటే నిజామాబాద్ నుంచి లోక్‌సభకు ఎందుకు పంపించేవారు? లేదా ఎమ్మెల్సీ పదవిని ఎందుకు ఇచ్చేవారు. కూతురు శక్తి సామర్థ్యాలు, నాయకత్వ ప్రతిభ గుర్తించిన తర్వాతే క్రియాశీల రాజకీయాల్లో ఆమెను భాగస్వామి చేసి ఉంటారన్నది నా వాదన. ఇప్పుడు తండ్రిని ప్రశ్నించడమే 'మహా పాపం' అన్నట్టుగా అసలు ఆమెకు రాజకీయాలు ఎందుకు? అంటూ కొందరు మాట్లాడుతున్నారు. ''తండ్రికి కొడుకే వారసుడు కదా! ఆ సంగతి కవితకు తెలియ దా''? అని మరో మిత్రుడన్నాడు. కొడుకే వారసునిగా పట్టాభిషేకానికి అర్హుడని భారత రాజ్యాంగంలో లేదు అని నేనన్నాను. బిఆర్‌ఎస్ మూడేండ్ల తర్వాత జరిగే ఎన్నికల్లో అధికారంలోకి వస్తే వారసుని సంగతి ఏమిటో తెలుస్తుంది. ఇప్పుడే ఆ చర్చ అనవసరమన్నది నా అభిప్రాయం. మహిళ అయినందున కవిత వంటింటికి పరిమితం కావాలన్న వాదన ముమ్మాటికీ ఫ్యూడల్ భావజాలమే.

రాజకీయాలు ఎప్పుడు ఎలాంటి మలుపు తీసుకుంటాయో ఎవరూ అంచనా వేయలేరు. అవి నిరంతరం చలనశీలమైనవి. తెలంగాణలో ఇప్పుడు కవిత గాలి వీస్తోంది. 'సామాజిక తెలంగాణ' నినాదం ప్రవహిస్తోంది. బిఆర్‌ఎస్ హయాంలో 'సామాజిక తెలంగాణ' సాధించలేకపోయినట్టు కవిత చేసిన వ్యాఖ్య అసాధారణమైనది. కెసిఆర్, కెటిఆర్ ఊహించని ఘటన ఇది. బిఆర్‌ఎస్‌కు చెందిన మరెవరయినా నాయకులు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే కెసిఆర్ ఎలా స్పందించేవారో తెలియదు. సొంత కూతురు, పార్టీ ఎమ్మెల్సీ కవిత మాట్లాడడంతో పార్టీ అధినేత, వర్కింగ్ ప్రెసిడెంట్‌లకు మతిపోయింది. ఆమె చేసిన వ్యాఖ్యలను సమర్థించలేక, వ్యతిరేకించలేక మౌనంగా ఉండిపోయారు. ఇక ఆమె రాసిన లేఖతో 'గోరుచుట్టుపై రోకటిపోటు'లా కెసిఆర్ పరిస్థితి తయారయ్యింది.

రాబోయే స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్ధమైంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో 23 శాతంనుంచి బిసి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది. అయితే, దీనికి రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉన్న నేపథ్యంలో రాజ్యాంగ సవరణ పేరుతో కాలయాపన చేస్తూ బిసిలకు అన్యాయం చేయడం కన్నా తొలుత పార్టీ తరపున బిసిలకు 42 శాతం టికెట్లు ఇచ్చి బిసిలకు సమన్యాయం చేసేందుకు కాంగ్రెస్ ముందుకొచ్చింది. తెలంగాణలో సామాజిక తెలంగాణ లేదా సామాజిక న్యాయం నినాదాలు పదునెక్కుతున్నాయి.



అసెంబ్లీ ఎన్నికలకు మరో మూడేండ్ల సమయం ఉన్నప్పటికీ ప్రధాన ప్రతిపక్షం బిఆర్‌ఎస్ పార్టీలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నవి. 'సూటి రాజకీయాల' కన్నా, కుట్రలు, కుహనాలు ఎక్కువవుతున్నాయి. పైగా కవిత స్వయంగా తనపై కుట్రలు జరుగుతున్నాయంటూ ఆరోపణలు చేయడంతో వాతావరణంలో 'ఉష్ణోగ్రతలు' పెరిగిపోయాయి.

తెలంగాణలో సామాజిక సమీకరణం అవసరం లేదా? అనే ప్రశ్న 2014 నుంచి తెలంగాణ సమాజాన్ని వేధిస్తూనే ఉన్నది. రాష్ట్ర విభజన 'భౌగోళికంగా' జరిగింది. తర్వాత పదేండ్లలోనూ కెసిఆర్ పాలనలో ఆ దిశగా బడుగు బలహీన సామాజికవర్గాలకు న్యాయం జరగలేదన్న అభియోగం ఉన్నది. కెసిఆర్ ఇలాంటి అభియోగాలను, నిందలు లెక్క చేసే రకం కాదు. 'కెసిఆర్ అంటే తెలంగాణ తెలంగాణ అంటే కెసిఆర్' అని ఆయన బలంగా నమ్ముతారు. తాను చేసిందే న్యాయమని, తాను పాటించేదే రాజ్యాంగమని కెసిఆర్ అనుకుంటారని ఆ పార్టీ శ్రేణులు చెబుతుంటాయి.

తన మాటను జవదాటినా, తనను ప్రశ్నించినా కెసిఆర్ భరించే మనిషి కాదు. తక్షణం అలాంటి వ్యక్తులను తనకు విరోధులుగా నిర్ణయించుకుంటారు. వాళ్ళను పార్టీ నుంచి బయటకు 'గెంటివేసే' వరకు విశ్రాంతి తీసుకోరన్న విమర్శలు 2001 నుంచీ ఉన్నవే. 'సామాజిక తెలంగాణ','ప్రజాస్వామిక తెలంగాణ' అనే మాటలు తెలంగాణ ఏర్పాటుకు ముందు గట్టిగా వినిపించేవి. ముఖ్యంగా మావోయిస్టు పార్టీ మద్దతుదారుల నుంచీ,మార్క్సిస్టు లెనినిస్టు గ్రూపులు, మరికొన్ని ప్రజా సంఘాల నుంచీ ఈ నినాదాలు వినబడేవి.

కానీ కెసిఆర్ ముందు 'భౌగోళిక తెలంగాణ సాధిద్దాం. తర్వాత మిగతా విషయాలు వాటంతట అవే పరిష్కారమవుతాయి'అని అందరినీ కన్విన్స్ చేయగలిగారు, లేదా నమ్మించగలిగారు. తీరా తెలంగాణ ఏర్పాటు అనంతరం ఆ నినాదాలకు కాలం చెల్లినట్టుగా కెసిఆర్ ప్రవర్తించారు. తమ పార్టీ ఇక నుంచి 'ఫక్తు రాజకీయ పార్టీ'అని ప్రకటించారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014లో హడావుడి చేస్తూ కెసిఆర్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించినా అధికారికంగా ఆ నివేదికను బయటపెట్టలేదు. తమ రాజకీయ స్వార్థానికి బిఆర్‌ఎస్ నాయకులు ఆ సర్వే నివేదికను ఉపయోగించుకున్నట్టు విమర్శలున్నవి. ''గతంలో స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను 34 శాతం నుంచి 23 శాతానికి తగ్గించిన బిఆర్‌ఎస్ ఇప్పుడు కాంగ్రెస్ 42 శాతం టికెట్లు బిసిలకు ఇస్తామన్నా విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలిఏడాదిలోనే బిసిల సంక్షేమానికి పలు నిర్ణయాలు తీసుకొని అమలుచేసింది''అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చెప్పారు.

''బిసిల రిజర్వేషన్లు, ఎస్సీల వర్గీకరణ అంశాలను బిఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ సభలో కెసిఆర్ ప్రస్తావించకపోవడాన్ని'' ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత తప్పుబట్టడమే ప్రస్తుత సంక్షోభానికి పునాదిరాయిగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. విమర్శల సంగతి పక్కనబెడితే, నిర్మాణాత్మక సూచనలు, సలహాలు కూడా కెసిఆర్‌కు సహించవు అని వాళ్ళు గుర్తు చేస్తున్నారు. అందుకే సొంత కూతురు అయినా ఆమెను 'శత్రువు'లా పరిగణించి, పార్టీ నుంచి బయటకు పంపించే ఏర్పాట్లలో మునిగిపోయినట్లు ప్రచారం సాగుతోంది.

తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న సబ్బండ వర్ణాలన్నీ రాష్ట్ర సాధనతో తామున్న స్థితి నుంచి సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదుగుతామని ఊహించాయి. గ్రామీణ తెలంగాణ అంతటా బడుగు, బలహీనవర్గాల కులాల వారే ఎక్కువ. తెలంగాణ పునర్నిర్మాణం,నవ నిర్మాణం అనే మాటలు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అంటున్నపుడు అందరూ పరవశించారు.కానీ వాస్తవంలో జరిగింది వేరు. రాజకీయ అధికారంలో అట్టడుగు వర్గాలకు వాటా లభించలేదు.

సామాజిక తెలంగాణ, సామాజిక ప్రజా తెలంగాణ, ప్రజాస్వామిక తెలంగాణ అనే పదాలేవీ కెసిఆర్‌కు నచ్చనివి. అందుకే ఆయన ఉద్యమకాలంలోనే ఈ అంశాన్ని విజయవంతంగా డైవర్ట్ చేసి 'భౌగోళిక తెలంగాణ' నినాదాన్ని ప్రకటించారు. ''తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రెడ్డి లేదా వెలమ కులాల ఆధిపత్యం కొన్ని సంవత్సరాలు కొనసాగుతుంది. కానీ తర్వాత గౌడ, యాదవులు, ముదిరాజ్, మున్నూరు కాపులు, పద్మశాలి వంటి బిసి కులాలవారితో పాటు, దళితులూ రాజ్యాధికారంలో తమ వాటాకోసం పోరాటాలు చేసే అవకాశాలుంటాయి'' అని 2012 ప్రాంతాల్లోనే ఒక రచయిత చెప్పారు. ప్రస్తుతం కవిత లేవనెత్తిన అంశాలు, బిఆర్‌ఎస్ ను ప్రభావితం చేస్తున్న అంశాలను ఆ రచయిత ముందుగానే పసిగట్టారు. తాజాగా కవిత సంధించిన ప్రశ్నలకు, కవిత ఆవేదనకు కేసీఆర్ నుంచి ఇప్పటివరకు జవాబు లేకపోవడం ఆయన సైద్ధాంతిక డొల్లతనాన్ని రుజువు చేస్తోంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించినట్లు బలహీన వర్గాలకు చేపలు, గొర్రెలు, బర్రెలు, ఇతరత్రా తాయిలాలు ఇచ్చి, సంక్షేమ కార్యక్రమాలుగా ప్రచారం చేసుకొని సామాజిక తెలంగాణ వచ్చినట్టుగానే కెసిఆర్ భావించారేమో తెలియదు. ఆర్థిక అసమానతలు తొలగిపోయి, అట్టడుగు వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు పెరిగి, వారిని రాజకీయ అధికారంలో భాగస్వాములు చేస్తేనే సామాజిక తెలంగాణ ఏర్పడుతుందని కెసిఆర్ భావించలేదు. సరిగ్గా ఆ గ్యాప్స్‌లోనే రేవంత్ రెడ్డి బిఆర్‌ఎస్‌ను దెబ్బకొడుతున్నట్టు తాజా ఘటనలు రుజువు చేస్తున్నవి.

# సమస్యాత్మక దశలో బంగ్లాదేశ్ రాజకీయ సంక్షోభం

బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిస్థితులు మళ్లీ సంక్షోభ దిశగా పయనిస్తున్నాయి. గత ఏడాది ఆగస్టులో షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోవడం, విద్యార్థి ఉద్యమాలు, సైనిక జోక్యం, తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటు వంటి ఘటనలు దేశాన్ని ఒక కొత్త రాజకీయ గందరగోళంలోకి నెట్టాయి. ప్రస్తుతం, తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనిస్ రాజీనామా ఆలోచనలో ఉన్నారనే వార్తలు, సైనిక పాలన అంతం కావచ్చనే ఊహాగానాలు సామాజిక మాధ్యమాల్లో, ముఖ్యంగా యూట్యూబ్‌లో వైరల్‌గా మారా యి.

2024 ఆగస్టులో, ఉద్యోగ రిజర్వేషన్ విధానంపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో షేక్ హసీనా ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసి భారత్ వచ్చి ఆశ్రయం పొందారు. ఈ ఉద్యమంలో సైన్యం కీలక పాత్ర పోషించింది. నిరసనకారులను అణచివేయకుండా, హసీనాను సురక్షితంగా భారత్‌కు తరలించడంలో సైన్యం సహాయపడింది. అనంతరం, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, గ్రామీణ్ బ్యాంక్ వ్యవస్థాపకుడు మహమ్మద్ యూనిస్‌ను తాత్కాలిక ప్రభుత్వాధినేతగా నియమించారు. యూనిస్ నాయకత్వంలో ఎన్నికలు నిర్వహించి, సంస్కరణలు చేపట్టాలనే హామీతో ప్రభుత్వం ఏర్పడింది. అయితే, ఈ హామీలు నెరవేరకపోవడం, రాజకీయ పార్టీల మధ్య సమన్వయం లేకపోవడం, సైనిక నాయకత్వంతో విభేదాలు యూనిస్ ప్రభుత్వాన్ని సంక్షోభంలోకినెట్టాయి.

మే 23, 2025 నాటి వార్తల ప్రకారం, మహమ్మద్ యూనిస్ తన పదవికి రాజీనామాచేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ నిర్ణయానికి ప్రధాన కారణాలుగా రాజకీయ పార్టీల మధ్య సఖ్యత లేకపోవడం, ఎన్నికల నిర్వహణపై సైన్యం ఒత్తిడి చేయడం చెప్పబడుతోంది. నేషనల్ సిటిజన్ పార్టీ (ఎన్‌సిపి) నాయకుడు నహిద్ ఇస్లామ్, యూనిస్ రాజీనామా గురించి ఆలోచిస్తున్నట్లు తాను విన్నానని, రాజకీయ పార్టీలు ఐక్యంగా లేకపోతే పనిచేయలేనని యూనిస్ తెలిపారని బిబిసితో చెప్పారు.

యూనిస్‌పై ఒత్తిడి పెరగడానికి కారణాలు బహుముఖీనంగా ఉన్నాయి. మొదట, ఆయన ఎన్నికల నిర్వహణలో జాప్యం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) వంటి ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల తేదీని ఖరారు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలు చేపట్టాయి. రెండవది, యూనిస్ తీసుకున్న కొన్ని నిర్ణయాలు వివాదాస్పదంగా మారాయి. యూనిస్‌కు విద్యార్థి నాయకులు, పౌర సమాజం నుంచి గణనీయమైన మద్దతు ఉంది, ముఖ్యంగా మార్చ్ ఫర్ యూనిస్ వంటి నిరసనల ద్వారా ఇది స్పష్టమవుతోంది.

సైనిక పాలన గురించిన చర్చ బంగ్లాదేశ్‌లో కొత్త కాదు. షేక్ హసీనా ప్రభుత్వం కూలిన తర్వాత సైన్యం తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించింది. అయితే, యూనిస్‌తో ఆర్మీ చీఫ్ జనరల్ వకార్ ఉజ్ జమాన్ విభేదాలు తీవ్రమవుతున్నాయి. ఎన్నికల జాప్యం, యూనిస్ సైనిక సలహాదారు లెఫ్టినెంట్ జనరల్ కమ్రుల్ హసన్ అమెరికా రాయబారితో చర్చలు జరపడం వంటి అంశాలు సైన్యంలో అసంతృప్తిని పెంచాయి. ఈ నేపథ్యంలో, సైన్యం మరోసారి అధికారం చేపట్టే అవకాశం గురించి ఊహాగానాలు ఉన్నాయి.

మార్చి 2025లో యూనిస్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు జరిగే అవకాశం ఉందని, ఆర్మీ చీఫ్ నేతృత్వంలో అత్యవసర సమావేశం జరిగిందని వార్తలు వచ్చాయి. జనరల్ వకార్ డిసెంబర్ 2025 నాటికి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారని, యూనిస్ నిర్ణయాలను అస్వీకార్యంగా పేర్కొన్నారని హిందీ వార్తలు తెలిపాయి. ఈ పరిస్థితి సైనిక తిరుగుబాటు లేదా పూర్తి సైనిక పాలనవైపు దారితీసే అవకాశం ఉందని కొందరు విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

అయితే, సైనిక పాలన అంతం కావడం లేదా కొత్తగా ఏర్పడడం అనేది పూర్తిగా రాజకీయ పార్టీల సహకారంపై, అంతర్జాతీయ ఒత్తిళ్లపై ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం సైన్యం యూనిస్‌ను వ్యతిరేకిస్తూ ఎన్నికలకు ఒత్తిడి చేయడం వివాదాస్పదంగా మారింది. యూనిస్ రాజీనామా ఊహాగానాలు కేవలం ఒత్తిడి కారణంగానే కాక, రాజకీయ వ్యూహంగా కూడా ఉండొచ్చు. ఆయన నోబెల్ గ్రహీతగా, అంతర్జాతీయ సమాజంలో మంచి గుర్తింపు ఉన్న వ్యక్తి. రాజీనామా బెదిరింపు ద్వారా ఆయన రాజకీయ పార్టీలను, సైన్యాన్ని ఒకే వేదికపైకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని నిపుణులు భావిస్తున్నారు. అయితే, ఇది విఫలమైతే, యూనిస్ స్థానంలో కొత్త నాయకత్వం లేదా సైనిక జోక్యం అనివార్యం కావచ్చు. సైన్యం అధికారం చేపడితే, తాత్కాలి క స్థిరత్వం వచ్చే అవకాశం ఉన్నప్పటికీ, దీర్ఘకాలంలో ప్రజాస్వామ్యానికి హాని కలిగే ప్రమాదం ఉంది. బంగ్లాదేశ్ చరిత్రలో సైనిక పాలనలు (1975, 1982, 2007) ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరిచాయి. ప్రస్తుతం సైన్యం ఎన్నికల డిమాండ్ చేస్తున్నా, దాని ఉద్దేశాలపై అనుమానాలు ఉన్నాయి. జనరల్ వకార్ రాజకీయ లక్ష్యాలు కలిగి ఉండొచ్చనే ఊహాగానాలు కూడా ఉన్నాయి.

బంగ్లాదేశ్ రాజకీయ సంక్షోభంలో అమెరికా, చైనా, భారత్ వంటి దేశాల పాత్ర కూడా కీలకంగా ఉంది. యూనిస్ సైనిక సలహాదారు అమెరికా రాయబారితో చర్చలు జరపడం సైన్యంలో అసంతృప్తిని రేకెత్తించింది. షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందడం, చైనాతో యూనిస్ సన్నిహిత సంబంధాలనే ఆరోపణలు భౌగోళిక రాజకీయాలను సంక్లిష్టం చేస్తోంది.

చివరిగా...మహమ్మద్ యూనిస్ ఒక ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్తగా అంతర్జాతీయ గుర్తింపు పొందిన వ్యక్తి అయినప్పటికీ, రాజకీయ నాయకత్వంలో ఆయన ఎదుర్కొంటున్న సవాళ్లు ఆయన అనుభవ లేమిని సూచిస్తున్నాయి. రాజకీయ పార్టీలను ఏకం చేయడం, సైన్యంతో సమన్వ యం కుదర్చడం వంటి అంశాల్లో ఆయన విఫలమవుతున్నారు. రాజీనా మా బెదిరింపు ఒక వ్యూహంగా ఉపయోగపడవచ్చు, కానీ ఇది సైన్యం జోక్యానికి దారితీస్తే, బంగ్లాదేశ్ మరోసారి అస్థిరతలోకి జారిపోయే ప్రమాదం ఉంది.

బంగ్లాదేశ్ ప్రస్తుత పరిస్థితి నుంచి బయటపడాలంటే, రాజకీయ పార్టీలు, సైన్యం, పౌర సమాజం మధ్య సమన్వయం అవసరం. యూనిస్ లేదా సైన్యం ఎవరు నాయకత్వం వహించినా, పారదర్శక ఎన్నికలు, సంస్కరణలు, ప్రజలకు భద్రత కల్పించడంపై దృష్టి సారించాలి. అంతర్జాతీయ ఒత్తిళ్లను సమతుల్యం చేస్తూ, బంగ్లాదేశ్ స్వతంత్రంగా తన మార్గాన్ని నిర్ణయించుకోవాలి. బంగ్లాదేశ్ రాజకీయ సంక్షోభం సమస్యాత్మక దశలో ఉంది.

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496

# 'కష్టజీవుల కలంయోధుడు' మునీర్



కమ్యూనిస్ట్ స్ఫూర్తికుడు, కోల్ట్ బెల్ట్ ఉద్యమ నాయకుడు, సీనియర్ జర్నలిస్ట్, కాలమిస్ట్, మానవ హక్కుల కార్యకర్త, ప్రత్యేక తెలంగాణ పోరాట యోధుడు ఎం.డి. మునీర్ 1959, డిసెంబర్ 14 నాడు జన్మించారు. పోరాటాల పురిటి గడ్డ మందమర్రిలో జన్మించిన ఆయన చిన్ననాటినుండే ప్రశ్నించేతత్వాన్ని అలవరచుకున్నారు. విద్యార్థి దశలో ఆయన ఎఐ ఎస్‌ఎఫ్ లోనూ చేరి అనేకంగా విద్యార్థి సమస్యలపై ఉద్యమించారు. క్రమంగా ఆయన ఎఐవైఎఫ్‌లోనూ యువజన సమస్యలపై నినదించారు. ఆ క్రమంలోనే ఆయన కమ్యూనిస్టు పార్టీ పోరాటోద్యమాలలో చురుకుగా పాల్గొన్నారు.

ఎండి మునీర్ 1979లో సింగరేణి ప్రాంతంలో జరిగిన పోలీసు కాల్పుల ఘటనలో కార్మికుల వైపు నిలబడ్డారు. 1980లో మందమర్రిలో జరిగిన భూస్వామి హత్య కేసులో జైలుకి వెళ్ళిన ఆయన అనేక సవాళ్లని అధిగమించి 1985లో జైలు నుండి విడుదల అయ్యారు. అనంతరం ఆయన విలేకరిగా పాత్రికేయ ప్రస్థానాన్ని ఆరంభించారు. ఆయన ప్రత్యేకంగా జర్నలిజం కోర్సులు చదువకున్ననూ అనేక పత్రికలలో జర్నలిస్ట్ గాను తన ప్రస్థానాన్ని కొనసాగించారు.

ఎం.డి. మునీర్ సింగరేణి కార్మికుడుగా క్లర్క్ ఉద్యోగంలో చేరాడు. కోల్‌బెల్ట్ ఏరియాలోని మందమర్రి, బెల్లంపల్లి, గోదావరిఖని ప్రాంతాలలోని బొగ్గు గని కార్మికులను బానిసలుగా చూసే అధికారులపై ఆయన తిరగబడ్డారు. కార్మికులలో పోరాట చైతన్యాన్ని రగిలించారు. 'ఉద్యోగిగా ఉంటూ పత్రికలో పనిచేయరాదు' అనే నిబంధన ఉన్న కారణంగా ఆయన సింగరేణిలో కొనసాగిస్తున్న ఉద్యోగాన్ని సైతం ఎనిమిది సంవత్సరాల ముందుగానే తృణీకరించారు. తత్ఫలితంగా ఆయన తన ప్రవృత్తి అయిన పాత్రికేయవృత్తిలో చేరారు. ప్రజా సమస్యలపై ఆయన రాజీలేని కథనాలు రాసి అశేష ప్రజానీకం మద్దతు చూరగొన్నారు. కోల్‌బెల్ట్ ప్రాంతాలలో అధికార పార్టీలకు ఊతమిచ్చే పత్రికలు కొనసాగుతున్న ఆ కాలంలోనే ఆయన పేద ప్రజాపక్షం వహించి 'ప్రజా పాత్రికేయుడు'గా గుర్తింపు పొందారు.

పాత్రికేయరంగంలో మేరు శిఖరంగా ఒదిగి ఎదిగిన ఎండి మునీర్ అనేక దినపత్రికలలో సామాజిక, రాజకీయార్థిక అంశాలపై లెక్కించలేని వ్యాసాలను ప్రజాకోణంలో ఆవిష్కరించారు. స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా పురుడుపోసుకున్న 'జనంసాక్షి' దినపత్రికలో మునీర్ వ్యాసం తనదైన విషయ విశ్లేషణలతో ప్రతి రోజూ తప్పకుండా ప్రచురింపబడేది. ఈ రకంగా 'ఎవరూ చేయలేని సాహసంతో పత్రికారంగంలో ఆయన సరికొత్త చరిత్రను సృష్టించారు' అని సగర్వంగా చెప్పవచ్చు'. ఆయన అనేక పత్రికలలో పాత్రికేయుడిగా నిరుపమాన సేవలు అందించారు. ఎండి. మునీర్ నాలుగు దశాబ్దాల పాటు జర్నలిస్ట్‌గా నిబద్ధతతో పనిచేసి పాత్రికేయ రంగంలో తనకంటూ ఎన్నటికీ చెదిరిపోని విశిష్టమైన స్థానాన్ని పదిలపరచుకున్నారు. ఎండి. మునీర్ 'మచ్చలేని ప్రజా పాత్రికేయుడుగా నిలిచి పాత్రికేయ రంగానికి గొప్ప ఖ్యాతిని తీసుకువచ్చారు' అని సగర్వంగా చెప్పవచ్చు.

ప్రముఖ పౌర హక్కుల యోధుడు కె.బాలగోపాల్ తదితరులతో నిజనిర్ధారణలకు వెళ్ళి వాస్తవాలు వెలుగులోకి తీసుకురావడంలో ఎండి. మునీర్ ప్రముఖుడు. స్వరాష్ట్ర సాధనకోసం సింగరేణి సకలజనుల సమ్మెకు ఎండి. మునీర్ కన్వీనర్ గాను నాయకత్వం వహించి ముందుండి ఉద్యమించారు. మంచిర్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షు డు, టియుడబ్ల్యుజె యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాను ఎండి. మునీర్ సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు. 'ప్రశ్నించే తత్వం ఆయనను గొప్ప యోధునిగా నిలిపింది' అని నిర్దిష్టంగా చెప్పవచ్చు.

అనారోగ్యం దరిచేరి తీవ్రంగా బాధిస్తున్ననూ తనను నమ్ముకున్న ప్రజానీకం కోసం, తాను నమ్మిన సిద్ధాంతాల కోసం ఎండి.మునీర్ ఎక్కడా రాజీ పడకుండా తుదిశ్వాస వరకు సమాజ హితమే లక్ష్యంగా ఉద్యమించారు. నైతికతకు ప్రాధాన్యం ఇచ్చి నీతి, నిజాయితీలకి ప్రతిరూపంగా జీవించి గొప్ప దార్శనికుడుగా నిలిచిన ఎం డి.మునీర్ ఈ నెల 25నాడు అర్ధాంతరంగా అనారోగ్యంతో మరణించారు. ఆయన మరణం కష్టజీవులకు ముఖ్యంగా కార్మిక మరియు పాత్రికేయరంగానికి తీరని లోటు.

జెజెసిపి. బాబూరావు, రీసెర్చ్ స్కాలర్
94933 19690

# సందిగ్ధంలోనే సమగ్ర 'శిక్ష' సమ్మె విరమణ హామీలు

'చాయ్ తాగినంత సేపట్లో మిమ్మల్ని రెగ్యులరైజ్ చేస్తా' సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మెను ఉద్దేశిస్తూ హనుమకొండ ఏకశిలా పార్కు సమ్మె దీక్షాశిబిరం వద్ద అప్పట్లో ప్రస్తుత ముఖ్యమంత్రి అన్న మాటలు.

గత 15, 20 సంవత్సరాలుగా సమగ్ర శిక్షా అభియాన్‌లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు19,325 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు.

సమగ్ర శిక్ష అభియాన్‌లో భాగంగా ఉన్న కెజిబివి పాఠశాలలు అటు ఇంటర్మీడియట్‌లోను ఇటు పదవ తరగతి ఫలితాల్లోనూ ఇతర ప్రభుత్వ, జిల్లా పరిషత్, ప్రైవేటు పాఠశాలలతో పోల్చినట్లయితే మంచి ఫలితాలు కనబరిచాయి. ప్రవేశ పరీక్షల ద్వారా ఎంపికైన విద్యార్థులతో నడుస్తున్న గురుకులాలకు దీటుగా పదవ తరగతిలో 94.42%తో, ఇంటర్మీడియట్‌లో 73%తో సత్తా చాటాయి. కేవలం ఫలితాలే కాకుండా విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన పూర్తి కరికులాన్ని కెజిబివి పాఠశాలలు విద్యార్థులకు అందిస్తున్నాయి. మహిళా సాధికార కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ఇవి తార్కాణంగా నిలుస్తున్నాయి. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు విద్యా వ్యవస్థలో వివిధ స్థాయిల్లో పట్టుకొమ్మలుగా పనిచేస్తున్నారు.

**చాలాకాలంగా పోరాటం:** సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగ, ఉపాధ్యాయులు చాలాకాలంగా న్యాయమైన హక్కుల సాధనకై పోరాడుతూనే ఉన్నారు.

వారి సర్వీస్‌ను రెగ్యులర్ చేయాలని అంతవరకు పే స్కేల్ అయినా ఇవ్వాలని గత శాసనసభ ఎన్నికలకు ముందు 22 రోజులు సమ్మె చేశారు. ఆ సమ్మెను ఉద్దేశిస్తూ హనుమకొండ ఏకశిలా పార్కు సమ్మె దీక్ష వద్ద రేవంత్‌రెడ్డి స్వయంగా మాట్లాడుతూ మీ సమస్య చాలా చిన్నవని 'చాయ్ తాగినంత సమయంలో మీ సర్వీస్‌ని రెగ్యులరైజేషన్ చేస్తామని' మాట ఇచ్చారు. ఆ సమయంలో సమ్మె ఏ ప్రయోజనాలు సాధించకుండానే విరమించాల్సి వచ్చింది. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక సంవత్సర కాలం వేచి చూసిన సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు వివిధ దశల వారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తూ ప్రభుత్వం స్పందించకపోవడం వల్ల గత సంవత్సరం డిసెంబర్లో సమ్మెలోకి దిగారు. మొత్తంగా 28 రోజులు సమ్మె చేసిన ఉద్యోగులు ప్రభుత్వ పెద్దల హామీ మేరకు, విద్యార్థుల పరీక్షలు దృష్టిలో ఉంచుకొని సమ్మెను విరమించారు.

**ఒక్క హామీ నెరవేరలేదు:**

సమ్మె విరమణ సందర్భంగా ప్రభుత్వ పెద్దలు కొన్ని హామీలు ఇచ్చినప్పటికీ అవి నెరవేరనే లేదు.

1. సమ్మె విరమణ సందర్భంగా ఆర్థిక సంబంధ అంశాలు క్యాబినెట్ సబ్ కమిటీకి అప్పగించి మూడు నెలల్లో సానుకూలంగా రిపోర్టు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఆరు నెలలు గడుస్తున్న సబ్ కమిటీ రిపోర్టుపై ఉలుకు పలుకు లేదు.

2. టర్మినేషన్ విధానాన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ గత ఏప్రిల్ నెలలో టర్మినేషన్ పక్రియను ఎప్పట్లాగానే కొనసాగించారు.

3. 28 రోజుల సమ్మె కాలపు పూర్తి వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికీ చెల్లించలేదు.

4. ఎస్‌ఎస్‌ఎలో భాగమైన పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లకు 12 నెలల వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అది నెరవేరలేదు.

5. ప్రతి సంవత్సరం 20 శాతం జీతాలు పెంచాలనే హామీపై ఇప్పటికి ఊసే లేదు.

6. ఎస్‌ఎస్‌ఎ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పురుషులకు 22 సీఎల్స్, మహిళలకు 27 సీఎల్స్ మంజూరు చేయాలని కోరితే కేవలం మహిళలకు మాత్రం 15 నుంచి 20 సిఎల్స్ కు పెంచారు. సీసీఎల్స్, ఆప్షనల్ హాలిడేస్, అనారోగ్య పరిస్థితుల్లో వేతనంతో కూడిన సెలవులు, చైల్డ్ కేర్ లీవ్స్ తదితర ఆర్థికేతర అంశాలు కూడా ఇప్పటికీ నెరవేరలేవు.

8. సిఆర్పిలు పాఠశాలలను సందర్శించినందుకు గతంలో మాదిరిగా మొబైల్ బిల్స్ మరియు ట్రావెలింగ్ అలయన్స్ ఇవ్వాలనే డిమాండ్‌పై ఇప్పటికీ ఏ ప్రకటన లేదు.

9. డేటా ఎంట్రీ ఆపరేటర్లకు మొబైల్ బిల్స్ మరియు ఎస్‌టిఓ, బ్యాంకులకు బిల్స్ సబ్మిషన్ కు వెళ్లినందుకు ట్రావెలింగ్ అలయన్స్ ఇవ్వాలనే డిమాండ్ పై కూడా ఏ ప్రకటన లేదు.

10. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక రకాల రెసిడెన్షియల్ పాఠశాలల సంఖ్య పెరిగినందున కాంప్లెక్స్‌ల (క్లస్టర్ల )సంఖ్యను కూడా పెంచాలి.ఆ డిమాండ్ కూడా కాగితాలకే పరిమితమైంది.

12. ఎస్‌ఎస్‌ఏలో కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్న ఉద్యోగులకు రెగ్యులర్ పోస్టుల భర్తీ సందర్భంగా వెయిటేజ్ ఇస్తామని హామీ ఇచ్చారు.కానీ ఇప్పటికీ దానిపై స్పష్టమైన ఆదేశాలు రాలేవు.

13. సమగ్ర శిక్ష అభియాన్‌లో వివిధ స్థాయిలలో పనిచేస్తున్న ఉద్యోగుల హోదా సూచించే పేర్లను మార్చవలసిందిగా డిమాండ్ చేయడం జరిగింది. ఏ రకమైన ఆర్థిక భారంలేని ఈ డిమాండ్ కూడా ఇప్పటికీ నెరవేర్చలేరు.

**సాంకేతిక అడ్డంకులు లేవు:** కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నప్పుడు కొన్ని సాంకేతికపరమైన, న్యాయపరమైన అడ్డంకులు రావచ్చు, కానీ సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు ఆ విధమైన అడ్డంకులేవి లేవు. ఎందుకంటే ఇప్పటివరకు ఎస్‌ఎస్ ఏ లో రెగ్యులర్ ఉద్యోగులంటూ ఎవరూ లేరు. ఉన్న వారందరూ కాంట్రాక్టు ఉద్యోగులె, వారందరూ కూడా రాత పరీక్ష, మెరిట్ కం రోస్టర్ ప్రకారమే భర్తీ అయ్యారు. కాబట్టి వారి సర్వీస్‌ను రెగ్యులరైజేషన్ చేయడంలో ప్రభుత్వానికి ఏ రకమైన సాంకేతిక, న్యాయ పరమైన ఇబ్బందులు ఉండవు. అంతవరకు కనీసం పే స్కేల్ లైనా ఇస్తే ఆ కుటుంబాలకు ఈ ప్రభుత్వం న్యాయం చేసింది అవుతుంది.

జుర్రు నారాయణ యాదవ్
9494019270.




# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర సవాలే : ఒమర్ అబ్దుల్లా

**గుల్మార్గ్:** ఈ ఏడాది అమర్‌యాత్ర నిర్వహణ ప్రభుత్వానికి ఒక సవాలు కాగలదని జమ్మూకశ్మీరు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అన్నారు. అమర్‌నాథ్ యాత్ర సహా పలు అంశాలపై వివిధ విభాగాలతో ముఖ్యమంత్రి గురువారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. యాత్రకు అవసరమైన వ్యయాలు, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సన్నద్ధత ఏర్పాట్లు, యాత్రికుల భద్రత, క్రీడలు, సాహసయాత్ర పర్యాటకం, తక్షణ సమాచార అనుసంధానానికి వీలుగా సాంకేతికపరమైన వ్యవస్థ పనితీరు, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి అంశాలపై సమీక్ష జరిపారు. ప్రభుత్వ అధికార ప్రతినిధి చెప్పిన సమాచారం ప్రకారం.. రాష్ట్రంలో రాబోయే మతపరమైన ఉత్సవాలకు భద్రత, ఇతర ఏర్పాటు చేసే విషయంపై సమావేశంలో చర్చించారు. జమ్మూ కశ్మీరు మంత్రివర్గ సభ్యులు, ఇతర పాలనా విభాగాల కార్యదర్శులు, కశ్మీరు డివిజనల్ కమిషనర్, సీనియర్ పోలీసు అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## 31న మధ్యప్రదేశ్‌లో
# బిజెపి, కాంగ్రెస్ పోటాపోటీ ర్యాలీలు

మహిళల సభకు
ప్రధాని మోదీ హాజరు రోజునే
కాంగ్రెస్ 'జైహింద్ సభ' ప్రచార ర్యాలీ



**న్యూఢిల్లీ :** మధ్యప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీ (బిజెపి), కాంగ్రెస్ పార్టీ పోటాపోటీ ర్యాలీలకు సిద్ధమయ్యాయి. భోపాల్‌లో ఈనెల 31న (శనివారం) మహిళలను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రసంగించనున్న సమయంలో జబల్‌పూర్‌లో కాంగ్రెస్ పార్టీ తన 'జైహింద్ సభ' ప్రచార బ్యానర్ కింద ర్యాలీ నిర్వహించబోతున్నది. ఈ నేపథ్యంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీల బల ప్రదర్శనతో భోపాల్‌లో రాజకీయ ఘర్షణ వాతావరణం నెలకొనే అవకాశం ఉంది. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్, ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘెల్, ఇతర పార్టీ నాయకులు జబల్‌పూర్‌లో జరుగనున్న ర్యాలీలో పాల్గొనబోతున్నారని రాష్ట్ర కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ అభినవ్ బరోలియా గురువారం 'పిటిఐ'కి చెప్పారు. ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లో పహల్గామ్ ఉగ్రవాదుల దాడికి వ్యతిరేకంగా భారత సాయుధ బలగాలు అత్యంత ధైర్యసాహసాలతో 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ప్రతీకారచర్య విజయవంతం చేసినందుకు గౌరవంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో జైహింద్ సభలు నిర్వహిస్తోంది. భారత సైనిక బలగాలు 'ఆపరేషన్ సిందూర్'ను విజయవంతంగా నిర్వహించినందుకు వారి ధైర్యసాహసాలకు గౌరవంగా జబల్‌పూర్‌లో 'తిరంగా యాత్రలు' నిర్వహించేందుకు సిద్ధం అవుతోంది. 'నాలుగు రోజుల 'ఆపరేషన్ సిందూర్' సమయంలో భారత సాయుధ బలగాలు ధైర్యంగా పాకిస్థాన్‌లో పెద్దమొత్తంలో ఉన్నటువంటి వారి ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు, సైనికస్థావరాలను ధ్వంసం చేయడంలో విజయం సాధించడంపై మేం జబల్‌పూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్నాం' అని కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ బరోలియా చెప్పారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై సైనిక చర్య చేపట్టిన తర్వాత మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షా, డిప్యూటీ సిఎం జగ్‌దీష్ దేవ్‌డా, బిజెపి ఎమ్మెల్యే నరేంద్ర ప్రజాపతి భారత ఆర్మీ ఉన్నతాధికారులపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినప్పటికీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మౌనం పాటించడాన్ని మేం ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో జైహింద్ సభ ప్రచారంలో హైలెట్ చేయనున్నామని కాంగ్రెస్ సభ్యుడు చెప్పారు. మే 12న ఇండోర్ సమీపంలోని మౌ వద్ద జరిగిన ఒక కార్యక్రమంలో మధ్యప్రదేశ్ మంత్రి విజయ్‌షా భారతీ ఆర్మీ ఉన్నతాధికారి కల్నల్ సోఫియా ఖురేషీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని గుర్తుచేశారు. 8సార్లు ఎమ్మెల్యేగా ఉండి మంత్రిగా హోదాలో కొనసాగుతున్న విజయ్‌షా ఆ తర్వాత తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పారు. సుప్రీంకోర్టు ఆయన వివాదాస్పద వ్యాఖ్యలపై స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) దర్యాప్తునకు ఆదేశించింది. పాకిస్థాన్‌కు మన సాయుధ బలగాలు ఒక పాఠం నేర్పితే బిజెపి మాత్రం ఆ క్రెడిట్‌ను మోదీకి ఇవ్వడం బాధాకరమని కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ అభినవ్ బరోలియా పేర్కొన్నారు. వీటన్నింటినీ మేం మే 31వరకు భరించనున్నామన్నారు. ప్రధానమంత్రి ఒక సేల్స్‌మెన్ మాదిరిగా వ్యవహరిస్తూ ఆపరేషన్ సిందూర్ క్రెడిట్‌ను రాజకీయ లబ్ధి కోసం వాడుకునే ప్రయత్నం చేస్తున్నారని బరోలియా విమర్శించారు.

# పిఎఫ్ నిబంధనల్లో మార్పు!


**న్యూఢిల్లీ:** ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్ఒ) కొత్త ప్లాట్‌ఫామ్ ఇపిఎఫ్ఒ 3.0ను త్వరలో ప్రారంభించబోతోంది. బ్యాంకు లాంటి సేవలను యూజర్లకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఒక బలమైన ఐటి ప్లాట్‌ఫామ్ ఉంటుంది. ఈ కొత్త విధానం 2025 మే లేదా జూన్ మధ్య అమల్లోకి వస్తుందని కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రి మన్సుఖ్ మాండవీయ గత నెలలో తెలిపారు. ఇపిఎఫ్ఒ 3.0 ఒక నమ్మకమైన వేదికగా ఉంటుందని, అలాగే 9 కోట్లకు పైగా యూజర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎన్నో కొత్త సౌకర్యాలను అందిస్తుందని కార్మిక మంత్రి చెప్పారు. వీటిలో మీ క్లెయిమ్ ఆటో సెటిల్మెంట్ ఇంకా తప్పులను సరిదిద్దడం, మరి ముఖ్యంగా ఎటిఎం నుండి నేరుగా డబ్బు విత్ డ్రా చేసుకునే సౌకర్యం వంటివి ఉన్నాయి. అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే ఇప్పుడు కస్టమర్లు బ్యాంకు అకౌంట్ లాగానే ఎటిఎం నుండి ఇపిఎఫ్ డబ్బును విత్ డ్రా చేసుకోవచ్చు.

**రాబోయే మార్పులు ఇవే...**

1. పిఎఫ్ విత్ డ్రా ప్రక్రియ చాలా సులభం ఇంకా వేగంగా ఉంటుంది: ఇప్పుడు క్లెయిమ్‌లు ఆటోమేటోక్'గా పరిష్కారం అవుతాయి, మాన్యువల్ వర్క్ అవసరం ఉండదు.
2. ఎటిఎం విత్ డ్రా: క్లెయిమ్ ఆమోదించిన వెంటనే, మీరు బ్యాంక్ అకౌంట్ లాగానే ఎటిఎం నుండి మీ డబ్బును విత్‌డ్రా చేసుకోవచ్చు.
3. డిజిటల్ కరెక్షన్: మీరు మీ ఇంటి నుండే ఆన్‌లైన్ ద్వారా మీ అకౌంట్లో వివరాలు తప్పుగా ఉంటే సరిచేసుకోవచ్చు, దీని ద్వారా ఫామ్‌లు నింపే ఇబ్బంది తొలగిపోతుంది.
4. సామాజిక భద్రతా స్కీంల ఇంటిగ్రేషన్: ఇపిఎఫ్ఒ ఇప్పుడు అటల్ పెన్షన్ యోజన ఇంకా ప్రధాన మంత్రి జీవన్ బీమా యోజన వంటి ఇతర సామాజిక భద్రతా స్కీంలను ఒకే వ్యవస్థలో అనుసంధానించాలని పరిశీలిస్తోంది. తద్వారా అసంఘటిత అలాగే అనధికారిక రంగాలలోని కార్మికులు కూడా పెన్షన్ ఇంకా మెరుగైన భద్రత ప్రయోజనాలను పొందవచ్చు.

## ప్రజల దృష్టి మళ్ళించేందుకే
# ఎమర్జెన్సీపై పార్లమెంటు సమావేశం

కాంగ్రెస్ విమర్శ



**న్యూఢిల్లీ :** తక్షణ సమస్యల నుండి ప్రజల దృష్టి మళ్ళించడం కోసమే 'ఎమర్జెన్సీ' అంశాన్ని బిజెపి ప్రభుత్వం తెరమీదకు తీసుకువస్తోందని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. పాకిస్థాన్‌ను, ఉగ్రవాదులను లక్ష్యంగా చేసుకోవాల్సిన సమయంలో మోదీ ప్రభుత్వం కాంగ్రెస్‌పార్టీపై మాత్రమే దాడి చేసేందుకు ఎంతో ఆసక్తి చూపిస్తోందని విమర్శించింది. ఇందిరాగాంధీ ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించి ఈ ఏడాది జూన్ 25వ తేదీ నాటికి 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా పార్లమెంటు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసే విషయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం పరిశీలిస్తోందని విమర్శించింది. ఉగ్రవాదంపై చర్చించేందుకు ఆసక్తిలేని ప్రధానమంత్రి ఎమర్జెన్సీపై చర్చించేదుకు పార్లమెంటు సమావేశం ఏర్పాటు చేసే విషయం పరిశీలిస్తున్నారని కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్స్ విభాగం ఇన్‌ఛార్జి జైరామ్ రమేశ్ విమర్శించారు. దేశంలో గడచిన 11 సంవత్సరాలుగా కంటికి కనిపించని ఎమర్జెన్సీ అమలులో ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న నిజమైన సమస్యలు, తక్షణ సమస్యల నుండి దృష్టి మళ్ళించేందుకు బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు ఇది మరో ప్రామాణిక ఉదాహరణ అని ఎక్స్ వేదికగా ఆయన పోస్టింగ్ పెట్టారు.

జమ్మూ కశ్మీర్ అనంత్‌నాగ్‌జిల్లా పహల్గామ్ సమీపంలో ఏప్రిల్ 22వ తేదీన ఉగ్రవాదులు పర్యాటకులపై హింసాకాండ చేసిన రోజు రాత్రి నుండే ఈ సమస్యపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని, ప్రధానమంత్రి అధ్యక్షతన మాత్రమే ఈ సమావేశం జరగాలని కాంగ్రెస్‌పార్టీ కోరుతూ వస్తోందని, కానీ ఇప్పటికీ ప్రధానమంత్రి మోదీ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరగలేదని జైరామ్ రమేశ్ విమర్శించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జాతి యావత్తూ ఏకాభిప్రాయంతో ఉందన్న విషయాన్ని ఒక తీర్మానం ద్వారా చాటి చెప్పేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని లోక్‌సభ–రాజ్యసభలలో ప్రతిపక్ష నాయకులు రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే ఇద్దరూ ప్రధానమంత్రికి ఒక విజ్ఞప్తి చేస్తూ మే 10వ తేదీన వేరు వేరుగా లేఖలు రాసినప్పటికీ ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఇప్పటివరకూ ప్రధానమంత్రి ఆ విజ్ఞప్తులను సమ్మతించలేదని జైరామ్ రమేశ్ తన పోస్టింగ్‌లో పేర్కొన్నారు.

''దేశంలో ఎమర్జెన్సీ విధించి యాభై సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా జూన్ 25,26 తేదీలలో పార్లమెంటు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలనే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు కనిపిస్తోంది'' అని ఆయన విమర్శించారు. ఐతే కాంగ్రెస్ చేసిన ఈ విమర్శలపై బిజెపి తక్షణం స్పందించలేదు. ''ఇప్పటికీ ఇంకా తప్పించుకు తిరుగుతున్న పహల్గామ్ ఉగ్రవాదుల గురించి సమాధానం చెప్పేందుకు తిరస్కరిస్తున్న వ్యక్తి, మే 10వ తేదీన భారత్–పాకిస్థాన్ కాల్పుల విరమణకు మధ్యవర్తిగా డోనాల్డ్ ట్రంప్‌ను ఎందుకు అనుమతించారు'' అని జైరామ్ రమేశ్ ప్రశ్నించారు. దీనిపై ఇప్పటికీ నరేంద్రమోదీ సమాధానం చెప్పడంలేదని విమర్శించారు. 2020 జూన్ 19న చైనాకు బహిరంగంగా ప్రధానమంత్రి ఎందుకు 'క్లీన్‌చిట్' ఇచ్చారని ప్రశ్నించారు.

అనంతరం పిటిఐ వార్తాసంస్థతో జైరామ్ రమేశ్ మాట్లాడుతూ, ప్రస్తుత సమస్యలు, సవాళ్ళ గురించి ప్రధానమంత్రి మాట్లాడకుండా యాభై సంవత్సరాలక్రితంనాటి ఎమర్జెన్సీ గురించి చర్చించాలని కోరుకుంటున్నారని విమర్శించారు. 1994 ఫిబ్రవరినెలలో పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీరుపై చేసిన తీర్మానాన్ని పునరుద్ఘాటించి, తాజా పరిణామాలను దానికి జోడించేందుకు వీలుగా వెంటనే పార్లమెంటు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భారత్–పాకిస్థాన్ దేశాలు రెండూ ఇప్పుడు అణుశక్తి సామర్థ్యాలు కలిగిన దేశాలుగా రూపుదాల్చాయనీ, ప్రత్యేకించి పాకిస్థాన్–చైనా దేశాలమధ్య మైత్రీ బంధం రోజు రోజుకూ బలపడుతున్న తరుణంలో ఎదురవుతున్న కొత్త సవాళ్ళను చర్చించి భారత్ వైఖరిని పునరుద్ఘాటించేందుకు అనివార్యంగా పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాల్సిందేనని ఆయన అన్నారు. ప్రధానమంత్రి వెంటనే తన మౌనం వదిలి సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌పార్టీని లక్ష్యంగా చేసుకుని దాడి చేయడం మానుకోవాలని కోరారు. భారత్–పాకిస్థాన్ దేశాలమధ్య ఉద్రిక్తతలు తగ్గిపోవడానికి తాను ఎంతో స హాయం చేశానని ట్రంప్ పదే పదే ప్రచారం చేసుకుంటున్నారనీ దీనికి మోదీ సమాధానం చెప్పాలని అన్నారు.

# ఆ కొవిడ్ రోగిని చంపేయండి...

2021లో సహచర డాక్టర్‌ను ఆదేశించిన
లాతూర్ ప్రభుత్వ హాస్పిటల్ సీనియర్ డాక్టర్‌పై 'ఎఫ్ఐఆర్'
సోషల్ మీడియాలో ఆడియో క్లిప్ చక్కర్లు కొట్టడంతో
ఆనాటి ఘటన వెలుగులోకి



**లాతూర్ (మహారాష్ట్ర):** కరోనా మహమ్మారి సమయం(2021)లో ఓ కొవిడ్ 19 మహిళా రోగిని చంపేయాలని తన సహచర ఉద్యోగిని ఆదేశించారన్న ఆరోపణలపై మహారాష్ట్ర లాతూరు జిల్లాలోని ఒక ప్రభుత్వ హాస్పిటల్ సీనియర్ డాక్టర్‌పై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. గురువారం అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు. లాతూర్‌లోని ఉద్గిర్ ప్రభుత్వ హాస్పిటల్‌లో అదనపు జిల్లా సర్జన్‌గా పనిచేస్తున్న డాక్టర్ శశికాంత్ దేశ్‌పాండే, కొవిడ్19 కేర్ సెంటర్‌లో పనిచేస్తున్న డాక్టర్ శశికాంత్ డాంగే మధ్య జరిగిన ఫోన్‌కాల్ సంభాషణకు సంబంధించిన ఆడియో క్లిప్ ఇటీవల సోషల్ మీడియాలో దర్శనమిచ్చింది. ఇప్పుడు ఆ ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో విస్తృత ప్రచారంలో ఉన్నది. కొవిడ్ 2021లో కొవిడ్19 సంక్షోభం గరిష్ఠ స్థాయికి చేరిందని, ఆ సమయంలో హాస్పిటల్స్ కిక్కిరిసి వనరుల కొరతతో సతమతమవుతున్నాయని భావిస్తున్నారు. దయామీ అజీమొద్దీన్ గౌసొద్దీన్ భార్య కౌసర్ ఫాతిమా, ఆ తర్వాత వ్యాధి నుంచి కోలుకున్నది. డాక్టర్ దేశ్‌పాండే తన సంభాషణలో ఇలా చెబుతున్నారని తెలుస్తోంది. 'ఎవరినీ లోపలకు అనుమతించొద్దు. ఆ దయామీ మహిళను చంపేయండి' అని ఆదేశించారు. దానికి డాక్టర్ డాంగే స్పందిస్తూ ఆ మహిళకు ఇప్పటికే ఆక్సీజన్ మద్దతు తగ్గించబడిందని డాక్టర్ డాండేకు చెప్పారు. కాగా కొవిడ్ బారి నుంచి కోలుకున్న బాధిత మహిళ భర్త గౌసుద్దీన్ ఫిర్యాదు ఆధారంగా ఉద్గిర్ నగర పోలీసులు డాక్టర్ దేశ్‌పాండేపై మే 24న కేసు నమోదు చేశారు. మతపరమైన భావాలను రెచ్చగొట్టడానికి, ఇతర నేరాలకు ఉద్దేశించిన ఉద్దేశపూర్వక, హానికర చర్యల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు డాక్టర్ దేశ్‌పాండే మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, ఆయనకు నోటీస్ జారీ చేశారు. ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారని ఇన్‌స్పెక్టర్ దిలీప్‌గాడే 'పిటిఐ'కి చెప్పారు. ఆ ఆడియో క్లిప్ ప్రామాణికతను ధృవీకరిస్తున్నారని ఆయన చెప్పారు. ఇప్పటికే డాక్టర్ డాంగేకు నోటీసులు జారీ చేశామని ఇన్‌స్పెక్టర్ దిలీప్‌గాడే చెప్పారు. 'ఆయన జిల్లాలో లేరు, రేపు వచ్చే అవకాశం ఉన్నది. మేం ఆయన మొబైల్ ఫోన్‌ను సేకరిస్తాం. దీనిపై విచారణ జరుపుతాం' అని చెప్పారు.

# దివాలా చట్టానికి సవరణలు?

**న్యూఢిల్లీ :** ప్రస్తుతం అమలులో ఉన్న దివాలా చట్టం తీరుతెన్నులపై పార్లమెంటరీ స్థాయీ సంఘం చాలా సందేహాలు వ్యక్తం చేసింది. పార్లమెంటరీ కమిటీ వ్యక్తం చేసిన సందేహాలు ప్రముఖంగా అందరి దృష్టినీ ఆకర్షించాయి. ప్రభుత్వ వర్గాలు తెలియజేసిన సమాచారం ప్రకారం, ఈ చట్టంపై ఉన్న సందేహాలు, అస్పష్టత, ఆందోళనలను తొలగించి సమస్య పరిష్కరించడానికి వీలుగా చట్టానికి సవరణలు చేసే విషయం కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఉంది. భూషణ్ పవర్ అండ్ స్టీల్ లిమిటెడ్ (బిపిఎస్ఎల్)కోసం రూపొందించిన జెఎస్‌డబ్ల్యు స్టీల్స్ పరిష్కార ప్రణాళికను ఇటీవల సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయం కూడా స్థాయీ సంఘ సమావేశం చర్చల్లో ప్రధానంగా చోటుచేసుకుంది. బిజెపి ఎంపి భర్తృహరి మహతాబ్ అధ్యక్షతన గల ఆర్థిక వ్యవహారాల స్థాయీసంఘం ఈ విషయంపై చర్చలు జరిపింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వు ఇటీవల దివాళా చట్ట యంత్రాంగం శక్తి సామర్థ్యాలపై చర్చకు దారితీసింది. బిపిఎస్ఎల్ దివాలాపై యథాపూర్వస్థితిని కొనసాగించాలని సుప్రీంకోర్టు గడచిన సోమవారం ఒక ఉత్తర్వు జారీ చేసింది. ఈ కంపెనీని దివాలా తీసినట్లు ప్రకటిస్తే రుణదాతలు, ఉద్యోగులకు తీవ్ర హాని జరుగుతుందని వాదిస్తూ జెఎస్‌డబ్ల్యు స్టీల్ ఒక పిటిషన్‌ను దాఖలు చేసింది. గతనెల కోర్టు ఇచ్చిన ఉత్తర్వుపై దాఖలైన ఈ పిటిషన్‌ను పరిశీలించిన సుప్రీంకోర్టు యథాపూర్వస్థితిని కొనసాగించాలని ఆదేశించింది. అసలు దివాలా చట్టం పనితీరు చట్టం, తద్వారా వస్తున్న తదుపరి సమస్యలపై స్థాయీ సంఘం సభ్యులు గురువారంనాటి సమావేశంలో తీవ్రంగా చర్చించారు. ఈ సమావేశానికి కార్పొరేట్ వ్యవహారాల కార్యదర్శితోపాటు పలు బ్యాంకులకు చెందిన ప్రతినిధులు కూడా హాజరై తమ తమ అభిప్రాయాలను తెలియజేశారు.

# తగ్గిన బంగారం, వెండి ధరలు




**ముంబయి :** భారత బులియన్ మార్కెట్‌లో ధరల పతనం నమోదైంది. బంగారం, వెండి ధరలు తగ్గాయి. బంగారం తులం రూ.400 నుంచి రూ. 440 వరకు తగ్గడం విశేషం. అదే విధంగా వెండి ధర వంద రూపాయల వరకూ తగ్గడం సామాన్యులకు భారీ ఊరటనిచ్చింది. అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం బంగారం ధర మారుతుంటుందనేది తెలిసిందే. డాలర్ ధర, డిమాండ్ సప్లయి, ఆర్థిక పరిస్థితులపైన కూడా బులియన్ మార్కెట్ ఆధారపడి ఉంటుంది. అదే విధంగా పండుగ సీజన్ వంటి చాల కారణాల వల్ల ప్రతిరోజూ బంగారం ధర మారుతుంది. కాగా, ఇప్పుడు బంగారం ధర తగ్గడానికి పలు అంశాలు దోహదపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ తక్కువగా ఉండటమే బంగారం ధరలు తగ్గడానికి ప్రధాన కారణం. అమెరికా, యూరోపియన్ యూనియన్ మధ్య వాణిజ్య చర్చలు తీవ్రతరం కావడంతో పెట్టుబడిదారులు ఇప్పుడు బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా పరిగణించాల్సిన అవసరం లేదని భావిస్తున్నారు, దీని ఫలితంగా కొనుగోళ్లు తగ్గాయి. అంతే కాక ఈ కారణంగా, బంగారం ధర ఔన్సుకు 3,350 డాలర్ల నుండి 3,296.92 డాలర్లకు పడిపోయింది. దీనితో పాటు డాలరుతో రూపాయి విలువలలో హెచ్చుతగ్గులు, యూరోపియన్ యూనియన్‌పై సుంకాలను పెంచడానికి అమెరికా గడువును పొడిగించడం కూడా బంగారానికి ఉన్న దేశీయ డిమాండ్‌ను ప్రభావితం చేశాయి. రాబోయే రోజుల్లో బంగారం ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం 1 గ్రాము 22 క్యారెట్ల ధర రూ.40 తగ్గి రూ.8,895, 24 క్యారెట్లధర రూ.44 పడిపోయి రూ.9,704కు చేరింది. 18క్యారెట్ల ధర రూ.33 దిగొచ్చి రూ.7,278 వద్ద స్థిరపడింది. 10 గ్రాములు 22 క్యారెట్ల ధర రూ.89,350 నుంచి రూ.88,950లకు, అంటే రూ.400 తగ్గింది. 10 గ్రాములు 24 క్యారెట్ల ధర రూ.97,480 నుంచి రూ.97,040కి తగ్గింది. 10గ్రాములు 18క్యారెట్ల ధర రూ.73,110 నుంచి రూ. 330 తగ్గి, రూ.72,780లకు చేరింది. దేశంలోని మెట్రో నగరాల్లో చూస్తే, ఢిల్లీలో 22 క్యారెట్ల ధర రూ.89,100, 24 క్యారెట్లకు రూ.97,190, 18 క్యారెట్లకు రూ.72,900. ముంబయిలో 22 క్యారెట్ల ధర రూ.88,950, 24 క్యారెట్లకు రూ.97,040, 18క్యారెట్లకు రూ.72,780, కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.88,950, 24 క్యారెట్లకు రూ.97,040, 18 క్యారెట్లకు రూ.72,780, చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.88,950, 24 క్యారెట్లకు రూ.97,040, 18క్యారెట్లకు రూ.73,250లుగా ఉంది.

### పెరిగిన కరెన్సీ ముద్రణా వ్యయం

దేశంలో 2024–25 సంవత్సరానికి భద్రతా ముద్రణపై చేసిన వ్యయం దాదాపు 25 శాతం పెరిగి రూ.6,372.8 కోట్లకు చేరుకుంది, ఇది అంతకుముందు సంవత్సరంలో రూ.5,101.4 కోట్లుగా ఉంది. ప్రధానంగా నోట్ల ముద్రణ కోసం ఇండెంట్ పెరుగుదలే ఇందుకు కారణమని గురువారం విడుదల చేసిన వార్షిక నివేదికలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తెలిపింది. అదే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి, చెలామణిలో ఉన్న నోట్ల విలువ 6 శాతం, సంఖ్య 5.6 శాతం చొప్పున పెరిగినట్టు తెలిపింది. ఈ నివేదికను అనుసరించి, 2024–25లో, రూ.500 నోట్ల వాటా 86 శాతంగా నమోదైంది. విలువ పరంగా చూస్తే స్వల్పంగా తగ్గుదల నమోదైంది. పరిమాణం పరంగా, చెలామణిలో ఉన్న మొత్తం నోట్లలో రూ.500 డినామినేషన్‌కు అత్యధికంగా 40.9 శాతం వాటా ఉంది, ఆ తర్వాతి స్థానం రూ.10 డినామినేషన్‌కు దక్కుతుంది. పది రూపాయల నోట్ల చెలామణి 16.4 శాతం. మొత్తం మీద తక్కువ విలువ కలిగిన నోట్లు (రూ. 10, రూ. 20,రూ. 50) మొత్తం చెలామణిలో ఉన్న మొత్తం నోట్లలో 31.7 శాతంగా ఉన్నాయి. 2023 మేలో ప్రారంభమైన రూ. 2000 నోట్ల ఉపసంహరణ ఈ సంవత్సరం కూడా కొనసాగింది. అప్పట్లో చెలామణిలో ఉన్న రూ. 3.56 లక్షల కోట్లలో 98.2 శాతం ఈ ఏడాది మార్చి 31 నాటికి రిజర్వ్ బ్యాంక్‌కు తిరిగి వచ్చాయి. 2024–25లో చెలామణిలో ఉన్న నాణేల విలువ, సంఖ్య లేదా పరిమాణం వరుసగా 9.6 శాతం, 3.6 శాతం పెరిగాయి. చెలామణిలో ఉన్న ఇరూపాయి విలువ 334 శాతం పెరిగింది. చెలామణిలో ఉన్న కరెన్సీలో నోట్లు, సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (సిబిడిసి), నాణేలు ఉన్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఇకపై రూ. 2, రూ. 5, రూ. 2000 డినామినేషన్లను ముద్రించదు. అయి తే, ప్రస్తుతం చలామణిలో ఉన్న నాణేలలో 50 పైసలు, రూపాయి 1, రూ. 2, రూ. 5, రూ. 10, రూ.20 డినామినేషన్లు కొనసాగుతాయి. మొత్తం చెలామణిలో ఉన్న కరెన్సీలో 4.7 శాతం నకిలీ నోట్లు ఉన్నట్టు ఆర్‌బిఐ గుర్తించింది. గత ఏడాదితో పోలిస్తే వివిధ డినామినేషన్లలో నకిలీ నోట్లు పెరిగాయి. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని అత్యంత భద్రతా ప్రమాణాలుగల నోట్ల ముద్రణకు ఆర్‌బిఐ సన్నాహాలు చేస్తున్నది. ఇలా వుంటే, విదేశీ వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి ఆర్‌బిఐ కూడా కొంతకాలంగా బ్యాంకు నోట్ల ఉత్పత్తికి సంబంధించిన స్వదేశీకరణను చురుకుగా కొనసాగిస్తుంది. నిరంతర ప్రయత్నాలతో, నోట్ల ఉత్పత్తికి ఉపయోగించే అన్ని ప్రాథమిక ముడి పదార్థాలు, అంటే, బ్యాంక్ నోట్ పేపర్, అన్నిరకాల సిరాలు (ఆఫ్‌సెట్, నంబరింగ్, ఇంటాగ్లియో మరియు కలర్‌షిఫ్టింగ్ ఇంటాగ్లియో ఇంక్) వంటి అనేక రకాల భద్రతా లక్షణాలను ఇప్పుడు దేశీయ వనరుల నుండి సేకరిసున్నట్టు ఆర్‌బిఐ నివేదిక పేర్కొంది. సైబర్ నేరాలను అరికట్టడానికి వీలుగా కొత్త విధానాలను తీసుకొచ్చే ఆలోచన చేస్తున్నట్టు తెలిపింది. పర్యవేక్షణా అంశాలను ఎప్పటికప్పుడు అధునీకరిస్తామని వివరించింది.

## రూ. 76.25 లక్షల కోట్లకు ఆర్‌బిఐ బ్యాలెన్స్ షీట్



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఆస్తి అప్పుల పట్టిక (బ్యాలెన్స్ షీట్) విలువ 2024–25 ఆర్థిక సంవత్సరంలో 8.2 శాతం పెరిగి, రూ. 76.25 లక్షల కోట్లకు చేరింది. ఇందులో, కేంద్ర ప్రభుత్వం డివిడెంట్ రూపంలో ఇచ్చిన 2.69 లక్షల కోట్ల రూపాయలు కీలక పాత్ర పోషించింది. బంగారం, దేశీయ పెట్టుబడులు, విదేశీ సంస్థాగత పెట్టుబడుల పెరుగుదల వరుసగా 52.09 శాతం, 14.32 శాతం, 1.70 శాతంగా ఉంది. ఆర్‌బిఐ ఆదాయం గత ఆర్థిక సంవత్సరంలో 22.77 శాతం, వ్యయం 7.76 శాతం చొప్పున పెరిగాయి. అంతకు ముందు సంవత్సరంలో మిగులు రూ. 2,10,873.00 కోట్లుకాగా, గత ఆర్థిక సంవత్సరంలో 27.37 శాతం పెరిగి, రూ. 2,68,590.07 కోట్లకు చేరింది. బ్యాలెన్స్ షీట్ 2023–24 ఆర్థిక సంవత్సరంలో రూ. 70,47,703.21 కోట్లుకాగా, 2024–25 ఆర్థిక సంవత్సరంలో రూ. 76,25,421.93 కోట్లకు చేరింది. రుణ బాధ్యత విషయానికి వస్తే నోట్ల జారీకి సంబంధించి 6.03 శాతం, విలువ పునర్విశ్లేషణ కారణంగా 17.32 శాతం, ఇతర రుణాలు 23.31 శాతం చొప్పున పెరిగాయి.

# భారత ఆర్మీలో..మీరే వెలుగుదివిటీలు

గోరఖ్‌పూర్ యూనివర్సిటీ
వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్
పూనమ్ టాండన్ కితాబు
తొలి బ్యాచ్ పూర్తిచేసుకున్న 17మంది
మహిళా కేడెట్లకు అవార్డులు ప్రదానం
ఎన్‌డిఏ 148వ స్నాతకోత్సవ
ప్రదానసభలోసందేశం





**పుణే (మహారాష్ట్ర):** మొట్టమొదటిసారిగా నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డిఏ) నుంచి17మంది మహిళా క్యాడెట్లు పట్టభద్రులవడం భారత సాయుధ బలగాలలో ఒక చారిత్రక క్షణంగా ఆవిష్కృతమైంది. గురువారం ఈ అద్భుత ఘట్టం చోటుచేసుకుంది. అయితే 322మంది పురుష కేడెట్లు సహా ఈ 17మంది మహిళా కేడెట్లతో కలిపి మొత్తం 339మంది ఈ బ్యాచ్‌లో ఉన్నారు. గురువారం మహారాష్ట్రలోని పుణేలో జాతీయ రక్షణ అకాడమీ 148వ స్నాతకోత్సవ ప్రదానత్సోవం (క్రేడిల్ ఆఫ్ లీడర్‌షిప్) కార్యక్రమం ఎన్‌డిఏ కమాండెంట్ వైస్ అడ్మిరల్ గురుచరణ్ సింగ్ అధ్యక్షతన జరిగింది. మహిళా కేడెట్లు తొలి బ్యాచ్‌ను పూర్తి చేసుకున్నారు. ఢిల్లీకి చెందిన జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (జెఎన్‌యు) నుంచి మహిళా కేడెట్లు సహా మొత్తం 339మంది క్యాడెట్లను భారత సాయుధ బలగాలలోకి ఎంపిక చేశారు. 'ఎన్‌డిఏ నుంచి మహిళా కేడెట్లుగా మీరు సాధించిన విజయం మీ ఒక్కరిదే కాదు, దేశ వ్యాప్తంగా మీవైపే దృష్టి సారించిన భారతీయ యువమహిళలు అందరికీ ఈ ఘనత దక్కుతుంది, మార్పు, ధైర్యం, సామర్థ్యాలకు మహిళా సైనికులే వెలుగు దివిటీలని దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గోరఖ్‌పూర్ యూనివర్సిటీ వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ పూనమ్ టాండన్ ప్రస్తుతించారు. 'భారతదేశానికి నేషనల్ డిఫెన్స్ అకాడమీ తీర్చిదిద్దిన కేడెట్లు 40,000మంది ఆఫీసర్లుగా భారత ఆర్మీని ప్రకాశింపజేస్తున్నారని నేను దశాబ్దకాలంగా తెలియజేస్తూ వస్తున్నాను. వారంతా యుద్ధం, శాంతి సమయంలోనూ ఒక విశిష్టమార్గాన్ని నిర్మించారు. చట్టం, సేవ సంబంధిత సాంప్రదాయాలను అత్యున్నత స్థాయిలో నిలిపి ధైర్యసాహసాలలో సువర్ణాక్షరాలతో పేజీలు లిఖించారు. 148వ కోర్సుకు చెందిన క్యాడెల్లకు డిగ్రీల ప్రదానం, అర్హులలైన వ్యక్తులకు అవార్డులు, గౌరవపురస్కారాలు అందజేసే అవకాశం నాకు దక్కడం గర్వంగా ఉందన్నా రు. ప్రతీ ఒక్క కేడెట్ ప్రాముఖ్యత కలిగిన మైలురాళ్లను అధిగమించాలని నేను వారికి అభినందనలు తెలియజేస్తున్నాను' అని ప్రొఫెసర్ పూనమ్ టాం డన్ అన్నారు. ఎన్‌డిఏ నుంచి ఎంపికైన డిగ్రీలు ప్రదానం చేయబడిన 339మందిలో 84 మంది కేడెట్లకు బిఎస్‌సి డిగ్రీ ప్రదానం చేశారు. 85మందికి కంప్యూటర్ సైన్స్ డిగ్రీ, 59మందికి బిఏ డిగ్రీ, 111మందికి బిటెక్ డిగ్రీ ప్రదానం చేశారు. కాగా సైన్స్ స్ట్రీమ్‌లో కేడెట్ లక్కీ కుమార్ మొదటి స్థానంలో నిలిచారు. కంప్యూటర్ సైన్స్ స్ట్రీమ్‌లో బెటాలియన్ కేడెట్ కెప్టెన్ ప్రిన్స్ కుమార్ సింగ్ కుష్వాహ్ టాప్‌లో నిలిచారు. 17 మంది మహిళా కేడెట్స్‌లో ఒకరైన డివిజన్ కేడెట్ కెప్టెన్ శ్రీతి దక్షు ఆర్ట్స్ స్ట్రీమ్‌లో మొదటిస్థానంలో నిలిచారు. బిటెక్ స్ట్రీమ్‌లో అకాడమీ కేడెట్ కెప్టెన్ ఉదయ్‌వీర్ సింగ్ నెగి టాపర్ స్థానంలో ఉన్నారు. మే 30న ఎన్‌డిఏ వద్ద 148వ పాసింగ్ ఔట్ పరేడ్ (పిఓపి) జరుగనుంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 2021లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్‌సి) నేషనల్ డిఫెన్స్ అకాడమీకి మహిళలు కూడా దరఖాస్తు చేసుకోవడాన్ని అనుమతించింది.

## బుదరమయమైన చోట సిసిరోడ్లు : రామచంద్రయ్య



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో బురద మయం అయిన చోట్ల ముందుగా సిసి రోడ్లను నిర్మించాలని సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం రాబోతున్న నేపథ్యంలో ముందుగా వర్షం వచ్చినప్పుడు నీరు చేరి బురద మయం అయ్యే చోటు నుండి ముందుకుగా సిసి రోడ్లను నిర్మించాలని, బురద మయం ఉన్న చోట కాకుండా ఎటువంటి ఇబ్బందులు లేని ప్రాంతాలలో సిసి రోడ్లను నిర్మిస్తున్నారని ఇలా చేయడంతో వర్షాలు అధికంగా కురిస్తే చెరువును తలపిస్తున్నాయని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు స్పందించి ముందస్తుగా బురద లోతట్టు ప్రాంతాలలో సిసి రోడ్లను నిర్మించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## సిపిఐ బలోపేతానికి కృషి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** సిపిఐ బలోపేతానికి నూతన కార్యవర్గ సభ్యులు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు. గురువారం సిపిఐ హుజూర్‌నగర్ మండల నూతన కమిటిని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు ఆధ్వర్యంలో మండల కమిటి సమావేశం జరగగా, మండల కార్యదర్శిగా కందుల వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శిగా ధన్‌రాజ్ రెడ్డిలతో పాటు కార్యవర్గ సభ్యులుగా సిహెచ్ కనకయ్య, శ్యామ్‌సన్, మనోజ్,ఆనంద్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యల్లావుల రాములు మాట్లాడుతూ ప్రతికార్యకర్త పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,జిల్లా కార్యవర్గ సభ్యులు మండవ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## మంగాపురంలో రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/వేములపల్లి:** మండలంలోని సల్కునూరు గ్రామం నుండి మంగాపురం వరకు రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మంగాపురం సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి జిల్లాల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన గ్రామ శాఖ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ అని ఈ పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేసిందన్నారు. మండల కార్యదర్శి జిల్లా యాదగిరి మాట్లాడుతూ జూన్7న జరిగే మండల మహాసభకు మండలంలోని కమ్యూనిస్టు పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు మద్దిరాల రంగారెడ్డి గ్రామ శాఖ రైతు సంఘం కార్యదర్శి మద్దిరాల వెంకటరెడ్డి, మాతంగి సత్యం, మున్నయ్య, యాదయ్య, రంగయ్య, వెంకన్న, స్వామి ,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## చారుమతి చైల్డ్ కేర్ బెడ్స్ బహుకరణ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పానగల్ లో ఉన్నటువంటి చారుమతి చైల్డ్ కేర్ ఆశ్రమంలో ఉన్నటువంటి అనాథ పిల్లలకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నీలగిరి బ్రాంచ్ తరపున దాదాపు 15 బెడ్స్ దానం చేశారు. చారుమతి చైల్డ్ కేర్ లో ఉన్నటువంటి పిల్లలకు గత 20 సంవత్సరాలు నుంచి కూడా వారి చదువుల నిమిత్తమై నిత్యావసర వస్తువులు, పుస్తకాలు, ఆరోగ్య నిమిత్తం మెడికల్‌క్యాంపులు చేయటం వారికి కావలసిన మందులు,భవననిర్మాణానికి సంబంధించిన మెటీరియల్ విషయం లో కూడా కొంత తమ వంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. ఐఎంఏ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్‌హెచ్ పుల్లారావు,సీనియర్ ఐఎంఏ డాక్టర్ ఏ.వి. శ్రీనివాసరావు, నీలగిరి బ్రాంచ్ ప్రెసిడెంట్ డాక్టర్ దామర యాదయ్య,నరేష్,శ్రీలత, చారిమతి సిబ్బంది పాల్గొన్నారు.


## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



**ప్రజాపక్షం /నందికొండ:** జూన్ నెల కంటే ముందుగానే వర్షాలు పడి వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో గురువారం నందికొండ మున్సిపాలిటీ లోని స్థానిక పైలాన్ కాలనీలో ఫర్టిలైజర్, పెస్టిసైడ్ షాపులను ఎస్సై సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీ చేశారు.నకిలీ మందులు, విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని అయన హెచ్చరించారు . విత్తనాలు కానీ మందులు కానీ ఎంఆర్‌పీ ధరకన్నా ఎక్కువకు అమ్మరాదని, బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. నకిలీ మందులు, విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులులూజుగా ఉన్న విత్తనాలు కొనుగోలు చేయొద్దని, అధికృత డీలర్ వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలనీ, రసీదులు తీసుకోని భద్రపరచు కోవాలని రైతులకు సూచించారు.ప్రభుత్వ అనుమతి లేని బీటీ3 నకిలీ పత్తి విత్తనాలు వంటివి అమ్మడం, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మ డం చట్టరీత్యా నేరమన్నారు. అలాంటి వారిపై 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, పీడీ యాక్ట్ నమోదుతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సిపిఐ మండల కార్యదర్శిగా బత్తినేని హనుమంతరావు

### సహాయ కార్యదర్శిగా రాజేశ్వరరావు ఎన్నిక



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణంలో స్థానిక సిపిఐ కార్యాలయంలో పోతురాజు సత్యనారాయణ అధ్యక్షతన గురువారం నాల్గవ సిపిఐ మండల మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శిగా బత్తినేని హనుమంతరావును, సహాయ కార్యదర్శిగా రాజేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ నాయకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కోదాడ మండలంలో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి నాయకులు పూర్తి సహాయ సహకారాలతో బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. వీరితో పాటు ఏడుగురు సభ్యులు బొల్లు ప్రసాద్, మాతంగి ప్రసాదు, కొండా కోటేశ్వరరావు, కంబాల స్వామి, పస్తం సుందరయ్య, గోసు నగేష్, హైమావతి అహ్వాన కమిటి సభ్యులుగా గొట్టెముక్కల కొటి నారాయణ, పోతురాజు సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఉపాధ్యాయులకు తరగతుల శిక్షణ

**ప్రజాపక్షం/ఉండవెల్లి :** ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నైపుణ్యతను పెంపొందించేందుకే ఉపాధ్యాయులకు ఆయా సబ్జెక్టులపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కోర్సు డైరెక్టర్ శివప్రసాద్ తెలిపారు. గురువారం అల్లంపూర్ చౌరస్తాలోని విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణలో ఉండవెల్లి అల్లంపూరు , మానవపాడు, ఇటిక్యాల, ఉండవెల్లి, అల్లంపూరు, మానవపాడు, ఇటిక్యాల , రాజోలి, వడ్డేపల్లి, మండలాల్లోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఆయా సబ్జెక్టులపై రోజువారిగా కోర్సు డైరెక్టర్ ఆధ్వర్యంలో తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ అబ్జర్వర్ శ్రీ విజయభాస్కర్, విజిట్ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఆయా పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు జిహెచ్‌ఎం హేమలతమ్మ, బయసన్స్ ఎక్స్పరిమెంట్ దిష్టిగ్ రిసోర్సు పర్సన్ రవిశంకర్, ఉన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకే ఇందిరమ్మ ఇండ్లు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



**ప్రజాపక్షం/చండూరు:** ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి లబ్ధిదారులకు సూచించారు. చండూరు మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన ఉడుతలపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనల మేరకే ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను చేపట్టాలని లబ్ధిదారులకు సూచించారు. ప్రభుత్వం ఉడుతలపల్లి లో ఇండ్లు లేని 65 నిరుపేద కుటుంబాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. వాటిలో 18 మంది మాత్రమే ఇంటి నిర్మాణాలను ప్రారంభించాలని అందు లో 12 ఇండ్లు బెస్మెంట్ లేవల్ వరకు పూర్తి చేశారన్నారు. ఇప్పటి వరకు ఇంటి నిర్మాణాన్ని చేపట్టని వారందరూ వెంటనే పనులు ప్రారంభించే విధంగా చూడాలని అధికారులు సూచించారు. బేస్మెంట్ లేవల్ లో ఒక లక్ష , లెంటల్ లేవల్‌లో లక్ష , స్లాబ్ దశలో 2లక్షలు ,ఇంటి నిర్మాణం పూర్తయ్యాక లక్ష రూపాయలతో మొత్తం 5లక్షలు రూపాయలు లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా గృహనిర్మాణ అధికారి ,చండూరు ఆర్డీఓ రమణారెడ్డి ,ఎంపిడిఓ బండారు యాదగిరి , డిప్యూటీ తహసీల్దార్ నిర్మల , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొరిమి ఓంకారం , చండూరు ఏఎంసి డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు పాల్గొన్నారు.

### భవిత కేంద్రం నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**ప్రజాపక్షం/నాంపల్లి:** ప్రాథమిక పాఠశాలలో నిర్మిస్తున్న భవిత కేంద్రం నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.గురువారం ఆమె మండల కేంద్రంలో భవిత కేంద్రంలో చేపట్టిన నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వ ఆదేశాల మేరకు భవిత కేంద్రాలలో కల్పించాల్సిన మౌలిక వసతులు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. ముఖ్యంగా ర్యాంపు, టాయిలెట్స్, ఆక్టివిటీ రూము, ఇతర అన్ని సౌకర్యాలు భవిత కేంద్రంలో ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎంఈఓ తో పాటు, ఇంజనీరింగ్ అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి వహించి పూర్తిచేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, ఇన్చార్జ్ ఆర్డిఓ రమణారెడ్డి ఉన్నారు.

# గంజాయి మొక్కలు సాగుచేస్తున్న వ్యక్తులు అరెస్ట్

### రూ.3 లక్షల విలువగల 30 గంజాయి మొక్కలు
### ఒక ద్విచక్ర వాహనం..నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం
### వివరాలు వెల్లడించిన ఎఎస్‌పి మౌనిక



**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** వ్యవసాయ భూమిని లీజుకు తీసుకొని గంజాయి మొక్కలు సాకు చేస్తున్న వారితో పాటు దీనికి సంబంధించిన వ్యక్తులను గురువారం గుడిపల్లి పోలీసులు అరెస్టు చేశారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను గుడిపల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎఎస్‌పి మౌనిక వెల్లడించారు.దుగ్యాల శివారులో ఉన్న నాగిళ్ల పాంద్రయ్య వ్యవసాయ భూమిని కొండమల్లేపల్లికి చెందిన పండ్ల వ్యాపారి అయినా డేర గుంల సింగరావు తోపాటు మండలంలోని పిల్లిగుండ్ల తండాకు చెందిన ఇస్లావత్ చంద్రులు లీజుకు తీసుకొని జీవిస్తున్నారు.సింగరావుకు పండ్ల వ్యాపారం చేస్తున్నప్పుడు పరిచయమైన నాంపల్లి మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన కొత్తగోల్ల శ్రీను కొన్ని గంజాయి విత్తనాలు ఇచ్చి వాటిని పెంచినట్లయితే నీకు డబ్బు ఇస్తానని చెప్పాడు.దాంతో సింగరావు చంద్రుకు తెలియజేశాడు.ఇద్దరు కలిసి లీజుకు తీసుకున్న తోట లో విత్తనాలు నాటి మొక్కలు రాగా అట్టి మూడు మొక్కలను సింగారావు శీనుకు ఇచ్చాడు.దానికి శ్రీను సింగారవుకు 5000 ఇవ్వగా సింగారావు 3000 చంద్రు 2000 తీసుకున్నారు.శ్రీను అట్టి గంజాయి మొక్కలు తీసుకొని నాంపల్లి మండలంలోని రేవెల్లి గ్రామానికి చెందిన వంగూరు శివకు చూపించగా ఇద్దరు కలిసి తన దగ్గరకు వచ్చే వ్యక్తులకు అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు.సుమారు 30 వరకు గంజాయి మొక్కలు పెరగగా నమ్మదగిన సమాచారం మేరకు రైడ్ చేసి అట్టి మొక్కలు నేరస్తులు పాటుపడి చేసినారు.ఇట్టి గజాల మొక్కలను స్వాధీనపరచుకొని నేరస్తులను పట్టుకోవడంలో ఏఎస్పీ మౌనిక పర్యవేక్షణలో కొండపల్లి ఇన్చార్జి సిఐ డి.రాజు ఆధ్వర్యంలో గుడిపల్లి ఎస్ఐ డి.నరసింహులు,కొండమల్లేపల్లి ఎస్ఐ ఏ.రమేష్ తో పాటు సిబ్బంది గురువరెడ్డి,ఏడుకొండలు,రామకృష్ణ,శివ,రవి,యాదగిరి,లింగయ్య ,ఆనందలను నల్లగొండ ఎస్‌పి శరత్ చంద్ర పవార్ అభినందించారు.

## పకడ్బందీగా పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందిగా నిర్వహించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ గురువారం తెలిపారు. పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు జూన్ 3 నుండి 13వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 9:30 గంటల నుండి మద్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. సూర్యాపేటలోని బాలికల జిల్లా పరిషత్ పాఠశాలలో 220 మంది విద్యార్థులు, కోదాడలోని బాలుర ఉన్నత పాఠశాలలో 220 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. జూన్ 3వ తేదీన మొదటి లాంగ్వేజ్ (తెలుగు), జూన్ 4న రెండవ లాంగ్వేజ్ (హిందీ), జూన్ 5న థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లీష్), జూన్ 6న గణిత, జూన్ 9న ఫిజికల్ సైన్స్, జూన్ 10న బయోలాజీకల్ సైన్స్, జూన్ 11న సోషల్ స్టడీస్, జూన్ 12న ఓఎస్‌ఎస్‌సి మొయిన్ లాంగ్వేజ్1, (సంస్కృతం అండ్ అరబిక్), జూన్ 13న ఓఎస్‌ఎస్‌సి మొయిన్ లాంగ్వేజ్ 2 (సంస్కృతం అండ్ అరబిక్)ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తహసిల్దార్లు పరీక్ష జరిగే ప్రాంతాలలో బియన్‌ఎస్ సెక్షన్ 163 విధించాలని, పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాలకు దగ్గరలో ఉన్న జీరాక్స్ సెంటర్లను మూసివేయించాలన్నారు. పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పులు దొర్లకుండా నిర్వహించాలని, మాల్ ప్రాక్టిస్ లాంటి సంఘటనలకు అవకాశం లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు మంచిగా చదువుకుని పరీక్షలకు హాజరై ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.

## రూ.50కోట్లతో దేవరకొండ పట్టణంలో ఇంటర్నల్ రోడ్ల నిర్మాణం

### ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి కోసం మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం రోడ్లను తొలగించడంతో పట్టణంలో ఇంటర్నల్ రోడ్ల పరిస్థితి దయనీయంగా మారిందని ఈ నేపథ్యంలో దేవరకొండ పట్టణంలో ఇంటర్నల్ రోడ్ల నిర్మాణానికి రూ. 50కోట్లతో రోడ్ల నిర్మాణం, డ్రైనేజి నిర్మాణం గతంలో మిగిలిపోయిన ఎస్టిపిలు పైప్ లైన్లు కాలనీలో రోడ్లను పూర్తి చేస్తామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం ఎంఎల్‌ఏ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రస్తుతం ప్రజలకు అత్యవసరమైన రోడ్లను మందువరుసలో పూర్తి చేసి ప్రధాన అనంతరం కాలనీ రోడ్లను డ్రైనేజి, పైప్‌లైన్, మిగిలిపోయిన ఎస్టిపిలను సైతం రెండు మూడు మాసాల్లో పూర్తిచేస్తామని ఎంఎల్‌ఏ తెలిపారు. దేవరకొండ పట్టణంలో రాబోయే 30 సంవత్సాలు ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బంది కష్టాలు రాకుండా ప్రత్యేక కార్యచరణతో ప్రజలకు నీటి సమస్యలేని విధంగా పనులుచేపట్టనున్నట్లు తెలిపారు. డిండి మండలంలో ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు రాకుండా అండర్ గ్రౌండ్ ట్యాంకులు నిర్మాణం చేపట్టి నీటిని అందిస్తామని అన్నారు. దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా అప్‌డేట్ చేసేందుకు సంబంధిత కమిషనర్ సందీప్ సుల్తానియా ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారని తెలిపారు.



## ప్రజలపక్షాన కమ్యూనిస్టుపార్టీ పోరాటం

**ప్రజాపక్షం/చివ్వేంల:** ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేసేది సిపిఐ పార్టీనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బూర వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము అన్నారు. గురువారం కాసింపేట గ్రామంలో పదవ మహాసభ పొదిల లింగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు అంతయ్య ఆవిష్కరించారు. ఈసందర్భంగా అనంతరం జరిగిన మహాసభలో వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజా సంఘాలను నిర్మించి పార్టీని బలోపేతం చేసి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం వారి మద్యన ఉండి పోరాటాలు చేసి, వారికి అండదండలు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వాలు ఇచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, నియోజక వర్గ ఎఐటియుసి ప్రాంతీయ అధ్యక్షులు దంతాల రాంబాబు, గీతపనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు రేగటి లింగయ్య, కాసింపేట గ్రామశాఖ కార్యదర్శి ఖమ్మంపాటి రామలింగం, మహిళ సమాఖ్య అధ్యక్షురాలు పొదిల వెంకటమ్మ, దేశగాని హేమలత, ఐతరాజు లింగయ్య, దుర్గయ్య, లక్ష్మి, 30 మంది ప్రతినిధులు పాల్గొనారు. అనంతరం నూతన కమిటిని 11 మందితో ఎన్నుకోవడం జరిగింది. గ్రామశాఖ ప్రధాన కార్యదర్శిగా ఖమ్మంపాటి రామలింగంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# మిర్యాలగూడలో కార్డన్ సెర్చ్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాశ్‌నగర్ కాలనీలో గురువారం తెల్లవారుజామున జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఆదేశాల మేరకు డీఎస్పీ రాజశేఖర్‌రాజు ఆధ్వర్యంలో ఐదుగురు సీఐలు, 20 మంది ఎస్ఐలు, 280 మంది పోలీసు సిబ్బంది, ఒక నార్కోటిక్ డాగ్‌తో సోదాలు చేశారు. సరైన పత్రాలు లేని 98 బైక్‌లు, 16 ఆటోలు, 3కార్లు, ఒక ఇసుక ట్రాక్టర్, 220 లీటర్ల మద్యం సీజ్ చేశారు. ముగ్గురు రౌడీ షీటర్స్, ఇద్దరు అనుమానితుల్ని అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా అసాంఘీక కార్యకలాపాల కట్టడి కోసం పట్టణంలో కార్డన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. కాలనీల్లో, ఇంటి ప్రదేశాల్లో అనుమానితంగా ఎవరైనా కనపడితే వెంటనే స్తానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలని అన్నారు. కొత్తగా ఇండ్లకు కిరాయిలకు వచ్చే వారి పూర్తి వివరాలు తెలుసుకున్నాక అద్దెలకు ఇవ్వాలన్నారు. నేర రహిత పట్టణంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజలకు రక్షణ కల్పించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం పనిచేస్తుందన్నారు. కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్నా తెలియచేయాలన్నారు. ముఖ్యంగా నేర నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు ఎంతో ముఖ్యమని వాటిని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. జిల్లాలో గంజాయి తదితర మాదకద్రవ్యాలను నిలువరించడం కోసం కృషి చేస్తున్నామన్నారు. అనుమాని వ్యక్తులకు గాంజా టెస్టు నిర్వహించగా ఒక్కరికి కూడా పాజిటీవ్ రాకపోవడం సంతోషకరమన్నారు. ఎక్కడైనా గంజాయి సేవిస్తున్నట్లు, విక్రయిస్తున్నట్లు, రవాణా చేస్తున్నట్లు తెలిస్తే డయల్ 100 లేదా పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. జిల్లాలో అసాంఘీక కార్యక్రమాలు జరగకుండా నేర నియంత్రణకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ రాజశేఖర్‌రాజు, సీఐలు సోమనర్సయ్య, పీఎండీ.ప్రసాద్, మోతీరాం, జనార్ధన్‌గౌడ్, శ్రీనునాయక్, కరుణాకర్, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

### రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి పిలుపు



**ప్రజాపక్షం/యాదాద్రి:** బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను నమోదు చేయించడం కోసం జూన్ 6వ తేదీ నుండి జరిపే ప్రొ.జయశంకర్ బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి సంబంధిత అధికారులను కోరారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమంలో బాగంగా సంబంధిత శాఖల అధికారులకు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి చేపట్టిన విభిన్న కార్యక్రమాల వల్ల ఈ సంవత్సరం 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించిన విషయం తల్లిదండ్రులకు తెలియజేయాలని కోరారు. ఫలితాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న డిజిటల్ విద్యా బోధన, సుశిక్షితులైన ఉపాధ్యాయులు, మధ్యాహ్న సన్న బియ్యం భోజన పథకం మరియు కల్పిస్తున్న వసతులను సమాజానికి వివరించే ప్రయత్నం చేయాలని అన్నారు. జూన్6 న జరిగే గ్రామ సభను ప్రతి ఆవాస ప్రాంతంలోని వారందరికీ సమాచారం అందించి భాగస్వాములను చేయాలని కోరారు. బడి బాటలో భాగంగా నిర్వహించే అన్ని రోజు వారీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు. జూన్ 7 నుండి 10 వరకు: ఇంటింటి ప్రచారం, అంగన్వాడీ కేంద్రాల సందర్శన, బడి బయటి పిల్లల గుర్తింపు,ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు, నమోదు పత్రాల పంపిణీ. జూన్ 11 పాఠశాలకు సంబంధించిన అన్ని వర్గాలతో సమావేశం నిర్వహించి చర్చించడం. జూన్ 12 స్వాగత దినోత్సవం, అమ్మ ఆదర్శ పాఠశాల దినోత్సవం, తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం జూన్13 సామూహిక అక్షరాభ్యాసం, బాల సభ నిర్వహణ జూన్16 ఎఫ్‌ఎల్‌ఎన్ రోజు, అభ్యసనాభివృద్ధి కార్యక్రమం జూన్17: ప్రత్యేక అవసరాల పిల్లల దినోత్సవం, బాలికా విద్యా దినోత్సవం,జూన్18: వన మహోత్సవం ,డిజిటల్ విద్యా బోధన దినోత్సవం ,జూన్19:ఆట పాటల దినోత్సవం పై కార్యక్రమాలను జిల్లా నుండి గ్రామ స్థాయి వరకు ఉన్న అధికారులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ ఓ.శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, వైద్యశాఖ అధికారి ఎం.మనోహర్, సంక్షేమ అధికారులు నరసింహారావు, యాదయ్య, వసంత కుమారి, సీఎంఓ పెసరు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నూతన శాస్త్రీయ పద్ధతులను అలవరుచుకోవాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రైతులు వ్యవసాయరంగంలో నూతన శాస్త్రీయ పద్దతులు అలవరుచుకోని అధిక దిగుబడులు సాధించాలని పలువురు శాస్త్రవేత్తలు అన్నారు. వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని యాద్గార్‌పల్లి, కొత్తపేట గ్రామాల్లో రైతుల వద్దకే వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం, గడ్డిపల్లి సస్యరక్షణ శాస్త్రవేత్త డి.ఆదర్శ్‌తోపాటు పలువురు శాస్త్రవేత్తలు పాల్గొని మాట్లాడుతూ వానాకాలం సీజన్‌లో అధిక దిగుబడినిచ్చే విత్తన రకాలను ఎంచకోవాలని, ఎరువుల యాజమాన్య పద్దతులు, నూతన సాంకేతి పరిజ్ఞానం, యాంత్రీకరణ, భూసార పరీక్షలు, డ్రోన్ వినియోగం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. నేరుగా విత్తే పద్దతిని రైతులు అలవరుచుకోవాలని ఒకే పంటను కాకుండా పంట మార్పిడి విధానాన్ని అలవరుచుకోవాలని అన్నారు. అదేవిధంగా పండ్ల మొక్కలు, కూరగాయాలు, పట్టు పరిశ్రమ, పెరిటికోళ్లు, పశువుల, చేపల పెంపకం వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో టి.మాధురి, రామకృష్ణ, రామకృష్ణ, నిర్మల, యామిని, రమేష్, హిమబిందు, సైదులు, నాయకులు గాయం ఉపేందర్‌రెడ్డి, వెంకటయ్య, మహబూబ్‌అలీ, ఎల్లయ్య, రంగయ్య, పవన్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు ఒక వరం

వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు


**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** సిఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు ఒక వరమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రథమ లక్ష్యమన్నారు. గురువారం హన్మకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హసన్‌పర్తి ప్రాంతానికి చెందిన జీర సదానందంకు సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా వచ్చిన రూ.1,36లక్షల చెక్కును లబ్ధిదారునికి అందచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సిఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ సిఎం సహాయనిధి బిల్లులను సకాలంలో చెల్లిస్తున్నట్లుగా ఎమ్మె ల్యే నాగరాజు తెలిపారు. టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్‌రావు, ఆత్మకూరు ఎఎంసి వైస్ చైర్మన్ తంగెళ్లపల్లి తిరుపతి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు అనిమిరెడ్డి కృష్ణారెడ్డితో పాటు పాల్గొన్నారు.

## ఉద్యోగులు, జర్నలిస్టులకు క్రీడా పోటీలు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాస్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగులకు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ఈనెల 31 నుంచి జూన్ 1వ తేదీ వరకు క్రీడా పోటీలను ధర్మకంచలోని మినీ స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడల అధికారి బి వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలకు తగ్ ఆఫ్ వార్, లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్, షా పుట్, పురుషులకు తగ్ ఆఫ్ వార్, బ్యాడ్మింటన్ (డబుల్స్), క్రికెట్, షాట్‌పుట్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని వీటిలో పాల్గొనే వారు ఈనెల 30వ తేదీ సాయంత్రం 5గంటలలోపు జిల్లా యువజన క్రీడల కార్యాలయంలో పేర్లను నమోదుచేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 91825 52593 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## పెరిగిన ధాన్యం కొనుగోళ్లు

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి** :యాసంగి ధాన్యం కొనుగోలు ఇప్పటి వరకు 66, 030 మెట్రిక్ టన్నులు రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలుపై గురువారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో 10,833 మంది రైతుల నుండి ఇప్పటి వరకు 66,030 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. కొనుగోలు విలువ 153.19 కోట్లు కాగా ఇప్పటి వరకు 79.30 కోట్లు రైతులకు చెల్లించామన్నారు. గత సంవత్సరం ఇదే సీజన్‌లో 39,675 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, గత సంవత్సరం సీజన్ కంటే ఈ సంవత్సరం సీజన్‌లో 26355 మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా కొనుగోలు జరిగిందని తెలిపారు. ఈ సీజన్‌లో ధాన్యంకొనుగోలుగణనీయంగాపెరిగినట్లుఆయన స్పష్టం చేశారు.

## రవీందర్ మరణం టిటియు సంఘానికి తీరనిలోటు

టిటియు రాష్ట్ర అధ్యక్షుడు మణిపాల్ రెడ్డి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** రవీందర్ మరణం తెలంగాణ టీచర్ యూనియన్‌కు తీరని లోటని తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మణిపాల్‌రెడ్డి అన్నారు. ములుగు జిల్లా తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోరగట్ల రవీందర్ ఇటీవల గుండెపోటుతో మరణించగా, దశదినకమ్మ సందర్భంగా టిటియూ ఆధ్వర్యంలో గురువారం సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సభ స్వాగతం ఉపన్యాసకులుగా కలం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సదానందం పాల్గొనగా, సభాధ్యక్షులుగా టిటియూ ములుగు జిల్లా అధ్యక్షులు సర్వర్ ఆహ్మద్ వ్యవహరించారు. ముఖ్య అతిథిగా టిటియు రాష్ట్ర అధ్యక్షులు మణిపాల్ రెడ్డి హాజరై రవీందర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్నాయిగూడెం మండలానికి చెందిన రవీందర్ చింత గూడెం ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అతను విద్యార్థుల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, గ్రామీణ ప్రాంతంలో ఆదివాసుల హక్కుల కోసం పోరాటం చేశారన్నారు. నిరుపేద పిల్లల చదువుల కోసం సాయంతో పాటు సామాజిక కార్యక్రమాలలో విద్యార్థులను తీర్చిదిద్దడంతో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆయన శ్రమించారన్నారు. ఆయన కుటుంబానికి తెలంగాణ టీచర్స్ యూనియన్ ఎప్పటికి అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ఆదివాసులు, నాయకులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌డబ్ల్యూటియూ జాతీయ కన్వీనర్ పొదెం కృష్ణ ప్రసాద్, పొలం ఆదర్శన్ రెడ్డి, గొంది బిక్షపతి, నరసింహాస్వామి, కోటయ్య, కృష్ణమూర్తి, రమేష్, పళ్ళ బుచ్చయ్య, పొదెం బాబు, ఆలం ప్రభాకర్, సురేందర్, రాంబాబు, అమిరిశెట్టి సారంగపాణి, ఆర్ఎన్ స్వామి, సదానందం, రామారావు, రాజమౌళి, పర్వతాల బిక్షపతి, వీరభద్రం, రౌతు రాజు, రాజేంద్రచారి, రాజశేఖర్, వాంకుడోత్ రాంబాబు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## నమిలిగొండను అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతా :ఎమ్మెల్యే కడియం

**ప్రజాపక్షం/స్టేషన్ ఘన్‌పూర్:** నమిలిగొండ గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా ఉంచుతానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం స్టేషన్ ఘన్‌పూర్ మండలం నమిలిగొండ గ్రామంలో నిర్వహిస్తున్న పెద్దమ్మ తల్లి బోనాల పండుగకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పెద్దమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, నమిలిగొండ గ్రామస్థులు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండే విధంగా చూడాలని ప్రార్థించారు. చక్కటి ప్రదేశంలో పెద్దమ్మ తల్లి ఆలయాన్ని నిర్మించడం సంతోషదాయకమన్నారు. ఈ ఆలయానికి చుట్టూ ప్రహరీ గోడ, సీసీ రోడ్డు, విద్యుత్ సౌకర్యం ఉన్నాయి కాని ఇందులో చక్కటి చెట్లను పెంచితే మంచి వాతావరణం ఏర్పడుతుందన్నారు. నమిలిగొండ గ్రామానికి నా వంతుగా తప్పకుండా సహాయ సహకారాలు ఉంటాయని, గతంలో ఈ గ్రామాన్ని అభివృద్ధి పర్చడంలో నా వంతు సహకారం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రజాక్ యాదవ్, అధ్యక్షుడు కోల రాజయ్య, నీల రాజయ్య, శ్రీనివాస్, కుమార్, సమ్మయ్య, వెంకటయ్య, సోమనర్సు, సోమయ్య, కోల రాజు, పులి మల్లమ్మ, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, వార్డుసభ్యులు, ముదిరాజ్ కమిటీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు,స్థానిక నాయకులు,కార్యకర్తలు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ స్మశానవాటికలో విద్యుత్ సౌకర్యం

మున్సిపల్ డిఇకి సిపిఐ వినతి



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లందు రోడ్డులో 17,18వార్డుల్లో ఉన్న స్మశానవాటికలో కరెంట్ పోల్స్ వేసి విద్యుత్ సౌకర్యం కల్పించాలని సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్, శాఖ కార్యదర్శి మంద శ్రీను గురువారం మున్సిపల్ డిఇకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు హిందూ ఆర్యవైశ్య స్మశాన వాటికలో ఇంతవరకూ కరెంట్ పోల్స్ వేయకపోవడం వల్ల రాత్రిపూట ఎవరైనా చనిపోతే దహనకార్యక్రమాలు చేయాలంటే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే బోరింగ్ కూడా మరమత్తు చేయాల్సిన అవసరం ఉందని తక్షణమే మరమత్తు చేయించాలని వారు డిమాండ్ చేశారు. అసంపూర్తిగా వదిలేసిన స్నానాల గదులను పునర్నిర్మించాలన్నారు. స్మశాన వాటికల దారి దగ్గర సూచిక బోర్డును ఏర్పాటుచేయాలని అధికారులు తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లగోపు కిషోర్, జంగిలి అనిల్, రేషపల్లి సాయి, వంగ శ్రీను, మాదారపు యశ్వంత్, వర్షిత్, మంద హర్ష తదితరులు పాల్గొన్నారు.

# ఆ దెయ్యాల పేర్లు కవితే చెప్పాలి

భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** బిఆర్ఎస్‌లో దెయ్యాలు ఉన్నాయని ఎమ్మెల్యే కవిత చెప్పారు. వారి పేర్లు కూడా ఆమెనే చెప్పాల్సిన అవసరం ఉందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం 44 సార్లు కాదు వంద సార్లు ఢిల్లీ వెళ్తామని పునరుద్ఘాటించారు. విమానం కొనుగోలు చే యడం కోసం రేవంత్‌రెడ్డి కమిటీ వేశాడని చెప్పడం అభూత కల్పన అంటూ మండిపడ్డారు. గురువారం జనగామ జిల్లా పర్యటనకు వచ్చిన ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితో కలిసి జనగామ, బచ్చన్నపేట, నర్మెట, తరిగొప్పుల గ్రామాలకు చెందిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఏడాదిన్నర కాలంగా తెలంగాణలో మంచి పాలన అందుతుందన్నారు. ఒకటి, రెండు తప్ప మిగతా సంక్షేమ పథకాలు అన్నింటిని అమలు చేస్తున్నామని, ముఖ్యమంత్రి 24 గంటలు తెలంగాణ అభివృద్ధి కోసమే పనిచేస్తున్నారన్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన నీతి అయోగ్‌లో కూడా తెలంగాణకు సంబంధించిన మెట్రో, మూసీ, త్రిబుల్ ఆర్‌తో పాటు మరికొన్నింటికి నిధుల గురించి ప్రధానమంత్రిని కలవడం జరిగిందన్నారు. గత ముఖ్యమంత్రి ఫాంహౌస్‌కు పరిమితం కావడంతో పాటు కేంద్ర సహాయం లేకపోవడంతో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనేక సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని, సన్న బియ్యం, భూ భారతి, గొప్ప నిర్ణయాలన్నారు. 44 సార్లు ఢిల్లీ వెళ్లారని, 150కోట్లతో విమానం కొనుగోలుకు కమిటీ వేశారని కొన్ని పత్రికలు ఫేక్ వార్తలు రాస్తున్నాయని మండిపడ్డారు. కెసిఆర్‌లాగా ప్రత్యేక విమానాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెళ్లలేదని, ప్రయాణికుల మాదిరిగా ఇండిగో విమానంలోనే వెళ్తున్నారన్నారు. ఇది ప్రజల మనస్సులను గాయపరచడం, లేనివి ప్రజల్లో చొప్పించడం కోసం కొన్ని పత్రికలు ఇలా చేస్తున్నాయని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల అవసరాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధానమంత్రి మోదీని కలుస్తున్నారన్న విషయం మరిచిపోవద్దు అన్నారు. బిఆర్ఎస్ ఎందుకు అక్కస్సు వెళ్లగక్కుతుందో అర్థం కావడం లేదని, రాత్రికి రాత్రే సిఎం సిటు మీదు కూర్చునే అవకాశం మన రాజ్యాంగ కల్పించలేదన్నారు. బిఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. త్వరలోనే రైతులు మంచి శుభవార్త వినబోతున్నారన్నారు. కవిత లేఖ దోచుకొని దాచుకున్న డబ్బుల కోసమే అని ఎద్దేవా చేశారు. దయ్యాలు ఉన్నాయని చెప్పిన ఆమెనే వారి పేర్లు కూడా చెప్పాలని, అవసరమై కేంద్ర నిఘా సంస్థల్ని సంప్రదించాలన్నారు. అనేక ఉపాయాలు వచ్చే కెసిఆర్ తన కూతురు కవిత లేఖ లీక్ విషయంలోనూ ఏదో ఉపాయం ఉండి ఉంటుందన్నారు. అమె కాంగ్రెస్ అధిష్టానాన్ని సంప్రదిస్తుందన్న దాంట్లో నిజం లేదని, ఆమె ద్వారా వచ్చే ఎమ్మెల్యేలు తమకు అవసరం లేదన్నారు.పూర్తి స్థాయిలో మెజార్టీతో కాంగ్రెస్ ఉందన్నారు. రైల్వే స్టేషన్‌లో పనులను పరిశీలించిన చామల ఎంపి చామల కిరన్‌కుమార్‌రెడ్డి జనగామ రైల్వే స్టేషన్‌లో 25 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. మూడేళ్లు అవుతున్నా ఎందుకు పనులు పూర్తి కావడం లేదని అధికారులను ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. నవంబర్‌వరకు పూర్తి చేసి అప్పగిస్తామని కాంట్రాక్టర్లు తెలపగా సెప్టెంబర్ వరకే పూర్తి చేయాలన్నారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండొద్దని, అవసరమైతే పై అధికారులను హైదరాబాద్‌లో కలుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కంచె రాములు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, ఆర్‌టిఎ మెంబర్ అభిగౌడ్, ధర్మపురి శ్రీనివాస్, నర్సింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు, ఎరువుల అరికట్టేందుకు కఠిన చర్యలు

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** నకిలీ విత్తనాలు, ఎరువులు అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు ఎస్పిలను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో కలసి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాలం ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి సంబంధించిన అంశాలపై సంబంధిత జిల్లాల కలెక్టర్లు, అధికారులు వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు సమన్వయంతో అరికట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులను ఉక్కుపాదంతో అరికట్టాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా విక్రయించకుండా నకిలీ ఎరువులు, విత్తనాలను అరికట్టేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మినట్లయితే పీడీ యాక్ట్ ను నమోదు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వారిలో ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు. రాష్ట్రంలో అంచనాలకు మించి 160 శాతం ధాన్యం అధికంగా వచ్చిందన్నారు. దేశ వ్యాప్తంగా ధాన్యం సేకరణలో (ఖరీఫ్, రబీ రెండు సీజన్లో) తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. ధాన్యం అంశానికి సంబంధించిన తలెత్తుతున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. ముందస్తుగానే వర్షాలు పడుతుండడంతో ధాన్యం తడిసిందన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువుల విషయంలో కలెక్టర్లు, ఎస్పీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 85శాతం ధాన్యము కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రజా ప్రతినిధులు, అధికారులకు మంత్రి అభినందనలు తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా జరగాలన్నారు. నిర్ణీత గడువుని నిర్ణయించి దాని ప్రకారం ఇల్లు నిర్మాణం పూర్తి కావాలన్నారు. జూన్ 6వ తేదీ నాటికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేయాలన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు కలెక్టర్లు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను ప్రభుత్వం అందిస్తుందని, రవాణా ఖర్చులు మాత్రం లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. జిల్లాల కలెక్టర్లు ఇందిరమ్మ ఇండ్లు పథకానికి లబ్ధిదారుల పేర్లతో కూడిన బఫర్ జాబితాను రూపొందించాలన్నారు. ఇచ్చిన ఆదేశాలను నిర్లక్ష్యం చేయొద్దని అధికారులకు ఆదేశించారు. మొదటి దశలో అత్యంత నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం నిరంతర ప్రక్రియని పేర్కొన్నారు. సాదా బైనామా విషయం కోర్టు లో ఉందని, కోర్టు సెలవులు పూర్తికాగానే ఈ విషయమై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్ పూర్తయిందని, పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి జూన్ 2వ తేదీన గ్రామ పాలన అధికారులను నియమించబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడుకోవాలన్నారు. రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు ఎరువులు నియంత్రణకు ఏర్పాటుచేసిన కమిటీలో అధికారులతో పాటు రైతులను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. బ్లాక్ మార్కెట్‌కు విత్తనాలు ఎరువులు తరలకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస జనగామ, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు రిజ్వాన్ భాషా షేక్, టిఎస్ దివాకర, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, ఎస్‌పిలు, ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పేదల పాలిట వరం సిఎం సహాయనిధి

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** పేద ప్రజలకు ఆరోగ్య విషయంలో సిఎం సహాయనిధి వరం లాంటిదని, ప్రజా ప్రభుత్వం ఆరోగ్య తెలంగాణ దిశగా కృషి చేస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం బాలసముద్రంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో 93 మంది లబ్ధిదారులకు 37 లక్షల 43 వేల 5వందల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు ఆరోగ్య పరంగా అండగా నిలిచిందని, స్థానికంగా ప్రతి నెల సిఎం సహాయనిధి చెక్కుల లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.అనారోగ్యంతో చికిత్స పొంది మా కార్యాలయంలో ఇచ్చిన ప్రతి ఒక్కరికి పార్టీలను చూడకుండా వారికి సహాయం అందిస్తున్నామని చెప్పారు. సిఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు ఎల్ఒసి ద్వారా కార్పొరేటర్ స్థాయి వైద్య సేవలను అందిస్తున్నామని అన్నారు. విద్యా, వైద్యం సమపాలుగా అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భగవంతుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,పార్టీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధనకే డెయిరీ ఏర్పాటు


పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** పరకాల నియోజకవర్గంలోని మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకే డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాల సమితి మహాజన సభను నిర్వహించారు. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహిళా డెయిరీ ఏర్పాటు చేయాలనే ఆలోచన వచ్చినప్పటి నుంచి రెండు జిల్లాల కలెక్టర్ల దృష్టికి తీసుకువెళ్లగా, ప్రారంభం నుండి అంచనాకు మించి కలెక్టర్లు కోఆర్డినేట్ చేస్తున్నారని అన్నారు. మహిళా డెయిరీ ఏర్పాటుకు కృషి చేస్తున్న రెండు జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులకు అభినందనలు తెలిపారు. మహిళలు ఆర్థికాభివృద్ధి చెందడం ద్వారా ఆ కుటుంబాలు ముందుకెళ్తాయన్నారు. మహిళలు ఐక్యమత్యంగా ఉండి అనేక రంగాలలో విజయవంతంగా ముందుకు వెళ్తున్నారని అన్నారు. మహిళలు పరస్పర సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్న ములుకనూరు మహిళా డెయిరీ మహిళా శక్తికి నిదర్శనం అని పేర్కొన్నారు. ములుకనూరు డెయిరీ మాదిరిగానే పరకాల మహిళా డెయిరీ కూడా రానున్న రోజుల్లో విజయవంతంగా నడవాలన్నారు. మహిళా డెయిరీ ఏర్పాటుతో మహిళలు అభివృద్ధి సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పరకాల మహిళ పాల డెయిరీ ని విజయవంతంగా నిర్వహిస్తూ జిల్లాతో పాటు ఇతర జిల్లాలకు కూడా మార్గదర్శకంగా నిలవాలన్నారు. మహిళలు తమను తాము నిరూపించుకోవడానికి ఇదొక మంచి అవకాశం అని పేర్కొన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించిందుకే డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డెయిరీ ఏర్పాటు ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని నమ్మకం పెట్టుకున్నామని అన్నారు. పాల డెయిరీ నిర్వహణకు పట్టుదలతో పని చేసి స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. ములుకనూర్ మాదిరిగా పరకాల మహిళా డెయిరీ విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది అంటూ ఏమీ లేదన్నారు. తపన, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. డెయిరీ ఏర్పాటుకు జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ(ఎన్డిడి) సహకారం ఉంటుందన్నారు. అధికారులు అండగా ఉంటారని, మహిళలు ధైర్యంగా ముందు కెళ్లాలన్నారు. వారం రోజుల్లో కమిటీని ఏర్పాటు కావాలని సూచించారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ విజయవంతంగా శిక్షణను పొందాలని అన్నారు. డెయిరీ నిర్వహణలో ప్రారంభంలో కొంత కష్టం ఉంటుందని, హార్డ్ వర్క్ చేసి డెయిరీని విజయవంతంగా నిర్వహించాలన్నారు. డెయిరీని విజయవంతంగా నిర్వహించేందుకు సమర్థవంతమైన లీడర్లను ఎన్నుకోవాలన్నారు. వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక విజన్ తో మహిళలు అభివృద్ధి చెందడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పాల డెయిరీ నిర్వహణను మహిళలు ఛాలెంజ్ గా తీసుకోవాలని అన్నారు. మహిళలు క్రమశిక్షణ, అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళలు మాట్లాడుతూ ఇటీవల ములుకనూరు పాల డెయిరీ ని సందర్శించామని, అక్కడ డెయిరీ నిర్వహణ, పాల సేకరణ, అభివృద్ధిపథంలో సాగుతున్న డెయిరీ గురించిన ఎన్నో విషయాలు తెలుసుకుని స్ఫూర్తిని పొందామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు మేన శ్రీను, కౌసల్య దేవి, నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ అధికారులు లత, సుందర్ రావు, ఇతర అధికారులతో పాటు పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాల సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**ప్రజల్లో రాజ్యాంగం విలువలపై అవగాహన పెంచడానికి జైభీమ్, జై బాపూ, జై సంవిధాన్ యాత్ర నిర్వహించడం జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం ఉదయం భూపాలపల్లి పట్టణంలోని 8, 27 వార్డు లైన జవహర్ నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు కాలనీ వాసులు, నాయకులు శాలువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం బాపూ, అంబేద్కర్, రాజ్యాంగ పీఠిక చిత్రపటాలకు పూలమాల వేసి, అక్కడున్న నాయకులు, ప్రజలతో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు. యాత్రనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. వెంటనే ఆ సమస్యలను పరిష్కరించాలని అక్కడున్న మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. జవహర్ నగర్ కాలనీలో పాదయాత్ర మధ్యలో కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన రేషన్ షాపును ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై నుండి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దొడ్డు బియ్యం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టడంతో పాటు పేదలకు సన్న బియ్యం అందించాలనే కృతనిశ్చయంతో ప్రజా ప్రభుత్వం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. సన్న బియ్యం పంపిణీ దేశంలోని ఆదర్శ పథకం అని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పారదర్శక పాలన అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల ఆలోచన విధానంలో మార్పు వచ్చినప్పుడు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈరోజు జవహర్ నగర్ కాలనీలో పాదయాత్రలో భాగంగా కాలనీలోని పోచమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మున్సిపల్ నిధులు రూ.2 లక్షల వ్యయంతో వేసిన మంచి నీటి బోరు మోటారును స్విచ్చాన్ చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలకు మంచి నీటి ఇబ్బంది లేకుండా చూడటమే తన లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్దే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, ఆర్ ఐ రామస్వామి, పీసీసీ సభ్యులు చల్లూరి మధు, మాజీ కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్ గౌడ్, కాంగ్రెస్ నేతలు అంబాల శ్రీనివాస్, కార్యకర్తలు, అభిమానులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## రామయ్యను దర్శించుకున్న సీతక్క



**ప్రజాపక్షం/భద్రాచలం:**భద్రాచల శ్రీసీతారామ చంద్ర స్వామివారి ఆలయాన్ని పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ,శిశు దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహిళ శిశు సంక్షేమశాఖా ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్‌తో కలిసి గురువారం దర్శించుకున్నారు. గర్భగుడిలోని స్వామిని దర్శించుకున్న మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీ తాయారమ్మ, శ్రీ అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శాలువాకప్పి సన్మానించి ఆలయం తరుపున స్వామివారి ప్రతిమను బహుకరించి సత్కరించారు.వెంట భద్రాచలం ఎంఎల్‌ఎడా.తెల్లం వెంకట్రావుతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులున్నారు.

## గుంతలు పూడ్చాలని ఆందోళన

**ప్రజాపక్షం/ మధిర రూరల్ :**మండల పరిధిలోని మల్లారం రొంపిమళ్ళ గ్రామాల మధ్య రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చాలని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చేశారు. గురువారం రోడ్డుపై వాహనాలు ఆపి గుంతలను పూడ్చాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుపై భారీ వాహనాలు తిరడగం వల్ల గుంతలమయం అయిందని, ఈ గుంతల వల్ల తరచూ ప్రమాదాలు జరగుతున్నాయన్నారు. అధికారులు చోద్యం చూస్తున్నారని స్థానికులు ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ గుంతలను పూడ్చాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని గ్రామస్థులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మల్లారం మాజీ సర్పంచ్ ఉపేంద్ర, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య



**ప్రజాపక్షం/దుమ్ముగూడెం:**ప్రభుత్వం పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతోందని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ తల్లి దండ్రులపై ఉందని టియస్ యుటియఫ్ రాష్ట కార్యదర్శి బి రాజు అన్నారు. గురువారం పాఠశాలలో విద్యార్థుల నమోదుకై జీపు జాత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం, నర్సాపురం రేగుబల్లి, బండిరేవు, పర్ణశాల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాలగా అర్హత కల్గిన ఉపాధ్యాయని ఉపాధ్యాయులు ఉన్నారని ప్రైవేటు పాఠశాలలకు ధీటుగ విద్యాబోధన జరుగుతుందన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు సకల సదుపాయాలను కల్పిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## 30 రోజుల లోపు బకాయిల వివరాలు

### లిక్విడేటర్ ఎస్‌డి అఖిలబేగం

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** కో ఆపరేటివ్ సొసైటీల నుండి రావాల్సిన నగదు, బకాయిల వివరాలు 30 రోజుల లోపు అందించాలని కో ఆపరేటివ్ సొసైటీ జూనియర్ ఇన్‌స్పెక్టర్, లిక్విడేటర్ ఎస్‌డి అఖిలబేగం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రఘునాథపాలెం మండలంలోని పంగిడి ఎస్‌టి మహిళా లేబర్ కాంట్రాక్ట్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, ఖమ్మంకు చెందిన శ్రీ కనకదుర్గ స్టోన్ క్వారీ లేబర్ కాంట్రాక్ట్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, డిస్ట్రిక్ పారా మెడికల్ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్‌లను లిక్విడేషన్ చేయడానికి తనను లిక్విడేటర్‌గా జిల్లా సహకార అధికారి నియమించారని ఆమె తెలిపారు. ఈ మూడు కో ఆపరేటివ్ సొసైటీలకు సంబంధించి ఎవరికైనా నగదు రావాల్సి ఉంటే తగిన ఆధారాలతో లిక్విడేటర్‌కు 30 రోజుల్లోగా జిల్లా సహకార అధికారి కార్యాలయం ఖమ్మం పాత డిఆర్‌డిఎ ఆఫీస్ ప్రక్కన అందించాలని ఆమె తెలిపారు. ఎటువంటి వివరాలు రాని యెడల చెల్లింపులు ఏమి లేవని భావించబడుతుందని, గడువు లోపు ఆధారాలతో దరఖాస్తు చేసుకుంటే చెల్లింపులకు పరిశీలిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు సెల్ నెం. 9676900083 నందు సంప్రదించాలని అఖిలబేగం కోరారు.

## ప్రభుత్వం ఆమోదించిన విత్తనాలనే రైతులకు విక్రయించాలి

### విత్తన షాపులను తనిఖీ చేసిన ఎఒ సీతారామరెడ్డి



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం:** విత్తన షాపుల యజమానులు ప్రభుత్వం ఆమోదించిన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని వ్యవసాయశాఖ ఎఒ సీతారామరెడ్డి, ఎస్‌ఐ కూచిపూడి జగదీష్ తెలిపారు. గురువారం తిరుమయలాయపాలెం రైతు వేదికలో విత్తన దుకాణ యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆమోదించిన బి టి 1, బిటి 2 విత్తనాలను రైతులకు విక్రయించాలని, బిటి 3 విత్తనాలు, నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. విత్తన షాపులను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. రైతులు విత్తనాలు, పురుగుమందులు కొనుగోలు చేస్తే తప్పనిసరి గా రశీదులు ఇవ్వాలని, రసీదులపై డీలర్స్ సంతకం, రైతు సంతకం తీసుకోవాలని, రైతులు కొనుగోలు చేసిన విత్తనాల ప్యాకెట్ల వివరాలను నమో దు చేసుకోవాలని తెలిపారు. విత్తన షాపు యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు



**ప్రజాపక్షం/గుండాల :**ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న క్రమంలో మండలంలోని వ్యాపారులు నికిలీ విత్తనాలు పరుగుమందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పిఒ వెంకటరమణ, సిఐ రవీందర్‌లు అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఎరువులు, పురుగుమందు షాపులను తనిఖీ చేశారు. స్టాక్ రికార్టులను రిజిష్టర్లను, ధరల పట్టికలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు రైతులకు విక్రయించి మోసాలకు పాల్పడరాదని, అవుట్‌డేటెడ్ స్టాక్ విక్రయించరాదని చెప్పారు. రైతులు ఎరువులు, విత్తనాలు, పు రుగుమందులకు సంబంధించి బిల్లులు తీసుకోవాలని, నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకుని సాగు చేసుకోవాలని,వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు పాటించాలని అన్నారు. బయటి నుండి నకిలీ విత్తనాలు తీసుకొచ్చిన వారి సమాచారాన్ని తమకు అందించాలని తెలిపారు. ఈ తనికీల్లో ఎస్‌ఐ సైదా ఫరూఫ్, ఎఒలు, ఎఇఒలు, లెనిన్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.


## జాతీయ రహదారులే మా అడ్డా

**ప్రజాపక్షం/కల్లూరు:**కల్లూరు మండల కేంద్రంలో జాతీయ రహదారిపై రహదారి అడ్డాగా సంచరిస్తుండడంతో రాత్రి పగలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వాహనదారులు తెలుపుతున్నారు. నా లుగు లైన్ల రోడ్డు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ లేకపోవటంతో తెలుపు నలుపు పశువులు రోడ్డుపై సంచరిస్తూ సేదతీరుతూ ఉండటంతో వాహనాలు దగ్గరకు వచ్చేవరకు కనపడకపోవడంతో వాహనదారులు ప్రమాదానికి గురై ఇబ్బందులు పడుతున్నట్లు వాహనదారులు తెలుపుతున్నారు. కల్లూరులోని హిమాలయ రెస్టారెంట్ నుండి ఎన్‌ఎస్పి క్రాస్ రోడ్డు వరకు ఇదే విధంగా రోడ్డుపై తెలుపు నలుపు పశువులు సంచరిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోని వీటిని కట్టడి చేయాలని ప్రయాణికులు వాహనదారులు సంబంధిత శాఖ అధికారులను కోరుతున్నారు

## అన్నదాత... సాగుబాట..

**ప్రజాపక్షం/కల్లూరు:**రుతుపవనాల ప్రభావంతో వర్షాలు పడుతుండటంతో అన్నదాతలు సాగుబాట పట్టారు. కొందరు జిలుగులు చల్లడం, వరి విత్తనాలు చల్లడం మరికొందరు వరి, పత్తి, మొక్కజొన్న తదితర విత్తనాలు కొనుగోలు చేయడం ఖరీఫ్ కు పంట పెట్టుబడి సిద్ధం చేసుకుంటున్నారు.44 వేల ఎకరాలలో ఈ 22,000 మంది రైతులు మెట్ట మాగాణి పంటలను సాగుకు సిద్ధమయ్యారు. మండల పరిధిలోని వాచ్యనాయక తండా, లింగాల, బత్తులపల్లి, ముచ్చవరం, పెద్ద కోరుకొండి, చిన్న కోరుకొండి, వెన్నవల్లి, చెన్నూరు, కల్లూరు, పుల్లయ్య బంజర, ఎర్ర బోయినపల్లి తదితర గ్రామాలలో సాగుకు అన్నదాత సిద్ధమయ్యారు.

# అభివృద్ధిలో రాజీపడేది లేదు



### కమ్యూనిస్టు పార్టీ సలహాలు సూచనలో ప్రభుత్వం ముందుకు

### మంత్రి దనసరి అనసూయ సీతక్క

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** అభివృద్ధిలో రాజీపడేదే లేదని, మారుమూల ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ,శిశు దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం చంచుపల్లి మండల పరిధిలోని పాతకొత్తగూడెం పెనుబల్లి గ్రామాల నడుమ రూ.6 కోట్ల 50 లక్షల అంచనాలతో హై లెవల్ వంతెనకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివాసీ బిడ్డగా మారుమూల ప్రాంతాల పరిస్థితులు తనకు తెలుసని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అనేక ఇబ్బందులు ఉన్నాయని, మారుమూల ప్రాంతాల్లో వానాకాలం వస్తే పరిస్థితులు ఏ విధంగా ఉంటాయో తెలుసని అందుకే ఆయా ప్రాంతాల్లో హై లెవల్ వంతెనలకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే నేడు ఈ హై లెవల్ వంతెన శంఖుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. వాగులపై వంతెలు ఉంటే రవాణా సదుపాయం మెరుగుపడుతుందని, గర్భిణీలను అత్యవసర పరిస్థితుల్లో ఆస్పత్రికి తీసుకెళ్లాలన్నా ఇబ్బందులులేకుండా ఉంటుందని చెప్పారు. రోడ్డు వెసులుబాటు ఉంటే ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామాల్లోకి వచ్చి నేరుగా ప్రజా సమస్యలు తెలుకుంటారని,తద్వారా ప్రజా సంక్షేమ పథకాలు మారుమూల ప్రాంతాలకు కూడా చేరుతాయన్నారు. హై వేలు, స్కై వేలు నిర్మిస్తున్న ఆధునిక యుగంలో ప్రజాసంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలనే ఉద్దేశ్యంతోనే మారుమూల ఏజెన్సి గ్రామాలకు రోడ్లు, వంతెనలు నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.మిత్రపక్షంగా ఉన్న కమ్యూనిస్టు పార్టీ సలహాలు సూచనలతో ప్రజా ప్రభుత్వం కలిసికట్టుగా పనిచేస్తుందని చెప్పారు. అనంతరం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకర్గం అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో సహకరిస్తోందని, అడంగానే ప్రాధాన్యత క్రమంలో నిధులు మంజూరు చేస్తోందని తెలిపారు. మారుమూల గ్రామాలు అభివృద్ధి పథంలో నడవాలంటే బాహ్యప్రపంచంతో సంబంధాలు ఉండాలని, జిల్లాలో పలు ప్రాంతాల్లో వర్షాకాలం వచ్చిందంటే పట్టణాలతో సంబంధాలు తెగిపోతుంటాయని, వైద్య, ఇతరత్ర సేవలకు తీవ్ర ఆటంకం కలుగుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో కొత్తగూడెం నియోజవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని, ఇప్పటికే ప్రతీ గ్రామంలోని సమస్యలను తెలుసుకుని ఆయా సమస్యల పరిష్కారానికి ఆయాశాఖల ద్వారా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఇంకా మరికొన్ని సమస్యలను గుర్తించి వాటిపై ప్రభుత్వానికి నివేదికలు సమర్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, మారుమూల ప్రాంతాల పరిస్థితులు తెలిసిన ఆడ బిడ్డగా ప్రభుత్వం నుండి నిధులు విడుదలయ్యేలా సహకరించాలని ఆయన మంత్రి సీతక్కను కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎంఎల్‌ఎ డా.తెల్లం వెంకట్రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, పలుశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 45 రోజుల లోపు ఇంటి నిర్మాణం

### మున్సిపల్ కమిషనర్ నరసింహ, గృహ నిర్మాణ శాఖ ఎఇ పవన్



**ప్రజాపక్షం/సత్తుపల్లి:**ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రం అందిన 45 రోజుల లోపు ఇంటి నిర్మాణం మొదలు పెట్టాలని స్పష్టం చేశారు మున్సిపల్ కమీషనర్ నరసింహ, గృహ నిర్మాణ శాఖఎఇ పవన్‌లు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్‌కే నరసింహ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రం అందిన 45 రోజులలోపు ఇంటి నిర్మాణం మొదలు పెట్టాలని, బేస్మెంట్ స్థాయికి రూ.లక్ష , గోడల నిర్మాణానికి రూ.లక్ష , స్లాబ్ పూర్తయ్యాక రూ.2 లక్షలు, ఇంటి నిర్మాణం పూర్తయ్యాక రూ.లక్ష చొప్పున మొత్తం ఐదు విడతలలో రూ.5 లక్షలు నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలో జమ చేయబడతాయన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 400 నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి కొలత ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ఎఇపవన్, మున్సిపల్ మేనేజర్ మైసూర్ శ్రీనివాస్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి తుమ్మల



**ప్రజాపక్షం/దమ్మపేట:**దమ్మపేట మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ మొదట విగ్రహదాత గడ్డిపాట్టి సత్యం ని కొనియాడారు ఎన్టీఆర్ గొప్పతనాన్ని, తెలుగు ప్రజలకు ఆయన చేసిన సేవలను, సినీ, రాజకీయ రంగాలలో ఆయన సాధించిన గొప్ప విజయాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఇంత భారీగా ప్రజలు తరలి వచ్చారంటే అన్నగారి పట్ల ప్రజలకు ఎంత ప్రేమ ఉందో అర్థమవుతోంది అన్నారు. ఆయన స్వర్గస్థులై 30 ఏళ్లవుతున్నా.. ఆయన పట్ల ప్రజలకు అదే అభిమానం, ఎన్టీఆర్‌లాంటి నాయకులు మరొకరిని ఊహించలేం అన్నారు. ఎన్నేళ్లయినా ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండిపోతారన్నారు. ప్రజా సంక్షేమం కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చి రాజకీయానికి సరికొత్త అర్థం చెప్పారన్నారు. వాటిని ఇప్పటికీ పాలకులు అనుసరించడం ఎన్టీఆర్ దార్శనికతకు నిదర్శనం అన్నారు. ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా జరిపినటిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కట్రు స్వామి దొర మాట్లాడుతూ సినీరంగంలో చరిత్ర సృష్టించిన ఎన్టీఆర్, తెలుగు రాజకీయాలను కొత్త మలుపు తిప్పారన్నారు. మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, టిడిపి సీనియర్ నాయకులు, ఎన్టీఆర్ విగ్రహ దాత గడ్డిపాటి సత్యం, దమ్మపేట మండల టిడిపి వలి పాషా, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కట్రమ్ స్వామి దొర, ఎన్టీఆర్ అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రాజకీయాలకు అతీతంగా అని పార్టీల కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రంప్ చేతిలో మోదీ కీలుబొమ్మ



**ప్రజాపక్షం/కారేపల్లి:**ట్రంప్ చేతిలో కీలు బొమ్మ గా మోదీ అమిత్ షా వ్యవహరిస్తున్నారని ఆపరేషన్ కాగారి పేరుతో అమాయక ఆదివాసీలను ఎన్కౌంటర్ పేరుతో చంపటం కేంద్ర ప్రభుత్వ హత్యలుగా చూడాల్సిన అవసరం ఉన్నదని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండే సురేష్ అన్నా రు. బుధవారం రాత్రి కారేపల్లి మండలం మాదా రం గ్రామ శాఖ మహాసభ పోతనపోయిన రవి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ పాకిస్తాన్ ఉ గ్రవాద సంస్థలు అమాయక పర్యాటకులను చ ంపి సవాల్ విసిరిన నరేంద్ర మోదీ ప్రభుత్వం యుద్ధం పేరుతో దానికి మతం రంగు పులిమి చే సిన రాజకీయం దేశ ప్రజలు గుర్తించుకోవాలన్నా రు. యుద్ధాన్ని ఆపమని ట్రంప్ చెప్పగానే యుద్ధాన్ని ఆపేయమని ప్రకటన చేశారు. మరో పక్క ఈ దేశ పౌరులైన మావోయిస్టులతో శాంతి చర్చ లు జరపటానికి మాత్రం కేంద్ర ప్రభుత్వం ఎంద కు సుముకుత వ్యక్తం చేయడం లేదన్నారు. ట్రం ప్ చెప్పాడని యుద్ధం ఆపిన మోదీ శాంతి చర్చలకు సిద్ధమన్న మావోయిస్టు మాత్రం ఎన్కౌంటర్ల పేరుతో అంతమొందించడం తీవ్రమైన చర్యని వి మర్శించారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం శాంతి చ ర్చలకు మావోయిస్టు పిలవాలని డిమాండ్ చేశా రు. అనంతరం సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రబాబు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని, ఇందిర మ్మ గృహాలు, రాజీవ్ యువ వికాస్, ఎటువంటి నిబంధన లేకుండా మంజూరు చేయాలన్నారు. రై తు భరోసా కోసం రైతులు ఎదురుచూస్తున్నారని, వెంటనే రైతు భరోసా విడుదల చేయాలన్నారు. అనంతరం గ్రామ నూతన కమిటీని 23 మందితో ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ, సిపిఐ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్సిన్లపై అపోహలు తొలగించాలి

### డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ బి. కళావతిబాయి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** వ్యాక్సిన్లపై ఉన్న అపోహలను తొలగించి వాటి ఉపయోగాల గురించి తల్లిదండ్రులకు వివరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతిబాయి తెలిపారు. వ్యాక్సిన్ల వల్ల ఎనిమిది రకాలైన ప్రాణాంతకమైన వ్యాధుల నుంచి పిల్లలను రక్షించవచ్చునని తెలిపాలన్నారు. గురువారం భక్తరామదాసు కళాక్షేత్రంలో మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, ఎఎన్‌ఎంలకు రోటో వైరస్, ఇతర వ్యాక్సిన్లపై రీ ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళావతి బాయి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 97 శాతం వ్యాక్సిన్లను గుర్తించిన చిన్నారులకు అందించామని వాటిని 100 శాతం పూర్తి చేయాలన్నారు. వ్యాక్సిన్ల గురించి ఎఎన్‌ఎంలు, సూపర్‌వైజర్లు పిల్లల తల్లిదండ్రులకు వివరించాలని వ్యాక్సిన్ల వల్ల ఎనిమిది రకాలైన ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షించవచ్చునని తెలపాలన్నారు. వ్యాక్సిన్ వేసిన రోజున కొందరి పిల్లలకు అబ్సెస్ అవుతుందని కొద్దిగా జ్వరం కూడా వస్తుందని అలాంటప్పుడు భయపడవద్దని తగు జాగ్రత్తలు చెప్పాలన్నారు. వ్యాక్సిన్ల పట్ల ఇంకా కొందరిలో అపోహలు ఉన్నాయని వాటిని దూరం చేయాలన్నారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి , డబ్ల్యూహెచ్ఒ రాష్ట్ర శిక్షకులు డాక్టర్ మురహరి రోటో వైరస్ వ్యాక్సిన్ గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలిపారు. ప్రో గ్రాం ఆఫీసర్లు , డెమో సుబ్రహ్మణ్యం, డిపిహెచ్‌ఎన్ఒ శేషరత్నం, డివిఎల్‌ఎం రమణ, మెడికల్ ఆఫీసర్లు,సూపర్‌వైజర్లు, ఎఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## కూలీలందరికీ ఉపాధి హామీ పనులు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:**ఉపాధి హామీ కూలీలందరికీ పనులు కల్పించి, రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికెఎంఎయూ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని కొత్తూరులో గురువారం జరిగిన ఉపాధి హామీ పథకం కూలీల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం, కూలీల కోసం వచ్చిన పథకమని, దీనిని కాంగ్రెస్, యుపి ఎ వామపక్షాల సహకారంతో తీసుకురావడం జరిగిందని, ఈ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, అందులో భా గంగానే రూ. 12 కోట్ల పని దినాలను, రాష్ట్రవ్యాప్త ంగా రూ.ఆరు కోట్లకు కుదించిందని, రెండు పూట్ల ఫోటోలు తీసే విధానం పెట్టి, కూలీల పొట్ట కొడుతుందని దీనిని వెంటనే ఉపసంహరించు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. పని కావలసిన వారందరికీ పనులు కల్పించి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని,150 రోజులు ఒక కుటుంబానికి పని కల్పించాలని, అదే విధంగా రోజు కూలి రూ.700 ఇవ్వాలని దండు ఆదినారాయణ కోరారు. ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారం కోరుతూ సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దశల వారి పోరాటం నిర్వహించనున్నట్లు దండు ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు రత్నకుమారి, రమణ, వెంకటమ్మ, రామలక్ష్మి, పావని, లక్ష్మీ కుమారి, సైదా, కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిటిపిఎస్‌లో విద్యుత్ జెఎసి ధర్నా



**ప్రజాపక్షం/మణుగూరు:**ఉత్తరప్రదేశ్ లోని విద్యుత్ సంస్థ లను ప్రైవేటీకరించాలనే ప్రయత్నాని నిరసిస్తూ తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జెఎసిఆధ్వర్యంలో బిటిపిఎస్‌లో గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించారు. విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరించాదని నిరసిస్తూ పలు నినాదాలతో ఉన్న ఫ్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తెలంగాణ పవర్ ఇంజనీర్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు కార్యదర్శి బి. రవి ప్రసాద్ ప్రసంగించారు. విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగులందరు ఐక్య ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. ఉత్తరప్రదేశ్ లో ఆ రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా డిస్కములను ప్రైవేటీకరించే ప్రయత్నం చేస్తుందనే ఆరోపించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆ రాష్ట్ర విద్యుత్ నాయకులపై అప్రజాస్వామికంగా కేసులు పెడుతూ వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా ఉన్న విద్యుత్ ఉద్యోగులందరు ఉత్తరప్రదేశ్ ఉద్యోగులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ స్టేట్ పవర్ అసిస్టెంట్ ఇంజనీర్ల అసోసియేషన్ రీజినల్ సెక్రెటరీ రవితేజ, బీసీ అసోసియేషన్ నాయకులు సాయిరాం, కార్మిక సంఘం 1535 రీజనల్ అధ్యక్షులు వి. ప్రసాద్, కార్మిక సంఘం 327 అధ్యక్షులు బి.కృష్ణ, కార్మిక సంఘం 1104 నాయకులు వెంకట్రాం, సిఐటియు నాయకులు వీరస్వామి కార్మిక సంఘం నాయకులు ఆర్. రామచందర్, సిద్దెలో హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు ఆదర్శం.. 'మధిర' నియోజకవర్గం

### అభివృద్ధి పనులకు డిప్యూటీ సిఎం భట్టి శంకుస్థాపనలు



**ప్రజాపక్షం/బోనకల్:**మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ తెలంగాణకు ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థి క, విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. గురువారం బోనకల్ మండలంలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. బోనకల్ మండలంలోని చిన్నబీరవల్లి, గార్లపాడు, బోనకల్ గ్రామాల్లో రూ.9.49కోట్లతో బిటి రోడ్డు మరమ్మతులు, బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అ నంతరం బోనకల్ మండలం గార్లపాడు గ్రామం నుంచి వయా రామపురం మీదుగా నాగలువం చగ్రామం వరకు రూ.2.23కోట్ల బిటి రోడ్డు మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. ఆతర్వాత బోనకల్ మండలం చిన్నబీవరల్లి గ్రామం నుంచి నారాయణపురం గ్రామం వరకు రూ.4.50కోట్లతో బిటి రోడ్డు మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం బోనకల్ మండల కేంద్రంలో ని ఇందిరమ్మ డైరీ నుంచి రావినూతల గ్రామం వరకు రూ.2.76కోట్లతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రోడ్ల నిర్మాణానికి సంబంధించిన అంశాల ను అధికారులతో చర్చించి మ్యాప్లను పరిశీలించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ మధిర నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయమని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా బోనకల్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయటం జరిగిందని తెలిపారు. మునుముందు కూడా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ముందుగా ఉపముఖ్యమంత్రి భట్టికి మహిళలు మంగళహారుతలతో ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోకస్

# వ్యవసాయం


## భారత దేశంలో..

మన దేశంలో జల వనరులు 80 శాతం వరకూ వ్యవసాయ రంగానికే వాడుతున్నారు. గృహావసాలకు 6 నుంచి 7 శాతం, పరిశ్రమలకు 8 నుంచి 10 శతం, ఇతర అవసరాలకు 2 నుంచి 4 శాతం నీటి వాడకం జరుగుతున్నది. రాష్ట్రాల వారీగా వ్యవసాయ నీటి వినియోగాన్ని తీసుకుంటే, పంజాబ్, హర్యానా, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో 100 శాతం సాగు నీరు భూగర్భజలాలపై ఆధారపడుతుంది. మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో వర్షాధార సాగు అధికంగా ఉంది. కాగా, నగరాల్లో నీటి వినియోగం ఎక్కువగా ఉంటుంది. దేశ రాజధాని ఢిల్లీలో ఒక వ్యక్తికి రోజుకు సగటున 240 లీటర్ల నీటి అవసరం ఉంది. ముంబయిలో ప్రతి రోజూ 3,800 మిలియన్ లీటర్ల నీరు కావాలి. భూగర్భ జలాల వినియోగంలో భారత్ మొదటి స్థానంలో ఉంది. మన దేశంలో భూగర్భజల వినియోగం ప్రపంచంలో అత్యధికం. ప్రపంచ భూగర్భజల వినియోగంలో 25 శాతాన్ని భారతదేశం మాత్రమే వినియోగిస్తోంది.



### ఏం చేయాలి?

భూమిలోకి వర్షపు నీటిని పంపడం ద్వారా భూగర్భజలాలు మెరుగవుతాయి. చెరువులు, చెట్లు, కుంటలు సంరక్షించాలి. డ్రిప్ ఇరిగేషన్ వంటి తక్కువ నీటితో ఎక్కువ ఉత్పత్తి సాధించగల సాంకేతికతలను ప్రోత్సహించాలి. పారిశ్రామిక, గృహ వినియోగానికి వాడిన నీటిని శుద్ధి చేసి మళ్లీ వినియోగించాల్సిన అవసరం ఉంది. నీటి వినియోగం మీద నియంత్రణ విధించాలి. ప్రభుత్వాలు నీటిని ఉచితంగా కాక, సరైన పరిమితితో ఇవ్వాలి. నీటిని సంపదగా భావించి వినియోగం పట్ల జాగ్రత్తగా ఉండాలి. ప్రజల్లో నీటి విలువపై అవగాహన పెంచాలి. విద్యా సంస్థలు, మీడియా, స్వచ్ఛంద సంస్థలు దీన్ని ముందుకు తీసుకెళ్లాలి. నీటి వనరుల పరిరక్షణ మనందరి బాధ్యత. మనం ప్రాకృతిక వనరులను నాశనం చేస్తూ పర్యావరణాన్ని అపరాధబోధగా మారుస్తున్నాం. నీటి విలువ తెలుసుకొని, ప్రతి ఒక్కడూ ఓ 'నీటి రక్షకుడు'గా మారితేనే భవిష్యత్ తరాలకు జీవనాధారం అందుబాటులో ఉంటుంది. మనదైన కృషి నీటి భద్రతకు పునాది పడుతుంది.



ప్రపంచ వ్యాప్తంగా నీటి వినియోగం వ్యవసాయ రంగంలోనే జరుగుతున్నది. 70 శాతం నీటిని వ్యవసాయ అవసరాలకే ఉపయోగపడుతున్నది. పరిశ్రమలకు 20 శాతం నీటి వాడుతుండగా, గృహావసరాలకు కేవలం 10 శాతం నీరే అందుబాటులో ఉంది. వ్యక్తిగత స్థాయిలో చూస్తే, ఒక వ్యక్తి రోజుకు సగటున 100 నుంచి 150 లీటర్ల నీటిని వినియోగిస్తాడు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇది 250 నుంచి 300 లీటర్ల వరకు ఉంటుంది. నీటి వినియోగంలో పెరుగుదలను గమనిస్తే, 20వ శతాబ్దంలో జనాభా 4 రెట్లు పెరిగినప్పుడు, నీటి వినియోగం 7 రెట్లు పెరిగిన విషయం స్పష్టమవుతుంది. 2050 నాటికి నీటి వినియోగం 55 శాతం పెరుగుతుందని యునెస్కో అంచనా. ఈ గణాంకాలు మనం నీటిని ఏ స్థాయిలో వినియోగిస్తున్నామో తెలియజేస్తాయి. నీటి వినియోగంలో సమతుల్యత ఉండకపోతే భవిష్యత్‌లో తీవ్ర సంక్షోభాలు తలెత్తవచ్చు. అందువల్ల నీటి పరిరక్షణ, సమర్థ వినియోగం, పునరుపయోగం ముఖ్యమైనవిగా మారాయి.




# అవసరాలు పెరిగి... లభ్యత తరిగి..

# సాగుకు నీటి కొరత!



వ్యవసాయ రంగం నీటి కొరతను ఎదుర్కొంటున్నది. ప్రస్తుత అంచనాలను అనుసరించి, 2050 నాటికి నీటి అవసరాలు వ్యవసాయ రంగంలో కనీసం 20 శాతం పెరుగుతాయి. మిగతా రంగాల మాదిరి కాకుండా, వ్యవసాయం అనేది పూర్తిగా నీటి లభ్యతపై ఆధారపడుతుంది. విత్తనపు మొలకెత్తే దశ నుంచి పంట చేతికి వచ్చే దశ వరకు నీటి తేమ అవసరం ఉంటుంది. వ్యవసాయంలో వర్షాధార, సేద్యం ఆధారితమనే రెండు ప్రధాన విధానాలు ఉన్నాయి. దేశంలో అందుబాటులో ఉన్న నీటిలో 80 నుంచి 85 శాతం వ్యవసాయానికే వినియోగిస్తున్నారు. 60 శాతానికిపైగా సాగు భూగర్భ జలాలు, వర్షాలపై ఆధారపడి జరుగుతున్నది. హైపర్ వీటితో సాగు 30 శాతం. పంటల పరంగా చూస్తే, కిలో బియ్యం ఉత్పత్తికి 2,500 నుంచి 3,000 లీటర్ల నీరు అవసరమవుతుంది. పత్తికి సుమారు 10,000 లీటర్లు, చెరకుకు 1,500 నుంచి 2,000 లీటర్లు, గోధుమకు 900 నుంచి 1,000 లీటర్లు, మొక్కజొన్నకు 600 నుంచి 800 లీటర్లు నీరు అవసరం ఉంటుంది. వాతావరణం, నేల తీరు, సాగు విధానాలపై ఆధారపడి, ఇందులో కొద్దిపాటి తేడాలు ఉండవచ్చు. ఒక రకంగా చూస్తే మన దేశంలో ఎక్కువ నీటరు అవసరమయ్యే పంటలే ఎక్కువగా పండుతున్నాయి. నీటి కొరత కారణంగా దేశంలో సగటు దిగుబడి 12 శాతం తగ్గుతుందని అంచనా. దక్షిణ భారతంలో తరచు సరైన వర్షాలు కురవడం లేదు. పొడి వాతావరణం కారణంగా, బియ్యం, పత్తి పంటలు అధికంగా నష్టపోయాయి. వరుసాగు రైతులు ప్రమాదంలో ఉన్నారని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. వర్షాలు కురిసినప్పుడు, అందులో ఎక్కువ శాతం నీరు వృథాగా సముద్రాల్లో కలిసిపోతున్నది. డ్రిప్, స్ప్రింక్లర్ల వినియోగం వంటి మైక్రో ఇరిగేషన్ విధానాలు కొంత వరకూ నీటి ఎద్దడిని నివారిస్తున్నారు. ఈ విధానాలతో 30 నుంచి 50 శాతం వరకూ సాగు నీటిని పొదుపు చేయవచ్చని నిపుణులు అంటున్నారు. అలాగే, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో నీటి పరిరక్షణ చర్యలు తీసుకోచ్చు. నేల తేమను కొలిచి, అవసరమైనప్పుడు మాత్రమే పైరుకు నీటిని అందించే సెన్సార్ ఆధారిత సాగు నీటి వాడకాన్ని తగ్గిస్తుంది. జిఐఎస్, రిమోట్ సెన్సింగ్ ఆధారిత నీటి పథకాలను విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. తక్కువ నీటితో పెరిగే పంటల సాగుకు ప్రోత్సాహం ఇవ్వడం మంచిది. పంజాబ్‌లో వరి సాగు వల్ల భూగర్భ జలాలు వేగంగా తగ్గిపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో నీటి మట్టం 40 మీటర్ల లోతుకు వెళ్లింది. తెలంగాణలో భూగర్భ నీటి మట్టాలు తగ్గిపోతుండటంతో బోర్లు ఎండిపోతున్నాయి. వ్యవసాయం దెబ్బతింటున్నది. రైతులు ఆర్థికంగా కుంగిపోతున్నారు. సాగునీటి సమస్య ఎదుర్కొంటున్న రాష్ట్రాల్లో పంజాబ్, తెలంగాణ, మహారాష్ట్ర, తమిళనాడు ముందు వరుసలో ఉన్నాయి. మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లో వర్షాలపై ఆధారపడే సాగు ఎక్కువగా ఉండటంతో అనిశ్చితి ఎక్కువ. భూగర్భ జలాల పరిరక్షణతో పాటు, సాగుకు సాధ్యమైనంత వరకూ తక్కువ నీటిని వినియోగించే విధానాలను యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలి. అదేవిధంగా వరి, చెరకు లాంటి నీటి అవసరం ఎక్కువ పంటల నుంచి మిలెట్, గోధుమ, బియ్యం వంటి తక్కువ నీటి పంటలవైపు మారాలి. పతి లీటర్ నీటి వినియోగంపై కొంత ఖర్చు విధించడం ద్వారా బాధ్యతాయుత వినియోగానికి ప్రోత్సాహం ఇవ్వవచ్చు. రైతులకు సమర్థమైన నీటి వినియోగంపై శిక్షణ ఇవ్వడం ద్వారా, వారిలో అవగాహన పెంచవచ్చు. ఎఫ్ఎఒ అంచనాలను అనుసరించి మరో పాతికేళ్లలో వ్యవసాయానికి అవసరమైన నీటి పరిమాణం విపరీతంగా పెరుగుతుంది. అదే సమయంలో, వాతావరణ మార్పులు వలన నీటి లభ్యతపై ప్రతికూల ప్రభావం ఉండబోతుంది. ఈ నేపథ్యంలో, భవిష్యత్ సాగు పద్ధతులు పునఃప్రయోగ, అధునాతన సాంకేతికత, తక్కువ నీటి వాడకం వంటి అంశాలపై ఆధారపడతాయి. వ్యవసాయంలో నీటి వినియోగం దేశ భవిష్యత్ ఆహార భద్రతకు కీడు చేయకుండా ఉండాలంటే, సమర్థ నీటి వినియోగం, మార్పులు తీసుకురాగల విధానాలు, పంటల ఎంపికలో జాగ్రత్త, మరియు రైతుల అవగాహన పెంపు అత్యవసరం.



# మీకు తెలుసా?

- భూమిపై ఉన్న నీటి మొత్తంలో 97.5 శాతం సముద్రాలలో ఉండే లవణమిళిత నీరు. మిగిలిన 2.5 శాతం మాత్రమే తాగునీరు. అయితే, ఇందులో అధిక భాగం హిమాలయ గడ్డకట్టిన మంచు, గ్లేసియర్‌ల రూపంలో ఉండి మనకు అందుబాటులో ఉండదు. అందుబాటులో ఉన్న తాగునీరు కేవలం 0.3 శాతం మాత్రమే. ఇది నదులు, సరస్సులు, భూగర్భ జలాల ద్వారా లభిస్తుంది.
- ఒక లీటర్ పాల కోసం సుమారు 1,000 లీటర్ల నీరు అవసరమవుతుంది. ఇది ఆశ్చర్యం కలిగించినా, అక్షర సత్యం. పశువు తాగే నీరు, ఆహారం తయారీ (కుడితి వంటివి), శుభ్రత తదితర అవసరాలకు ఇంత మొత్తం నీరు కావాలి.
- టీ ఉత్పత్తి ప్రక్రియను పరిగణలోకి తీసుకుంటే, ఒక కప్పు టీ లేదా కాఫీకి అవసరమయ్యే నీరు కనీసం 140 లీటర్లు.
- విశ్వవ్యాప్తిగా నీటి కొరత పెరగడంతో, 'నీటి యుద్ధాలు' అనే పదం ప్రవేశించింది. యుద్ధాలు భవిష్యత్తులో నీటి పట్ల కాకుండా నీటి కోసం జరిగే అవకాశం ఉంది అని నిపుణులు హెచ్చరిస్తున్నారు.
- ఒక బోరు నుంచి నీరు ఎత్తేందుకు 10 మీటర్ల లోతులో నీరు ఉండేది. కానీ ప్రస్తుతం పంజాబ్, తెలంగాణ, తమిళనాడు లాంటి రాష్ట్రాల్లో 30 మీటర్ల కంటే లోతుకు వెళ్లినా నీరు దొరకడం లేదు.
- ప్రపంచంలోని కొన్ని నగరాల్లో ఇప్పటికే 1 లీటర్ తాగునీటి ధర, 1 లీటర్ పెట్రోల్ కన్నా ఎక్కువగా ఉంది. వాస్తవంగా నీరు విలువైనది, కాని మనం దీన్ని అందరికీ అందుబాటులో ఉంచలేకపోతున్నాం.
- ప్రతి సంవత్సరం సుమారు 3.5 మిలియన్ మంది నీటి కారణంగా కలిగే వ్యాధుల వల్ల మరణిస్తున్నారు. దీన్నే జలవ్యాధుల హత్య అని అంటారు.
- భారతదేశం మొత్తం ప్రతి సంవత్సరం వర్షాల రూపంలో 4000 బిలియన్ క్యూబిక్ మీటర్ల నీరు వస్తుంది. కానీ ఇందులో కేవలం 18 శాతం మాత్రమే మనం నిల్వ చేసుకుంటున్నాం.
- ఒక పాత ట్యాప్ లీక్ అవుతూ ఉంటే, రోజుకు 90 లీటర్ల నీరు వృథా అవుతుంది. ఏడాదికి అది 33,000 లీటర్లకు పైగా.
- ఒక సాధారణ మనిషి శరీరంలో 70 శాతం వరకు నీరు ఉంటుంది. చిన్నపిల్లల్లో ఇది ఇంకా ఎక్కువగా, అంటే సుమారు 75 శాతం ఉంటుంది.
- మనం పీలిచే గాలి తర్వాత జీవించేందుకు అత్యవసరమైన మూలకం నీరు. పశుపక్ష్యాదులు, మానవులు, మొక్కలు... ఇలా అన్నింటి జీవనానికి నీరే ఆధారం. కాలుష్యం, వాతావరణ మార్పులు, ప్రజా పాలనా లోపాల వల్ల గణనీయంగా తగ్గిపోతోంది.
- ప్రపంచ జనాభాలో సుమారు 2.2 బిలియన్ల మంది శుద్ధమైన తాగు నీరు పొందలేకపోతున్నారు.
- ప్రతి 3లో ఒకరు తగిన నీటి సౌకర్యం లేకుండా జీవిస్తున్నారు.
- భూగర్భజలాల వినియోగం 1950ల నుండి 6 రెట్లు పెరిగింది.
- ప్రపంచ వనరుల్లో సుమారు 4 శాతం మాత్రమే కలిగి ఉన్న మన దేశం, 18 శాతం జనాభాతో ఆందోళనకరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నది. అధిక జనాభా వల్ల నీటి అవసరాలు అపరిమితంగా పెరుగుతున్నాయి. పరిమిత నీటి వనరులు అవసరాలను తీర్చలేకపోతున్నాయి.
- భారతదేశంలో 600 మిలియన్లకు పైగా ప్రజలు నీటి కొరతతో బాధపడుతున్నారు.
- నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం, 21 ప్రధాన నగరాలు 2030 నాటికి పూర్తిగా భూగర్భ జలాలను కోల్పోయే ప్రమాదంలో ఉన్నాయి.
- దేశంలో 70 శాతం నీటి వనరులు కలుషితమై ఉన్నాయని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తెలిపింది.
- వర్షపాతం అనిశ్చితంగా మారుతోంది. కొన్ని ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు వినియోగానికి పనికిరావు. కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన ఎండలు భూగర్భజలాల ఎండిపోయేందుకు దారి తీయనున్నాయి.



## శాస్త్రీయ పద్ధతిలో కులగణన సమాచారాన్ని సేకరించాలి

బిసి నేత ధనంజయనాయుడు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** శాస్త్రీయ పద్ధతిలో కులగణన సమాచారాన్ని సేకరించాలని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు కేంద్ర ప్రభుత్వానికి సూచన చేశారు. గురువారం ఆయన స్థానిక బిసి భవన్‌లో బిసి హక్కుల సాధన సమితి ముఖ్య నేతల సమావేశంలో మాట్లాడుతూ భారతదేశంలో ప్రభుత్వ అంచనా ప్రకారంత 3వేల కులాలు, 2500 ఉపకులాలు ఉన్నాయని, భారతదేశంలో మనం చూస్తున్న కుల వ్యవస్థను జాతి అంటారని, భారతీయ సమాజం సమగ్ర చిత్రాన్ని రూపొందించాలన్నా, సమాజంలో సామాజిక ఆర్థిక వెనుకబాటు తనాన్ని నిర్మూలించి అసమానతలు తగ్గించాలన్నా, దేశంలో కుల నిర్మూలన చేయాలన్నా, వనరుల సమాన పంపిణీకి కోసం, పథకాల రూపకల్పనకు కులాల సమగ్ర సమాచారం అవసరమని ఆయన అన్నారు. భారతదేశంలో మొట్టమొదటిసారిగా 1872లో జనాభా లెక్కల సేకరణ ప్రారంభం అయ్యాయని, సామాజిక, ఆర్థిక కులగణనను మొట్టమొదటిసారి 1931లో నిర్వహించారని, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని భారతీయ కుటుంబాల ఆర్థిక స్థితిగతులపై సమాచారం సేకరించడం, లేని సూచికలు గుర్తించడం లక్ష్యంగా పెట్టుకున్నారని కాని స్వాతంత్ర్యం అనంతరం 1951 తరువాత జాతీయ ఐక్యతను పెంపొందించడానికి అప్పటి ప్రభుత్వం కులగణన సేకరణను నిలిపివేశారని, అది మొదలుకోని ఈనాటి వరకు కులగణన జరగక పోవడం బాధాకరమన్నారు. జనాభా ప్రాతిపదికన ప్రజలకు విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో ప్రాధాన్యత లభించాలంటే శాస్త్రీయ పద్ధతుల్లో కులగణన వివరాలను సేకరించి పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని, వెనుకబడినవర్గాల అభ్యున్నతికి ఈ కులగణన ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఆయన వెంట బిసి నేతలు చేగొండి మురళీయాదవ్, జ్వాలా వెంకటేశ్వర్లు, చిలక రాజు, శ్రీన, ఎల్లబోయిన సింహాద్రి, దుర్గయ్య తదితరులు ఉన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాల్‌నర్సింహ్మా



**ప్రజాపక్షం/కల్వకుర్తి :** పేదప్రజల కోసం ఎర్ర జెండా అండగా ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు బాల్‌నర్సింహ్మా అన్నారు. పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో గురువారం ఊర్కొండ, కల్వకుర్తి సిపిఐ ఉమ్మడి మండలాల మూడో మహాసభలు సిపిఐ మండల కార్యదర్శి పులిజాల పరుషరాములు అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన మహాసభలో బాల్‌నర్సింహ్మా మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికహక్కులను కాలరాస్తూ నియంతృత్వ పాలన సాగిస్తున్నారన్నారు. నిత్యావసర ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారం మోపి పేదప్రజల నడ్డివిరుస్తుందన్నారు. భారతదేశ పౌరులైన మావోయిస్టులను మట్టుపెట్టేందుకు ఆపరేషన్‌కగార్ పేరుతో బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తుందన్నారు. వెంటనే బిజెపి ప్రభుత్వం మావోయిస్టులతో శాంతిచర్చలు జరిపి ఆపరేషన్‌కగార్‌ను నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలుకై సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు వార్లవెంకటయ్య, సిపిఐజిల్లా సమితి సభ్యులు గడ్డంశ్రీనివాసులు, ఊర్కొండ మండల కార్యదర్శి దారదాసు, సిపిఐమండల నాయకులు నేరటిరాజు, పురుషోత్తం, శ్రీరాములు, మహేష్, లక్ష్మణ్, ప్రకాష్, నర్సింహ్మ పాల్గొన్నారు.

## ఎర్ర జెండాతోనే సమసమాజ స్థాపన : పల్లా నర్సింహారెడ్డి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** ఎర్ర జెండాతోనే అసమానతలు లేని సమసమాజ స్థాపన సాధ్యం అవుతుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చెన్నమనేనిపల్లిలో జరిగిన కొండమల్లేపల్లి మండల 4వ సిపిఐ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు సిపిఐ పార్టీ జెండాను ఎగరవేశారు. దోపిడి దారులు సమాజంలో ఎక్కువై ధనికులు మరింత ధనికులుగా మారుతుంటే పేద వాలు నిరుపేదలుగా మారి ఆర్థిక అంతరాలు ఏర్పాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అసమానతలు కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ద్వారా మాత్రమే అంతమవుతాయని అన్నారు. పేదలు, కష్టజీవుల తరుపున నిరంతరం ఉద్యమించే విప్లవ పోరాటాల చరిత్ర కమ్యూనిస్టుల సొంతం అని అన్నారు. కమ్యూనిస్టులు ప్రజా ఉద్యమాలలో చైతన్య వంతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ మహాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి పేరికేటి శేఖరాచారి, ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి, గుడిపల్లి మండల కార్యదర్శి ఆంజనేయులు, మండల నాయకులు పన్నాల శ్రీనివాస్, సోమ్లానాయక్, చరణ్‌రెడ్డి, సత్యనారాయణ, వీరస్వామి, ధర్మయ్య, వెంకటయ్య, హరి, తదితరులు పాల్గొన్నారు.



## కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషి

సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/కోదాడ:** సూర్యాపేట జిల్లా కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో గురువారం మండల నాలుగో మహాసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంఘాలను బలోపేతం చేసినట్లయితే మండలంలో ఉన్న అన్ని గ్రామాలల్లో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ విజయం సాధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులైన నిరుపేదలకు అందించాలని, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాన్ని లబ్ధిదారులకే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇల్లుల నిర్మాణాన్ని చేపట్టి లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మహాసభలు పంజాబ్ రాష్ట్రంలోని చండీగర్, రాష్ట్ర మహాసభలు రంగారెడ్డి జిల్లాలోని మేడ్చల్‌లో, జిల్లా మహాసభలు సూర్యాపేటలో జరుగుతాయని ఈ సభలకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం కోదాడ మండల నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల కార్యదర్శిగా బత్తినేని హనుమంతరావు, సహాయ కార్యదర్శిగా పోతురాజు రాజేశ్వరరావుతో పాడు ఏడుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్, మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు, పట్టణ అధ్యక్షులు ఎస్ కె లతీఫ్, ఎఐటియుసి ప్రాంతీయ నాయకులు పోతురాజు సత్యనారాయణ, కోటినారాయణ, మాతంగి ప్రసాదు, నగేష్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాకే స్థానిక సంస్థల ఎన్నికలు

బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో నిర్వహించేందుకు ప్రభుత్వ యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేస్తున్నందున వెంటనే స్థానిక సంస్థలలో బిసిలకు42శాతం రిజర్వేషన్లు పెంచేందుకు చర్యలు చేపట్టాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూన్ చివరన లేదా జూలై మొదటి వారంలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉన్నందున, ముందుగా ఎంపిటిసి, జడ్‌పిటిసి ఆ తర్వాత సర్పంచ్ , మున్సిపాలిటీ ఎన్నికలు ఆగస్టు 15లోపు పూర్తి చేసే విధంగా జరిపేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉభయ సభలలో బిసి రిజర్వేషన్ బిల్లులు ఆమోదించి కేంద్రానికి పంపిస్తేనే సరిపోయిందా? బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలయ్యేలా అందుకు అనుగుణంగా యుద్ధ ప్రాతిపదిక తగిన చర్యలు చేపట్టాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఇప్పటికే చాలాఆలస్యంఅయినందున ఇక ఎంతమాత్రం వాయిదా వేయకుండా బిసి రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు.

### సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి...

గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిన సర్పంచ్‌లు చేసిన పనులకు బిల్లులు ఇవ్వకుండా గత ప్రభుత్వం వారినిఇబ్బందులపాలుచేసిందన్నారు. బిల్లులురాక అప్పుల పాలై ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని వారిబాధలు వర్ణణాతీతమన్నారు. సుమారు రూ. 2000 కోట్లకు పైగా ఉన్నపెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.

## గుడిసెవాసులకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలి

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి



**ప్రజాపక్షం/హనుమకొండ :** నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు ఇంటి స్థలాలు, పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి అన్నారు. గురువారం హనుమకొండ మండలంలోని గుండ్ల సింగారంలో సిపిఐ ఆధ్వర్యంలో వేసుకున్న గుడిసెల కేంద్రం వద్ద గుడిసె వాసుల సమావేశం సిపిఐ హనుమకొండ మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి హాజరై మాట్లాడుతూ ఇండ్ల స్థలాల కోసం, పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ఏండ్ల తరబడి పేదలు పోరాడుతూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలు గడుస్తున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించేందుకు స్థలం లేక, పక్కా ఇల్లు లేక దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని పరిస్థితి ఉందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇంటి స్థలంతో పాటు పక్కా ఇల్లు నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కానీ ఇంకా రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎన్ఎ స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తిని సదానందం, నాయకులు పోనుగోటి రాంగోపాల్ చారీ, కట్కూరి కృష్ణ, హరిక్రిష్ణ, మాలోత్ మంగ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 13, 14 తేదీలలో సిపిఐ జిల్లా నాలుగో మహాసభలు

సిపిఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో జూన్ 13, 14 తేదీలలో సిపిఐ జిల్లా నాలుగో మహాసభలు నిర్వహించడం జరుగుతుందని సిపిఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు పిలుపునిచ్చారు. తంగళ్ళపల్లిలో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. ఈ మూడు సంవత్సరాల కాలంలో భారత కమ్యూనిస్టు పార్టీ చేసిన పోరాటాలపై విస్తృత చర్చ నిర్వహించుకోవడం జరుగుతుందని, ఈ జిల్లాలో పోడు సాగు చేసుకునే రైతులకు సంబంధించిన పట్టాల కోసం అనేక దఫాల్లో సిపిఐ పోరాటాలు చేసిందని ఇప్పుడు గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో నిర్మించిన చెక్ డ్యాములు నాసిరకంతో నిర్మించి కాంట్రాక్టర్లు జేబులు నింపుకున్నారని, దానివల్ల చెక్ డాంలు నీటిని ఆపవలసిన చెక్ డ్యాములు నీటిలోనే కలిసిపోయాయని విమర్శించారు. అదేవిధంగా హమాలీ, మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న పార్టీ సిపిఐ పార్టీ అని కొనియాడారు. ఈ మండలంలో అనుమతులు లేకుండా భారీ పరిశ్రమలు కోకొల్లలుగా నిర్మించడం జరిగిందని, ఆ పరిశ్రమల వల్ల కాలుష్యం బయటకు వెళ్లి పంటలకు నష్టం చేకూరుస్తుందని, ప్రజలు శ్వాసకోశ వ్యాధులతో ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని వెంటనే ఆ పరిశ్రమలను మూసివేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో అనుమతులు లేని పరిశ్రమలను ప్రజలతో కలిసి మూసివేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మీసం లక్ష్మణ్, సిపిఐ జిల్లా నాయకులు ఎలిగేటి రాజశేఖర్, సోమ నాగరాజు పాల్గొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## వేములవాడలో ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** ఇందిరమ్మ పథకం తో ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకునే వారికీ వేములవాడ లో 12వ వార్డ్‌కి చెందిన నిమ్మా లక్ష్మి గాయత్రి, కృష్ణకి 5,00,000రూపాయలు మంజూరయ్యాయి. ఇల్లు లేని నిరు పేదలకు ఒక గొప్ప వరంగా సొంత ఇంటి కల నెరవేరిందని, పెండ్లయినా గత 13 సంవత్సరాలుగా కిరాయి ఇంట్లో వుంటూ, ఈ రోజు సొంత ఇంటికి శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కి, ఏమ్మెల్యే ఆది శ్రీనన్నకి కృతజ్ఞతలు తెలియజేశారు.



## రెండో రోజూ కొనసాగుతున్న రిజిస్ట్రేషన్ల రద్దు ప్రక్రియ



**ప్రజాపక్షం/గంగాధరః** కొత్తపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లలో జరిగిన 476 రిజిస్ట్రేషన్ల రద్దు ప్రక్రియను ఆర్డీవో మహేశ్వర్ రెండో రోజు కొనసాగిస్తున్నారు. కొత్తపల్లి మండల కేంద్రంలోని సర్వే నెంబర్లు 175, 197, 198లో చేసిన భూముల రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని కలెక్టర్ కార్యాలయం నుంచి పది రోజుల క్రితం గంగాధర సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి నోటీసులు అందాయి. లోకాయుక్త సూచనల మేరకు కలెక్టర్ పమేలా సత్పతి సర్వే నెంబర్లు 175, 197, 198లో ఇప్పటి వరకు జరిగిన 476 రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని రిజిస్ట్రేషన్ శాఖకు ఆదేశాలు జారీ చేసింది. కలెక్టర్ ఆదేశాల ప్రకారం రెండవ రోజు రిజిస్ట్రేషన్ రద్దు ప్రక్రియను ఆర్డీవో మహేశ్వర్ కొనసాగిస్తున్నారు. రెండు రోజుల నుంచి దాదాపుగా 100 నుంచి 120 వరకు రద్దవుతాయని ఆర్డీవో పేర్కొన్నారు.

## రాజన్న సన్నిధిలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి



**ప్రజా పక్షం/ వేములవాడ:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథికి ఆలయ అర్చకులు ఎన్నికల కమిషనర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కళ్యాణమండపములో అర్చకులు ఆశీర్వదించగా రాజన్న ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.వినోద్ శేషవస్త్రం కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు. ఆయన వెంట వేములవాడ ఎమ్మార్వో విజయ్ ప్రకాష్ రావు, ప్రోటోకాల్ ఏఈఓ జి.అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు వరి నర్సయ్య, ఆలయ ఇన్స్పెక్టర్ నూగురి నరేందర్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులతో జాగ్రత్త

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** వర్షాకాలం సమీపిస్తుండడంతో గ్రామాల్లో నిజమా వ్యాధుల పట్ల అవగాహన కల్పించి పటిష్ట చర్యలు చేపట్టాలని జెడ్పి సీఈఓ గౌతమ్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయాన్ని గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్ అధికారులు, వైద్యారోగ్య శాఖ సమన్వయంతో సమావేశాన్ని ఏర్పాటు చేసి తగు సూచనలు అందించారు . గ్రామాల్లో రోడ్లపై నీరు నిలువ లేకుండా చూడాలని, దోమల ఉత్పత్తి లేకుండా తగు జాగ్రత్తలను తీసుకొని ప్రతిరోజు ఇంటింటా సర్వేలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశి కుమార్, ఎంపీఓ జగదీష్, వైద్యాధికారిణి వాహిని, సిహెచ్ఓ రామ్మోహన్, హెచ్ఈఓ వేణు రావు, పంచాయతీ సెక్రటరీలు, ఏఎన్ఎంలు ఎంఎల్‌హెచ్‌పిలు తదితరులున్నారు.

## మల్లాపూర్ ఎమ్మార్వోగా రమేష్‌గౌడ్



**ప్రజాపక్షం/మల్లాపూర్:**మల్లాపూర్ మండల నూతన తహసీల్దార్‌గా గుగ్గిళ్ళ రమేష్ గౌడ్ గురువారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. కాగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో రమేష్ గౌడ్ ను రెవెన్యూ అధికారులు సిబ్బంది, ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మార్వో రమేష్ గౌడ్ మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని, ప్రజా ప్రతినిధులు ప్రజలు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## ఇసుక లారీల నియంత్రణలో విఫలం

**ప్రజాపక్షం/ముత్తారం/మంథని:** మంథని మండలంలోని గద్దలపల్లి గ్రామంలో బుధవారం రాత్రి ఇసుక లారీ ప్రమాదానికి గురైంది. గురువారం ప్రమాద సంఘటన స్థలం వద్ద సిపిఎం ప్రజా సంఘాల నాయకులు గ్రామస్థులతో కలిసి నిరసన తెలిపారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ రాత్రి సమయంలో ఇసుక లారీలు నడపరాదని నిబంధనలు ఉన్నప్పటికీ, మంథని నియోజకవర్గంలో రాత్రి సమయంలో విచ్చలవిడిగా ఇసుక రవాణా జరుగుతోందని ఆరోపించారు.

## ట్రాక్టర్ కిందపడి బాలుడు మృతి

**ప్రజాపక్షం/దుబ్బాక:** అమ్మనాన్నలతో పొలం బాట పట్టిన బాలుడిని ట్రాక్టర్ రోటవేటర్ రూపంలో మృత్యువు కాటేసింది. ప్రమాదవశాత్తు మరణం ఆ ఇంటా తీరని శోకాన్ని మిగిల్చింది. ఈ సంఘటన సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బీడ కనకయ్య లావణ్య దంపతుల చిన్న కుమారుడు నికాస్(8) అమ్మ నాన్నతో కలిసి వ్యవసాయ పొలం వద్దకు తీసుకుపోయారు. గురువారం ట్రాక్టర్ సహాయంతో భూమి దున్నడానికి తండ్రి కొడుకు నికాస్‌ను ట్రాక్టర్ పై పక్కనే కూర్చోబెట్టుకొని పొలం దున్నతుండగా కుమారుడు అదుపు తప్పి రోటో వెటర్ కిందపడ్డాడు. దీంతో నికాస్ తలపై ట్రాక్టర్ వెళ్లడంతో తల నుజ్జునుజ్జు అయింది. ఒక్క కాలు తెగిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. తమ చేతులతో తామే స్వయంగా తమ కొడుకును చంపుకున్నట్లయిందని తల్లిదండ్రుల రోదనలు, గ్రామస్థులను కంతతడిపెట్టించాయి. విషయం తెలుసుకున్న మిరుదొడ్డి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం బాలుడి శవాన్ని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# శాంతిభద్రతలపై అప్రమత్తం

### రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా



**ప్రజాపక్షం/గోదావరిఖని :** శాంతి భద్రతల విషయలో పోలీసు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారీ సమీక్షలో భాగంగా గురువారం రామగుండం సీపీ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డివిజన్ జోన్‌ల వారీగా పెండింగ్‌కేసులకు సంబంధించి నేరస్తుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, ఛార్జీషీటుకు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గ్రేవ్, మహిళలపై నేరాలు, పోక్సో, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతోపాటు కేసుల పరిష్కారం కోసం ఏవిధమైన చర్యలు తీసుకున్నారనే మొదలైన అంశాలపై సమీక్ష జరిపారు. మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగంగా స్పందించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి సంబంధిత విభాగం అధికారులతో కలిసి తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. బక్రీద్ సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులలో అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలన్నారు. పీస్ కమిటీ సమావేశాలను నిర్వహించాలన్నారు. తరచుగా నేరాలకు ప్పాలడే నేరస్థులపై సస్పెక్ట్, రౌడీషీట్లు తెరవాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించి ముందస్తు సమాచారాన్ని సేకరించాల్సి ఉంటుందన్నారు. పోలీసు అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారితో స్నేహ పూర్వకంగా ఉండాలని, బాధ్యతయుతంగా విధులు నిర్వహిస్తూ, బాధితులకు న్యాయం చేయాలన్నారు. డీసీపీ కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచి ఏసీపీ మల్లారెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏవో శ్రీనివాస్ ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పత్రాల పంపిణీలో 'సిరిసిల్ల' ఫస్ట్

### కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాకు మంత్రుల అభినందనలు



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీలో రాజన్న సిరిసిల్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా అధికారులను మంత్రులు అభినందించారు.జిల్లాకు మంజూరు అయిన 7862 ఇండ్లకుగాను 7808 అలాట్మెంట్ ఆర్డర్లు లబ్దిదారులకు అందజేశారు. వేములవాడ నియోజకవర్గంలో ఫేజ్1,2 లో కలిపి 2575 ఇండ్లు, సిరిసిల్ల నియోజకవర్గంలో ఫేజ్1,2 లో కలిపి 3608 ఇండ్లు, చొప్పదండి నియోజకవర్గంలోని బోయినపల్లి మండలంలో ఫేజ్1,2 లో కలిపి 820 ఇండ్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యంతో కలిసి, మానకొండూర్ నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలంలో ఫేజ్1లో 42 ఇండ్ల మంజూరు పత్రాలు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి కలెక్టర్ పంపిణీ చేశారు. ఫేజ్ 2లో 763 మంజూరు పత్రాలు ఇవ్వనున్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశాన్ని కరీంనగర్ లో గురువారం నిర్వహించగా, జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు హాజరై కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను, అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.

## గౌరవెల్లి ప్రాజెక్టును వెంటనే చేపట్టాలి

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



**ప్రజాపక్షం/ హుస్నాబాద్:** మెట్ట ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం గౌరవెల్లి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి అలాగే భూ సేకరణ చేసి ఎడమకాలువ పనులను చేపట్టాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం అయన సిపి ఐ జిల్లా కార్యదర్శి మంద పవన్‌తో కలిసి సిద్దిపేటజిల్లాఅక్కన్నపేట మండల గౌరవెల్లి ప్రాజెక్టును సందర్శించారు. చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ సిపిఐ పోరాట ఫలితంగానే అప్పటి ఉమ్మడి ముఖ్య మంత్రి రాజశేఖర్‌రెడ్డి పదవి కాలంలో గౌరవెల్లి ప్రాజెక్టు శంకుస్తాపన చేయించామన్నారు. కాని గత 17 ఏళ్లుగా గౌరవెల్లి ప్రాజె క్టు పనులు పూర్తి కావడంలేదన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం నుండి ఏకైక ప్రాజెక్టును పూర్తి చేయటలో గత ప్రభుత్వం విఫలం చెందిదని అన్నారు. కేసిఆర్ పాలనలో గౌరవెల్లిని రీడిజనింగ్ పేరుతో ఎత్తు పెంచి పనులు చేపట్టకుండ కాలయాపన చేసిఅసహనం వ్యక్తం చేశారు. మెట్ట ప్రాంత ప్రజల స్వప్నం తీరడంలేదన్నారు. నేటికి భూ నిర్వాశితుల సమస్యలు పరిస్కారం కాలేదని వాటిని వెంటనే పరిస్కారించి ప్రాజెక్టుపనులపూర్తిచేయాలనికొరారు. కాంగ్రేస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 18 నెల్ల అయిన నేటికి ప్రాజెక్టుపై దృష్టి పెట్టలేదని, మంత్రి పొన్నం ప్రభకర్ చొరవ చూపి వెంటనే ప్రాజెక్టును పూర్తిచేయాలని కోరారు. మండలంలోని రేగోండ, గోవర్ధనగిరి, మల్చేర్‌వు తండ, నర్సింగ్ తండ, గ్రామాల రైతుల తో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడల వనేశ్, మండల కార్యదర్శ కొమ్ము భాస్కర్, సహాయకార్యదర్శ బోజ్జపురి రాజు, సిద్దిపే జిల్లా విద్యార్థి సంఘం కార్యదర్శ జెరిపోతుల జనార్జన్ పాల్గోన్నారు.

## నకిలీ ఎరువులు, విత్తనాలు అమ్మితే చర్యలు

### సిద్దిపేట కలెక్టర్ మనుచౌదరి



**ప్రజాపక్షం/సిద్దిపేటప్రతినిధి:** సిద్దిపేట జిల్లాలో నకిలీ విత్తనాలు, ఎరువులు సరఫరా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా మనుచౌదరి ఆదేశించారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో వ్యవసాయ,పోలీసు శాఖల సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన టాస్క్‌ఫోర్స్‌సమావేశానకి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోరుతుపవనాలు ముందస్తుగా రావటంతో రైతు లు పొలాల సాగుపై దృష్టి మర్లడంతో రైతుల దృష్టిని మరల్చి ఎక్కువ దిగుబడి ఆశను చూపుతూ దళారులు, వ్యాపారులు, నకిలీ విత్తనాలు రైతులకు అంటగట్టే యత్నం చేస్తున్నారన్నారు. ఆవిధంగా జరుగకుండ ఉండేందుకు జిల్లాలో టాస్క్‌ఫోర్స్ కమిటీ పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. లైసెన్స్‌డ్ డీలర్ల వద్ద విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్,జిల్లా వ్యవసాయ అధికారి రాధిక, ఏడిఏలు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

### 4నుండి 6 వరకు హుస్నాబాద్‌లో 'కిసాన్‌మేళా'

జిల్లాలో జూన్ 4 నుండి 6వరకు మూడు రోజుల పాటు హుస్నాబాద్‌లో జరుగనున్న కిసాన్‌మేళ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని మనుచౌదరి తెలిపారు. ఐడిఓసి సమావేశ మందిరంలో కిసాన్‌మేళాపై అధికారులకు సూచనలు చేశారు. స్థానికసంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా వ్యవసాయ అధికారి రాధిక, అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, ఉద్యోగుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

### టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుమాల రమానాథ్‌రెడ్డి




**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** టిపిటిఎఫ్ ఉపాధ్యాయ, విద్యా రంగ సంక్షేమానికి, సామాజిక, ఆర్థిక,రాజకీయ దృక్కోణంలో సమస్యలను విశ్లేషించి పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేస్తుందని టిపిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ధూమాల రమానాథ్ రెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్) ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సిరిసిల్ల గీతా నగర్ జెడ్ పి హెచ్ఎస్ పాఠశాలలో పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రమానాథ్ రెడ్డి, విక్కుర్తి అంజయ్య గౌడ్ లు మాట్లాడారు. ప్రభుత్వ విద్యను, పాఠశాలలను కాపాడుకోవడానికి ఫెడరేషన్ కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఉపాధ్యాయ, ఉద్యోగుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత పరిస్థితులలో విద్యారంగం సంక్షోభంలో ఉందని ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ తదనంతరం విద్యా ప్రమాణాలు పూర్తిగా పడిపోయాయని విద్యా ప్రమాణాల పెంపుదలకు ఫెడరేషన్ ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. సమగ్ర సర్వే చేసిన ఉపాధ్యాయులకు గౌరవ వేతనం ఇంతవరకు రాలేదని వారికి వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పదవి విరమణ పొందిన ఉద్యోగుల ఆర్థిక బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పెండింగ్ లో ఉన్న 5 విడతల కరువు భత్యాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ సత్తు రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు పురం వాసుదేవ రావు, మందాడి శ్రీనివాస్‌రెడ్డి, నూగురి దేవేందర్ , కెవి రజినీరాణి, జిల్లా కార్యదర్శిలు తాళ్లపల్లి శ్రీధర్ మైలారం తిరుపతి చకినాల రామచంద్రం, కదిరె శ్రీనివాస్, బొజ్జ కృష్ణ, బండి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి 'అక్షర' సాయం

### తండ్రి మరణంతో నిలిచిన చదువు




**ప్రజాపక్షం/చొప్పదండిః** కుటుంబ పెద్ద ఆకస్మిక మరణంతో పేదింటికి చెందిన ఆ కుటుంబంలో చీకట్లు అ లుముకున్నాయి. రెక్కాడితేగానీ డొక్కాడని ఆ ఇంటిలో పూట గడవడమే గగనం కాగా తల్లి కూలీ పనులు చేస్తుండగా పాఠశాలకు వెళ్లాల్సిన పిల్లలుఇంటికే పరిమితమయ్యారు. తండ్రి మరణంతో అర్ధాంతరంగా చదువు ఆపేయడం తెలుసుకున్న పాఠశాల యాజమాన్యం ఓ బాలికకు ఉచిత విద్యను అందించేందుకు నిర్ణయించింది. ఈ మేరకు గురువారం ఆ బాలికకు ఉచిత ప్రవేశం కల్పిస్తూ పాఠశాల యాజమాన్యం ఉత్తర్వులు విడుదల చేసింది. వివరాల్లోకి వెళితే చొప్పదండి ఆర్నకొండ గ్రామానికి చెందిన చీకట్ల మహేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. నిరుపేద వర్గానికి చెందిన ఆయన కూలీ నాలీ చేస్తూ కుటుంబాన్ని వెళ్లదీస్తున్నాడు. ప్రమాదంలో ఆయన మరణించడంతో కుటుంబ పోషణ భారంగా మారి, పిల్లల చదువులు సైతం నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న గ్రామంలోని అక్షర పాఠశాల నిర్వాహకుడు తమ్మడి కనకరాజు దివంగత మహేందర్ ఇంటికి వెళ్లి పెద్ద కూతురు సిరిచందనకు నర్సరీలో ఉచితంగా విద్య అందిస్తానని హామీ ఇచ్చాడు. ఇచ్చిన హామీ మేర కు గురువారం తన పాఠశాలలో ఆమెకు ప్రవేశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశాడు. ఉచిత విద్యను అందిస్తూ తన ఉదారతను చాటుకున్న పాఠశాల కరెస్పాండెంట్ కనకరాజును గ్రామస్తులు అభినందించారు. చిన్నారి చదువుపై ఉదారతను కనబరచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## త్వరలో నారాయణపూర్ రిజర్వాయర్‌కు నిధులు

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషితో మంత్రి ఉత్తమ్‌కుమార్ హామీ

**ప్రజాపక్షం/గంగాధరః** పాలకులు మారారు.. ప్రభుత్వాలు మారాయి.. ఎవరో వస్తారు.. ఏదో చేస్తారు అని 20 ఏళ్లుగా ఎదురుచూస్తూ విసిగి వేసారని నారాయణపూర్ నిర్వాసితులకు ఎదురుచూపు ఫలించబోతోంది. చిమ్మ చీకట్లో వెలుగు రేఖలు విరజిమ్మినట్లుగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు తీపి కబురును అందించారు. కరీంనగర్లో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని కలిసి నారాయణపూర్ రిజర్వాయర్‌ను గురించి ఎమ్మెల్యే సత్యం వివరించారు. దీంతో స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాజెక్టుకు నిధులు కేటాయించడం ఇప్పటికే ఆలస్యమైందని, ఇచ్చిన మాట ప్రకారం నారాయణపూర్ ప్రాజెక్టు కింద భూసేకరణకు రూ.23 కోట్లు, ప్రాజెక్టు పూర్తికి మరో రూ.20 కోట్లు కేటాయిస్తామని మంత్రి ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. దీంతో త్వరలోనే నారాయణపూర్ రిజర్వాయర్ పనులు ప్రారంభం కానున్నాయి. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ప్రతిపక్షంలో నారాయణపూర్ రిజర్వాయర్ పూర్తిచేసి నిర్వాసితులను ఆదుకోవాలని పోరాటం చేసినట్లు గుర్తు చేశారు. మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లను నారాయణపూర్ గ్రామానికి తెచ్చి, నిర్వాసితుల కష్టాలను ప్రత్యక్షంగా చూపించినట్లు తెలిపారు. స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రిజర్వాయర్‌ను పూర్తి చేయడానికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని వివరించారు.

## శుభ్రంగా తరగతి గదులు

**ప్రజాపక్షం/సిద్దిపేటప్రతినిధి :** వేసవి సెలవులు ముగించుకొని పాఠశాలలు తిరిగి తెరుచుకునేటప్పటికి తరగతి గదులను శుభ్రంగా ఉంచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. గురువారం ఐడిఓసి ఎసిఎల్‌బి చాంబర్‌లో ప్రభుత్వం బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, జూనియర్ కళాశాల ఏర్పాట్లపై సమీక్షించారు. ఆమె మాట్లాడారు. యూనిఫారం సకాలంలో అందించాలన్నారు. పునఃప్రారంభం నాటికి విద్యుత్ మరమ్మతులు పూర్తి చేయాలన్నారు.

## రైతులకు బోనస్ చెల్లింపుల్లోనూ 'పెద్దపల్లి టాప్'

### ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**ప్రజాపక్షం/పెద్దపల్లిప్రతినిధిః** పెద్దపల్లి జిల్లాలో ధాన్యం కొలువలలో, బోనా చెల్లింపులలో జిల్లా అగ్రగామిగా ఉందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. గురువారం రోజునకరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి,రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, వానాకాలం పంట సన్నద్ధత ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ , సహచర ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మరియు పలు జిల్లాల కలెక్టర్లతో కలిసి పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ గత వర్షాకాలంలో తెలంగాణ రాష్ట్రంలో 1234 కోట్ల రూపాయలు సన్నవడ్లకు బోనస్ గా చెల్లించగా, అందులో 114 కోట్ల రూపాయలు పెద్దపల్లి జిల్లాకే చెల్లింపులు చేయడం జరిగిందని చెప్పారు. అలాగే, 59 కోట్ల రూపాయలు పెద్దపల్లి నియోజకవర్గానికి బోనస్ డబ్బులు అందాయన్నారు. ఇట్టి చెల్లింపులు రాష్ట్రములోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. జిల్లాలో 3.66 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించి 91శాతం డబ్బులను రైతులకు సకాలంలో అందించి ప్రభుత్వానికి ఎంతో పేరు ప్రతిష్టలు తీసుకురావడం జరిగిందన్నారు. ఎలాంటి కటింగులు లేకుండా ధాన్యాన్ని సేకరిస్తున్నట్టు చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో క్వింటాలకు 10 నుండి 15 కిలోల చొప్పున కటింగులు పెట్టి రైతులను నిలువునా దోచుకున్నారని చెప్పారు. గతంలో కొందరు మిల్లర్లు సిఎంఆర్ పెట్టకుండా ఎగవేసిన బకాయిలను సైతం రాష్ట్ర ప్రభుత్వం రాబట్టి ప్రజలకు మేలు చేస్తుందని అన్నారు. ఇదే క్రమంలో ఇటీవల ధాన్యం కొనుగోలు సెంటర్ల ద్వారా సేకరించిన సన్న వడ్లను మిల్లర్లకు అప్పగించడం జరిగిందని, అయితే ప్రస్తుత సీజన్లో ఇట్టి వడ్లకు నూక శాతం ఎక్కువగా ఉంటుందని మిల్లర్లు ఆందోళన చెందుతున్నారని ఎమ్మెల్యే విజయ రమణ రావు మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఇట్టి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఆయన మంత్రి కోరారు. అలాగే పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి సాగునీటి సమస్య లేకుండా చూడాలని మంత్రిని కోరారు. గత బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో కాకతీయ కాలువకు ఎలాంటి మరమ్మతులు చేయలేదన్నారు. ప్రస్తుతం వరద కాలువ ద్వారా నీటి పంపిణీ చేసి రైతులను ఆదుకోవడమే కాకుండా రెండు టీఎంసీల నీటిని ఆదా చేయడం జరిగిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించి నిర్మాణాలు పూర్తి చేయకుండా ఆర్థిక ఇబ్బందుల వల్ల వదిలివేసిన పేద కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు కేటాయించడంలో సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. ఈ సమస్యను పరిష్కరించి కొత్తగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు,కలెక్టర్లు,పలు శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి

కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ పథకంలో భాగంగా రూ. 50 వేల నుండి రూ. 1 లక్ష వరకు గల యూనిట్ కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులను ఎంపిక చేసి, జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మంజూరు పత్రాలు పంపిణీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, అల్పసంఖ్యాక వర్గాలు, ఇతర వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి



**ప్రజాపక్షం/ నస్పూర్:** ప్రజలకు నిరంతరం త్రాగునీటిని అందించేందుకు అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన ట్యాంక్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో నిర్మిస్తున్న అమృత్ 2.0 నీటి ట్యాంక్ నిర్మాణ పనులను మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణతో కలిసి సందర్శించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం, అమృత్ 2.0 పథకాల ద్వారా ప్రతి ఇంటికి నిరంతరం త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో పట్టణంలో చేపట్టిన అమృత్ 2.0 నీటి ట్యాంక్ నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని ఆస్నాద్, గంగారం గ్రామాలలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహశిల్దార్ మల్లిఖార్జున్తో కలిసి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. జిల్లాలో ప్రస్తుతం నెలకొన్న అకాల వర్షాల పరిస్థితులలో కొనుగోలు కేంద్రాలలోని ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని, సన్న రకం వడ్లు విక్రయించిన రైతులకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల అదనపు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల కోసం త్రాగునీరు, నీడ, ఓఆర్ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైన గోనెసంచులు, టార్పాలిన్లను సమకూర్చడం జరిగిందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేసిన కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ మను చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎసిపి




**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ ఎసిపిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నర్సింలు గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మను చౌదరిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన పూల మొక్కను అందజేశారు.

## 325 క్వింటాళ్ల మక్కల చోరీ కేసులో నిందితుల అరెస్ట్..




**ప్రజాపక్షం/నర్సాపూర్:** 325 క్వింటాళ్ల మక్కల (మొక్కజొన్న)తో కూడిన లోడును గత నెల 23న దొంగతనం చేసి,విక్రయించిన ఇద్దరు దొంగలను అరెస్టు చేసి,రిమాండ్కు తరలించిన ఘటన నర్సాపూర్ (జి) పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది.కల్లూరు గ్రామానికి చెందిన బొద్దుల శ్రీనివాస్ అనే వ్యక్తికి చెందిన 325 క్వింటాళ్ల మక్కలను గత నెల ఏప్రిల్ 23న ఒక వ్యక్తి లారీలో లోడ్ చేసి తీసుకెళ్తానంటూ,మోసగించి,మక్కలను చోరీచేశాడు.చోరీ జరిగిన విషయాన్ని ఆలస్యంగా గుర్తించిన బాధితుడు ఈనెల 13న నర్సాపూర్(జి) పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.దీంతో కేసు నమోదు చేసిన నర్సాపూర్ పోలీసులు.వెంటనే ఉన్నతాధికారులకు తెలియ చేసి జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశాలతో ఒక ప్రత్యేక టీం ఏర్పాటు చేసి విచారణ చేపట్టటం జరిగింది.విచారనాలో రాజీవ్ నగర్ తాండకు చెందిన బాదావత్ సంతోష్,కంటేశ్వర్కు చెందిన అబ్దుల్ రజాక్ అనే ఇద్దరు నిందితులైన లారీ డ్రైవర్లు 325 క్వింటాళ్ల మక్కల లోడును కామారెడ్డి సమీపంలో ఉన్న స్నేహ చికెన్ ఫార్మ్ గోదాంకు పివి ఏజెన్సీ ద్వారా విక్రయించి,రూ.7,48,000 సోమ్ము చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు.సాంకేతిక పరిజ్ఞానం తో గురువారం బైంసా నుంచి నిర్మల్ వైపు వెళ్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు గుర్తించి,అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు.విచారణలో తామే 325 క్వింటాళ్ల మక్కలను దొంగతనం చేసి,విక్రయించినట్లు నిందితులు అంగీకరించారు.
పోలీస్ లు నేరస్థుల నుంచి రెండు లారీలు 3 మొబైల్ ఫోన్లు స్వాదీనం..
ఈ ఘటనలో మరి కొంతమంది పాత్ర ఉన్నట్లు గుర్తించామని,వారిని కూడా విచారించి అదుపులోకి తీసుకుంటామని తెలిపారు.కేసును చాకచక్యంగా పరిశోధించిన నిర్మల్ రూరల్ సీఐ మున్నూరు కృష్ణ,ఎస్సై సాయి కిరణ్ ను జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల అభినందించారు.ఈ ప్రతిక సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## పరిశ్రమలో కార్మికుల మధ్య ఘర్షణ.. ఒకరు మృతి



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల్ కళ్ళకల్ పరిశ్రమక వాడలోని కిసాన్ ఇండస్ట్రీస్ లో ఇద్దరు కార్మికుల మధ్య ఘర్షణ జరిగింది. ఆ తోపులాటలో ఒకరు మృతి చెందగా మరొకరు పరారీలో ఉన్నట్లు స్థానికులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం కేరళ రాష్ట్రానికి చెందిన నలిన్ కుమార్ (50) సం॥ శ్రీకాకుళం కి చెందిన నరేష్ ఒకే రూమ్ లో ఉంటూ పరిశ్రమలో పని చేసేవారు. బుధవారం రాత్రి ఇద్దరూ మద్యం సేవించి గొడవ పడగా నరేష్ నలిన్ కుమార్ ను ఒక్కసారిగా తోసేయడంతో కింద పడి తల పగిలి మృతి చెందాడు. గురువారం ఉదయం పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు రూమ్ లోకి వెళ్లి చూడగా నలిన్ కుమార్ రక్తపు మడుగులో చనిపోయి ఉన్నాడు. పరిశ్రమ యాజమాన్యులు పోలీసులకు సమాచారం ఇవ్వగా విషయం తెలుసుకున్న డి.ఎస్.పి నాగేందర్ గౌడ్, సిఐ రంగా కృష్ణ,ఎస్ఐ సుభాష్ గౌడ్ లు పోలీస్ సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

2,85,446,960 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** యాసంగి (రబి) సీజన్ కు ధాన్యం సేకరణ రికార్డు స్థాయిలో కొనుగోలు జరుగుతుందని గత సీజన్ లో ఈ రోజుతో పోలిస్తే ఈ రబీ సీజన్లో ఈ రోజు వరకు 25,000 మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోలు చేసి అతివేగంగా రైతుల ఎకౌంట్లో డబ్బులు జమ చేసేలా చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడించారు. గురువారం హవేలీఘన్ పూర్ మండలం బూరుగుపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తాసిల్దార్ సింధు రేణుక తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో యాసంగి సీజన్ వడ్ల సేకరణ కోసం మొత్తం 496 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు.
మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు గతంలో కంటే కొనుగోలు సమర్ధవంతంగా నిర్వహించి జిల్లాలో రైతులకు వేగంగా చెల్లింపులు జరిగాయనీ తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళు తుది దశలో ఉన్నాయని మరో వారం రోజుల్లో జిల్లాలో అన్నీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు తరలించటం జరుగుతుందని అన్నారు. బూర్గుపల్లి కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుధి దశలో ఉన్నందున త్వరితగతిన కేంద్రంలో ఉన్నధాన్యాన్ని కొనుగోలు పూర్తి చేసి మిల్లుకు ధాన్యం తరలించాలని నిర్వహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత రబీ 202324 సీజన్లో ఈరోజు వరకు 2,60,381.440 మెట్రక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 448.18 కోట్లు చెల్లింపులు జరిగాయని 61,108 మంది రైతులకు ప్రయోజనం చేకూరిందని తెలిపారు. 2024 2025 సంవత్సరం రబీ సీజన్లో 2952025 వ తేదీ నాటికి జిల్లాలో 2,85,446,960 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి 579.96 కోట్ల రూపాయలు రైతులకు చెల్లింపులు జరిగాయన్నారు. 68,588 మంది రైతులకు లబ్ధి చేకూరింది అన్నారు. గత సీజన్ తో పోలిస్తే ఈ రబీ సీజన్లో 25,000 మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోలు చేశామని తెలిపారు. చివరి గింజ వరకు దాన్యం సేకరిస్తామని స్పష్టం చేశారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని సూచించారు. తడిసిన ధాన్యం సైతం సేకరిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట హవేలీఘన్ పూర్ తాసిల్దార్ సింధు రేణుక, సంబంధిత కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

## ట్యాంకుల నిర్మాణానికి స్థలాల పరిశీలన



**ప్రజాపక్షం/బోధన్:** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో వాటర్ ట్యాంకుల నిర్మాణానికి బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో గురువారం స్థలాన్ని పరిశీలించారు. పట్టణంలోని ప్రెస్ కాలనీలో స్థలాన్ని సబ్ కలెక్టర్తో పాటు బోధన్ తహసీల్దార్ విఠల్, డిప్యూటీ ఇంజనీర్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. 700కెఎల్ కెపాసిటి వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించామన్నారు. అమృత్ 2.0 స్కీమ్లో భాగంగా స్థల పరిశీలన చేశామని, మరో స్థలాన్ని 600కెఎల్ కెపాసిటీతో ట్యాంకు నిర్మాణానికి అలియాబాగ్ బీటి నగర్లో పరిశీలించామన్నారు. ఆయన వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## సింగరేణి మనుగడ, కార్మికుల శ్రేయస్సే లక్ష్యం




**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ :** సింగరేణి సంస్థ మనుగడతో పాటు కార్మికుల శ్రేయస్సే ఎఐటియుసి ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా యూనియన్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి ముష్కే సమ్మయ్య, ఏరియా బ్రాంచ్ కార్యదర్శి ఎస్కె బాజీ సైదా అన్నారు. గురువారం ఎస్ఆర్పి 1 గనిలో ఏర్పాటు చేసిన ద్వార సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడారు. సింగరేణిలో 7వ సారి జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎఐటియుసి గెలిచిన వెంటనే కార్మికుల అనేక సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా ముందుకు తీసుకెళ్లామన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల ప్రకారం సింగరేణిలో కార్పొరేట్ వైద్యం కోసం హైదరాబాద్లో కార్పొరేట్ వైద్యశాలను ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. సొంత ఇంటి పథకం అమలు చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. శ్రీరాంపూర్ డివిజన్లో భూగర్భ గనుల జీవిత కాలాన్ని పెంచడానికి యాజమాన్యంతో మాట్లాడి ఒప్పించామని అన్నారు. సిబిఎస్ఇ సిలబస్ విద్యను కార్మికుల పిల్లలకు అందించాలని గుర్తింపు సంఘం చేసిన డిమాండ్ను యాజమాన్యం అంగీకరించి భూపాలపల్లి, కొత్తగూడెం, రామగుండం సెక్టర్ 3లలోని పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభించడం జరిగిందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం వరకు శ్రీరాంపూర్ డివిజన్లో సిబిఎస్ఇ సిలబస్తో కూడిన విద్యను అందించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, జిఎం కమిటీ చర్చల ప్రతినిధులు ప్రసాద్ రెడ్డి, బద్రి బుచ్చయ్య, గొల్లపల్లి రామచందర్, అఫ్రోజ్ ఖాన్, దాడి రాజయ్య, పరశురాములు, శివకుమార్, షాబాజ్ ఖాన్, శివకృష్ణ, అఖిల్, రాజు పాల్గొన్నారు.

## అమ్మే ధాన్యానికి..అవస్థలు ఎన్నెన్నో..

ధాన్యం కొనుగోలు తీవ్ర జాప్యం, రైతులకు ఎంతో నష్టం



**ప్రజాపక్షం/నిర్మల్ప్రతినిధి:** నిర్మల్ జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం, వర్షాలకు ధాన్యం తడిసి పోవడం, కూలీలు, లారీల కొరత వంటి సమస్యలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కుప్ప పోసి నెల రోజులు కావస్తున్నా కొనుగోళ్లు జరగడం లేదని, తేమ పేరుతో అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు ఆక్రోషిస్తున్నారు. జిల్లాలో 1.25 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా, లక్ష్యంలో సగం కూడా కొనుగోలు పూర్తి కాలేదు. క్వింటాలుకు రూ.2,320 (ఏగ్రేడ్) మద్దతు ధర ప్రకటించినా, తేమ పేరుతో అదనంగా 3కిలోల ధాన్యాన్ని తూకం వేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. 20రోజుల నుంచి పంట కాడనే ఉంటున్నాం. వర్షానికి మూడుసార్లు తడిసినై అని తర్లపాడుకు చెందుతున్నారు.

జాతీయ కౌన్సిల్ సమావేశాలలో

## ఎఐటియుసి నాయకులు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** రాజస్థాన్ రాష్ట్రంలో జైపూర్ లో జరుగుతున్న జాతీయ కౌన్సిలింగ్ సమావేశంలో నిర్మల్ జిల్లాకు చెందిన ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల గురించి చట్టాల గురించి సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశంలో అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై నేషనల్ కౌన్సిల్ సమావేశం తీర్మానం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.
**నిజామాబాద్ అర్బన్:** రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ పట్టణంలో ఏఐటియుసి జాతీయ కౌన్సిల్ సమావేశాలు గురువారం నుండి శనివారం వరకు (29,30,31) మూడురోజుల పాటు జరుగుతున్న నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా నుండి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో గుణాత్మక మార్పులు రావాలి



కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** విద్యారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నందున విద్యార్థుల్లో గుణాత్మక మార్పులు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ధర్మ సేవా సంస్థ వ్యవస్థాపకులు నిశాంత్ రెడ్డితో కలిసి ఆన్లైన్ ద్వారా యోగ, ధ్యానం తరగతుల నిర్వహణపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ధర్మసేవ స్వచ్ఛంద సంస్థల ద్వారా ఆన్లైన్ యోగ, ధ్యానం తరగతులు నిర్వహించి విద్యార్థుల్లో గుణాత్మక, నిర్మాణాత్మక మార్పులు తీసుకురావాలని తెలిపారు. గురుకులాలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు ప్రతి రోజు ఉదయం యోగా, సాయంత్రం ధ్యానం చేయించడం ద్వారా వారిలో మార్పు వస్తుందని, భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదిగి సమాజానికి సేవ చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ధర్మ సేవా సంస్థ విద్యార్థులకు ఉచితంగా ప్రతిరోజు ఆన్లైన్ ద్వారా యోగ, ధ్యానం కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఆడెపు భాస్కర్, సీతారాం, రమాదేవి, సజీవన్, ఉదయ్ బాబు, నదీమ్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులు, ధర్మ సేవా సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రక్ షీట్ లోపంతో రైతుల ఇబ్బందులు

కుంటాల రైస్ మిల్ వద్ద ధాన్యం తిరుగుపయనం..




**ప్రజాపక్షం/కుంటాల:** పిఏసిఎస్ సెంటర్ల నిర్లక్ష్యం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది.ధాన్యం కొనుగోళ్లలో అధికారుల సమన్వయ లోపం కారణంగా రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి నానా తంటాలు పడుతున్నారు. దొంగుర్గం పిఏసిఎస్ సెంటర్ నుంచి కుంటాలలోని ఒక రైస్ మిల్లుకు పంపిన వరి ధాన్యానికి సంబంధించిన ట్రక్ షీట్లో లోపాటు ఉండటంతో నాలుగు రోలుగా ధాన్యం అక్కడే నిలిచిపోయింది. నేడు(గురువారం)సదరు ధాన్యాన్ని తిరిగి పంపడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా, పిఏసిఎస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, సివిల్ సప్లై అధికారులు సమన్వయంతో రైతుల వద్ద నుండి వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తారు. ధాన్యం తూకం వేయగానే, అ బస్తాలను రవాణా చేసే లారీ నెంబరు, డ్రైవర్ వివరాలు, రైస్ మిల్ పేరు,ఎన్ని బస్తాలు పంపుతున్నారు. వంటి పూర్తి వివరాలను అధికారులు ధ్రువీకరించి ట్రాక్ షీట్ ను రైస్ మిల్కు పంపాలి. ఈ ట్రాక్ షీట్ ఆధారంగానే రైస్ మిల్లులు ధాన్యాన్ని అన్లోడ్ చేసుకుని రైతులకు సకాలంలో డబ్బులు చెల్లిస్తాయి. అయితే, దొంగుర్గం పిఏసిఎస్ సెంటర్ నుండి పంపిన వరి ధాన్యానికి సంబంధించిన ట్రక్ షీట్లో రైలుమిల్ పేరు లేకపోవడం, ఎన్ని వడ్ల ధాన్యం సంచులు పంపిస్తున్నారో అనే వివరాలు లేకపోవడం గందరగోళానికి దారితీసింది. ఈ లోపాల కారణంగా, రైతులు నాలుగు రోజుల నుండి కుంటాల రైస్ మిల్లు వద్ద తమ ధాన్యాన్ని అన్లోడ్ చేయించుకోలేక రైతుల ఇబ్బందులు పడ్డారు. ఈరోజు, ట్రక్ షీట్ లోని లోపాల కారణంగా చూపిస్తూ రైస్ మిల్లు సదరు ధాన్యాన్ని తిరిగి పంపింది. దీంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురువుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు తమ పండించిన పంటను అమ్ముకోవడానికి అనేక అడ్డంకులు ఎదుర్కొంటున్నారని, దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## రైస్మిల్లుల ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/నిజామాబాద్ప్రతినిధి:** జిల్లా కేంద్రానికి సమీపంలోని ఆర్సపల్లి, ఖానాపూర్, సారంగాపూర్ ప్రాంతాలలోని రైస్మిల్లులను కలెక్టర్ రాజీవ్గాంధీ హన్మంతు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ కిరణ్కుమార్తో కలిసి ఆర్సపల్లిలోని రుద్ర రైస్మిల్లును, ఖానాపూర్లోని ఎల్జీ ఆగ్రో ఇండస్ట్రీస్, వీరభద్ర రైస్మిల్, సారంగాపూర్లోని అనూ ఫుడ్స్ రైస్మిల్లులను సందర్శించారు. ఆయా మిల్లులకు కొనుగోలు కేంద్రాల నుండి ఎన్ని లారీల ధాన్యం పంపించారు. వాటిని దిగుమతి చేసుకున్నారా, ఎంత పరిమాణంలో మిల్లింగ్ జరిపారు. మిల్లింగ్ చేసిన బియ్యాన్ని ఎలా భద్రపరుస్తున్నారు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. మిల్లుల వద్ద ఏమైనా తరుగు తీస్తున్నారా అని కలెక్టర్ ఆరా తీశారు. మ ఉందస్తుగానే రుతుపవనాల ప్రవేశంతో వర్షాలు కురుస్తున్నందున ధాన్యాన్ని వెంటాదివెంట దిగుమతి చేసుకోవాలని మిల్లర్లకు సూచించారు. ధాన్యం నిల్వలను సకాలంలో దించుకోకపోతే వర్షాలతో తడిసిపోయే ప్రమాదముంటుందన్నారు. ఇప్పటికే 90 శాతానికి పైగా ధాన్యం సేకరణ ప్రక్రియ పూర్తయిందని, చివరి దశలో మిగిలిన ధాన్యం నిల్వలను కూడా సకాలంలో దిగుమతి చేసుకుని సామర్థ్యం మేరకు పూర్తిస్థాయిలో మిల్లింగ్ చేయాలని హితవు పలికారు. వెంట డీఎస్ఓ అరవింద్రెడ్డి, శ్రీకాంత్రెడ్డి, తదితరులున్నారు.

## ధాన్యం అమ్ముకోవడానికి రైతుల కష్టాలు

కొనుగోలు కేంద్రాల వద్ద వారాల తరబడి నిరీక్షణ

**ప్రజాపక్షం/చింతలమానేపల్లి:** చింతలమానేపల్లి మండల కేంద్రంతో పాటు రవీంద్రనగర్ 1లో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ, రైతులు తమ ధాన్యం విక్రయించడానికి పది రోజులుగా ఎదురుచూస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని సకాలంలో తీసుకోకపోవడంతో రాత్రింబగళ్లు అక్కడే ఉండి కాపలా కాయాల్సిన దుస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేఘాలు కమ్ముకుంటుండటంతో పంటను కాపాడుకోవడం వారికి మరింత ఆందోళన కలిగిస్తోంది. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి సరైన స్థలం లేకపోవడం, రాత్రి వేళల్లో పశువుల సంచారం, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రక్షణ కల్పించకపోవడంతో రైతులు తమ పంటను పూర్తిగా కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తమ గోడును అధికారులు పట్టించుకోవడం లేదని, అక్కడి నిర్వాహకులు సైతం మీ పరిస్థితిని జిల్లా కలెక్టర్కు, ఆర్డిఓకు, తహసీల్దార్కు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని సమాధానం ఇస్తున్నారని రైతులు వాపోతున్నారు. దీంతో ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నారు.

**క్వింటాలుకు 5 నుండి 10 కిలోల కోత..**

హమాలీల కూలీ డబ్బులు కూడా ఎక్కువ తీసుకుంటున్నారని, మధ్యలో దళారులు రైతుల వద్ద డబ్బులు తీసుకుని హమాలీలకు చెల్లించకుండా దళారీ వ్యవస్థను నడిపిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై జిల్లా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయాలని, ధాన్యంపై ఎలాంటి కోతలు లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. **వారం క్రితం ధాన్యాన్ని తీసుకొచ్చా... గ్రామానికి చెందిన రైతు బాబు రావు**



వారం రోజులుగా కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి ఎదురుచూస్తున్నా ఇప్పటివరకు కొనుగోలు చేయలేదని డబ్బా గ్రామానికి చెందిన రైతు బాబురావు ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# క్రీడ

## గుజరాత్‌తో ఎలిమినేటర్ మ్యాచ్
# ముంబై కీలక మార్పులు..



ఐపిఎల్ 2025 సీజన్‌లో ముంబై ఇండియన్స్ కీలక పోరుకు సిద్ధమైంది. ముల్లాన్‌పూర్ వేదికగా శుక్రవారం జరిగే ఎలిమినేటర్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టే టోర్నీలో ముందడుగు వేయనుండగా.. ఓడిన జట్టు ఇంటిబాట పట్టనుంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇరు జట్లు విజయమే లక్ష్యంగా సన్నదమవుతున్నాయి.

పంజాబ్ కింగ్స్‌తో జరిగిన తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ముంబై 7 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. బ్యాటింగ్ వైఫల్యం ఆ జట్టును దెబ్బతీసింది. ఈ క్రమంలోనే టీమ్ తప్పిదాలను సరిదిద్దుకోవడంపై హార్దిక్ సేన ఫోకస్ పెట్టింది. ఎలిమినేటర్ మ్యాచ్‌కు రెండు మార్పులతో బరిలోకి దిగే అవకాశం ఉంది. డబ్ల్యూటీసీ ఫైనల్ నేపథ్యంలో సౌతాఫ్రికా ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ స్వదేశం వెళ్లిపోగా.. అతని స్థానంలో ముంబై ఇండియన్స్ ఇంగ్లండ వెటరన్ ఓపెనర్ జానీ బెయిర్ స్టోను తీసుకుంది.

**రోహిత్‌కు జతగా బెయిర్ స్టో..**

రోహిత్ శర్మతో కలిసి బెయిర్ స్టో ఓపెనింగ్ చేసే అవకాశం ఉంది. అతని ఐపీఎల్ అనుభవం ముంబైకి కలిసిరానుంది. మరోవైపు ఈ సీజన్‌లో రోహిత్ శర్మ నిరాశజనక ప్రదర్శన కొనసాగుతోంది. కనీసం కీలక ఎలిమినేటర్ మ్యాచ్‌లోనైనా అతను రాణించాలని ఆ జట్టు అభిమానులు కోరుకుంటున్నారు. రోహిత్ అదిరిపోయే ఆరంభం అందిస్తే ముంబై భారీ స్కోర్ చేసే అవకాశం ఉంది. మిడిలార్డర్‌లో సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, నమన్ ధీర్, మిచెల్ సాంట్నర్ తో పాటు చరిత్ అసలంక, బెవాన్ జకోబ్స్‌లో ఒకరు ఆడనున్నారు.

**చరిత్ అసలంకకు చోటు..?**

సూర్య సూపర్ ఫామ్‌లో ఉండగా.. తిలక్ వర్మ తన బ్యాట్ ఝులిపించాల్సి ఉంది. హార్దిక్ పాండ్యా, నమన్ ధీర్, మిచెల్ సాంట్నర్ పర్వాలేదనిపిస్తున్నారు. చరిత్ అసలంక, బెవన్ జాకోబ్స్‌లో ఒకర్ని ఆడించనున్నారు. పేస్ బాధ్యతలను జస్‌ప్రీత్ బుమ్రాతో పాటు ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్ పంచుకోనున్నాడు. ఈ ముగ్గురికి అండగా హార్దిక్ పాండ్యా కూడా బౌలింగ్ చేయనున్నాడు. బుమ్రా బౌలింగ్ కీలకం కానుంది.

## దుమ్మురేపిన ఆర్‌సిబి బౌలర్లు
# పంజాబ్ ఆల్ ఔట్!



ఐపిఎల్ 2025 సీజన్‌లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన క్వాలిఫయర్1లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సిబి) బౌలర్లు దుమ్మురేపారు. పిచ్ నుంచి లభిం చిన అడ్వాంటేజ్‌ను అందిపుచ్చుకున్న ఆర్‌సిబి బౌలర్లు వరుసగా వికెట్లు తీసారు. దాంతో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ పంజాబ్ కింగ్స్ 14.1 ఓవర్లలో 101 పరుగులకు కుప్పకూలింది. పంజాబ్ బ్యాటర్లలో మార్కస్ స్టోయినీస్(17 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 26) మినహా అంతా విఫలమయ్యారు. ఆర్‌సిబి బౌలర్లలో జోష్ హాజెల్ వుడ్3/21), సుయాశ్ శర్మ(3/17) మూడేసి వికెట్లు తీయగా.. యశ్ దయాల్(2/26) రెండు వికెట్లు పడగొట్టాడు. భువనేశ్వర్ కుమార్, రొమారియో షెపెర్డ్‌కు చెరో వికెట్ దక్కింది.

**నిప్పులు చెరిగిన ఆర్‌సిబి బౌలర్లు..**

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ కింగ్స్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. యష్ దయాల్ వేసిన రెండో ఓవర్‌లోనే ప్రియాన్ష్ ఆర్య(7) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. ఆ మరుసటి ఓవర్‌లోనే దూకుడుగా ఆడిన ప్రభ్‌సిమ్రాన్ సింగ్(18)ను భువనేశ్వర్ కుమార్ కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. జోష్ హాజెల్ వుడ్ వేసిన నాలుగో ఓవర్‌లో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(2) కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. తన మరుసటి ఓవర్‌లో హాజెల్ వుడ్. జోష్ ఇంగ్లీస్(4)ను పెవిలియన్ చేర్చాడు. దాంతో పంజాబ్ కింగ్స్ 38 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది.

**తిప్పేసిన సుయాశ్ శర్మ..**

పవర్ ప్లే అనంతరం నెహాల్ వధేరా(8)ను యశ్ దయాల్ ఔట్ చేయగా.. శశాంక్ సింగ్(3), ఇంపాక్ట్ ప్లేయర్ ముషీర్ ఖాన్(0)లను సుయాశ్ శర్మ ఒకే ఓవర్‌లో పెవిలియన్ చేర్చాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా.. మరోవైపు మార్కస్ స్టోయినీస్ భారీ సిక్సర్లు కొట్టాడు. అయితే అతన్ని సుయాశ్ శర్మ క్లీన్ బౌల్డ్ చేసి పంజ్‌ను కోలుకోలేని దెబ్బతీసాడు. 78 పరుగులకే పంజాబ్ 8 వికెట్లు కోల్పోవడంతో 100 పరుగులైనా చేస్తుందా? అనే సందేహం కలిగింది. అజ్మతుల్లా ఒమర్జాయ్, హర్‌ప్రీత్ బ్రార్ ఆచితూచి ఆడి ఆ దిశగా నడిపించారు. కానీ హర్‌ప్రీత్ బ్రార్(4)ను రొమారియో షెపర్డ్ క్లీన్ బౌల్డ్ చేసి వారి ప్రయత్నాన్ని అడ్డుకున్నాడు. దాంతో 9వ వికెట్‌కు నమోదైన 19 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన కైల్ జెమీసన్ బౌండరీ బాది జట్టు స్కోర్‌ను 100 పరుగులు ధాటించాడు. జోష్ హాజెల్ వుడ బౌలింగ్‌లో జితేశ్ శర్మ స్టన్నింగ్ క్యాచ్‌తో ఒమర్జాయ్ ఔటయ్యాడు. దాంతో పంజాబ్ ఇన్నింగ్స్ ముగిసింది.


## ఇదేం కామెంట్రీ.. ఎబి డివిలియర్స్ ఫైర్!



ఐపిఎల్ 2025 సీజన్ కామెంటేటర్లపై సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సిబి) మాజీ ప్లేయర్ ఎబి డివిలియర్స్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. పనిగ ట్టుకొని ఆర్‌సిబిపై విమర్శలు గుప్పిస్తున్నారని మండిపడ్డాడు. తమ వ్యాఖ్యానంతో ఆర్‌సీబీని తక్కువ చేసి మాట్లాడుతున్నారని అసహనం వ్యక్తం చేశాడు. ఐపిఎల్ 2025 సీజన్‌లో భాగంగా లక్నో సూపర్ జెయింట్స్‌తో లక్నో వేదికగా జరిగిన ఆఖరి మ్యా చ్‌లో ఆర్‌సీబీ ఘన విజయం సాధించి క్వాలిఫయర్1కు అర్హత సాధించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లు ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ 227 పరుగుల భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది. ఫామ్‌లో లేని రిషభ్ పంత్ విధ్వంసకర శతకంతో చెలరేగాడు. దాంతో ఆర్‌సీబీ బౌలర్లపై కామెంటేటర్లు విమర్శలు గుప్పించారు. పిచ్ కండిషన్స్‌తో సంబంధం లేకుండా ఆర్‌సీబీ బౌలర్లపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ కామెంట్స్‌పై తాజా స్పందించిన ఏబీ డివిలియర్స్.. కామెంటేటర్ల తీరును తప్పుబట్టాడు.

# రీల్


## 4 గంటల్లోనే పవన్ డబ్బింగ్ పూర్తి



చాలా రోజులు తర్వాత తెలుగు సినిమా నుంచి రిలీజ్‌కి రాబోతున్న భారీ చిత్రమే హరిహర వీరమల్లు కోసం అందరికీ తెలిసిందే. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఈ సినిమాని క్రిష్ ఇంకా జ్యోతి కృష్ణలు తెరకెక్కించారు. అయితే ఈ సినిమా ఎట్టకేలకి రిలీజ్ డేట్ ఫిక్స్ చేసుకున్న నేపథ్యంలో ఇప్పుడు మేకర్స్ సమయంకి వ్యతిరేకంగా పరిగెడుతున్నారు. ఇలా ట్రైలర్ కోసం కూడా ఆసక్తిగా ఎదురు చూస్తుండగా ఈ చిత్రంకి పవన్ కళ్యాణ్ కూడా డబ్బింగ్ చెప్పాల్సి ఉండడం మరింత టెన్షన్ గా మారింది. అయితే ఈ డబ్బింగ్ ని పవన్ కళ్యాణ్ ఫైనల్‌గా ముగించేశారు. ఒక పక్క ఓజి షూటింగ్‌ని చేస్తూనే దానిని ముగించి రాత్రి 10 గంటలకి హరిహర వీరమల్లు డబ్బింగ్ స్టార్ట్ చేసి ఏకధాటిగా 4 గంటల్లోనే పూర్తి చేసి తన డెడికేషన్ చూపించారు. ఇక నెక్స్ట్ మాత్రం ట్రైలర్ రావాల్సి ఉందని చెప్పాలి.

## యాక్షన్ కింగ్ దర్శకత్వంలో ‘సీతా పయనం’

యాక్షన్ కింగ్ అర్జున్ దర్శకుడిగా తొలిసారి తెలుగులో దర్శకత్వం వహిస్తూ కూతురు ఐశ్వర్య ను హీరోయిన్‌కు టాలీవుడ్‌కు పరిచయం చేస్తున్న చిత్రం సీతా పయనం . స్వయంగా అర్జున్ నిర్మిస్తూ, కథ, స్క్రీన్ ప్లే అందించిన ఈ సినిమాతో కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర సోదరుడి కుమారుడు నిరంజన్ హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. అనూప్ రూబెన్స్ సంగీతం అందించాడు. అర్జున్, ప్రకాశ్ రాజ్, ధృవ్ సర్జా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకుడు సుకుమార్, ఉపేంద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇదిలాఉంటే ఇప్పటికే రిలీజైన ఈ మూవీ టీజర్ ఆద్యంతం ఆకట్టుకునేలా ఉం ది. కుటుంబాలు, రిలేష న్స్, లవ్ నేపథ్యంలో సిని మాను తెరకెక్కించినట్లు స్పష్టంగా అర్థమవుతోంది.




## ‘మాస్ జాతర’ కొత్త రిలీజ్ డేట్



మన టాలీవుడ్ సీనియర్ హీరోస్‌లో మోస్ట్ ఎనర్జిటిక్ హీరో మాస్ మహారాజ రవితేజ కూడా ఒకరు. మరి తాను హీరోగా యంగ్ సెన్సేషన్ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్న రెండో చిత్రమే మాస్ జాతర. కొత్త దర్శకుడు బాను భోగవరపు తెరకెక్కిస్తున్న ఈ సినిమా పట్ల మంచి హైప్ ఆల్రడీ ఉంది. అయితే ఈ మే లోనే విడుదల కావాల్సి ఉన్న ఈ చిత్రం వాయిదా పడింది. ఇక కొత్త డేట్ కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్ కి ఇపుడు ఫైనల్ గా మేకర్స్ ఆ డేట్ ని ఇచ్చేసారు. రవితేజపై ఒక మాస్ పోస్టర్ ని విడుదల చేసి ఈ ఆగస్ట్ 27న గ్రాండ్‌గా వరల్డ్ వైడ్ ఈ చిత్రం విడుదల చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేసేసారు. దీనితో మాస్ ఫ్యాన్స్ ఆరోజుకి రెడీ అయ్యిపోవాలని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి భీమ్స్ సంగీతం అందిస్తుండగా సితార ఎంటర్టైన్మెంట్స్ అలాగే ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

# మతోన్మాదం తప్ప బిజెపికి ప్రజా సమస్యలే పట్టవు

### సమాజం మార్పు కోసం త్యాగాలు చేస్తున్నది కమ్యూనిస్టులే: మునుగోడు 15వ సిపిఐ మండల మహాసభకు హాజరైన సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి.. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



ప్రజాపక్షం /మునుగోడు: భారతదేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషించడమే తప్ప దేశ ప్రజల సమస్యలు బిజెపి ప్రభుత్వానికి పట్టవని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి ఆరోపించారు గురువారం సిపిఐ 15వ మహాసభను మండలంలోని సింగారం గ్రామంలో ఏర్పాటు చేశారు ఈ మహాసభకు సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలసి వెంకట రెడ్డి పాల్గొన్నారు. ముందుగా అమరజీవి కామ్రేడ్ జినుకుంట్ల సాయిలు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆవిష్కరించి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం మహాసభ ను వెంకట్ రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ. దేశంలో బిజెపి ఎంఐఎం సహకారం తోనే మూడోసారి అధికారంలోకి వచ్చిందని ఎంఐఎం పార్టీకి బిజెపికి లోపాయికరంగా ఒప్పందాలు ఉన్నాయని ఆరోపించారు. గత కొన్ని రోజులుగా కర్రె గుట్ట ప్రాంతంలో నక్సలైట్ల స్థావరాలు పై గురిపెట్టి విదేశీ శత్రువుల మీద దాడి మాదిరిగానే నక్సలైట్లను హతం చేసే చర్యలను తీవ్రంగా ఖండించారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపికి ప్రతిపక్షంలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలు బిజెపి కి సపోర్ట్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టుకు నిధులు కేటాయించకుండా ఆంధ్రాలో కొత్త భనక చర్ల ప్రాజెక్టు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయడం దారుణం అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా ఆంధ్ర రాష్ట్రంలో నూతనంగా నిర్మించబోయే ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పోరాడేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంలో ఉన్న బిజెపి సహకరించడం లేదని పేర్కొన్నారు. బిజెపిని ఓడించేందుకు కాంగ్రెస్ పార్టీతో లౌకికవాదంగా సిపిఐ పనిచేస్తుందని అన్నారు.

**సమాజం మార్పు కోసం త్యాగాలు చేస్తున్నది కమ్యూనిస్టులే:ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

సమాజం మార్పు కోసం త్యాగాలు చేస్తున్నది కమ్యూనిస్టులేనని అధికారం కోసం తాత్కాలిక ప్రయోజనాల కోసం ఇతర పార్టీలు పనిచేస్తున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సత్యం పేర్కొన్నారు.సిద్ధాంతం పరంగా దేశంలో ఉన్న ఆర్థిక అసమర్థులకు వ్యతిరేకంగా కష్టజీవుల రాజ్యం కోసం 100 సంవత్సరాల నుండి అనేక పోరాటాలు చేసిన ఘనమైన చరిత్ర సిపిఐకి ఉందన్నారు. గతంలో జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో సిపిఐ పాత్ర కీలకంగా ఉందని దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు గుర్తించారని గుర్తు చేశారు. మునుగోడు ఉప ఎన్నికలను అడ్డుపెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని బలోపేతం చేయడం కోసం బిజెపి చేసిన దురాలోచన ప్రయత్నాలను కమ్యూనిస్టులు గ్రహించి ఆ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ని ఓడించడం జరిగిందన్నారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం పూర్తిగా కార్మిక, రైతాంగా,ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని నిత్యం ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తుందని ఆరోపించారు. అటవీ ప్రాంతంలో ఆదివాసుల వద్ద ఉన్న ఖనిజ సంపదను కొల్లగొట్టేందుకు కర్రెగుట్టలపై కాగార్ ఆపరేషన్ పేరుతో నక్సలైట్లను అంతం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టెర్రరిజం పేరుతో భారతదేశంపై దాడులు చేస్తున్న పాకిస్తాన్‌తో చర్చలు జరుపుతున్న భారత ప్రభుత్వం శాంతి చర్చల కోసం సిద్ధమని చెప్పిన నక్సలైట్లను పిట్టలను కాల్చినట్టు కాల్చి శవాలను కూడా కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా దహనం చేయడానికి తీవ్రంగా ఖండించారు. ఎన్నో దశాబ్దాలకాలంగా ఫ్లోరైడ్ తో బాధపడుతున్న నల్లగొండ జిల్లాకు ప్రాజెక్టుల నిర్మాణంలో గత కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ప్రజా పాలనతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక సమస్యల పేరుతో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయొద్దని సాగునీటి ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలని కోరారు.అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని కోరారు. మునుగోడు నియోజకవర్గం లో కమ్యూనిస్టులు బలమైన ఉద్యమాలు నిర్వహించడం జరిగిందని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో తన బలోని నిరూపించుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.మెజార్టీ సంస్థలలో పో టీచేసి విజయం సాధించాలని అన్నారు. మండ ల కార్యవర్గ సభ్యుడు ఉప్పునూతల రమేష్ అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కురుమిద్దె శ్రీనివాసు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురిజ రామచంద్రం, బుల్గూరి నరసింహ, తీర్పారి వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురిగి చలపతి, బొమ్మరగోని లాలయ్య,మండల కార్యదర్శి చాపల శ్రీను,మండల సహాయ కార్యదర్శి మందు ల పాండు,మాజీ జెడ్పిటిసి గోస్కొండ లింగయ్య, మండల కార్యవర్గ సభ్యులు బండమీది యాదయ్య,దుబ్బ వెంకన్న,ఈదులకంటి కైలాస్,వనం వెంకన్న, ఎండి జానీ, బులుగూరి వంశీకృష్ణ, బండారి శంకర్, తదితరులు పాల్గొన్నారు.




## ఎంతో దూరంలో లేదు

(మొదటి పేజీ తరువాయి)

కలిసిపోవడానికి సిద్ధమవుతున్నారని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కొంత మంది వారిని తప్పుతోవ పట్టిస్తున్నారని, అయినప్పటికీ వారంతా భారత్‌లో కలిసిపోతామని ముక్తకంఠంతో చెప్పే రోజు వస్తుందని జోస్యం చెప్పారు. ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్నదంటూ పాకిస్తాన్‌పై విమర్శలు గుప్పించారు. అందుకు తగిన మూల్యాన్ని పాక్ చెల్లించుకుంటున్నదని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదాన్ని అణచివేయడానికి పటిష్టమైన వ్యూహాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. పాక్‌తో ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణ, చర్చల పరిధి గురించి ప్రస్తావించిన ఆయన, ఇప్పట్లో అవి సాధ్యమయ్యే అవకాశం లేదని చెప్పకనే చెప్పారు. ప్రస్తుతానికి చర్చలంటే ఉగ్రవాదం, పిఒకెలకు సంబంధించింది మాత్రమేనని అన్నారు. దేశ రక్షణ సామర్థ్యం భారీగా పెరిగిందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో స్వదేశీ ఆయుధ వ్యవస్థలు అద్భుత ప్రదర్శన యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేసిందని అన్నారు.




# మరింత జ్ఞానాన్ని పెంచుకునే అవకాశం




ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి : పాత్రికేయులకు శిక్షణ తరగతులు మరింతజ్ఞానాన్ని పెంచుకునే అవకాశం ఉందని ప్రెస్‌అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా నల్లమల ప్రాంతంలోని అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలోని అటవీశాఖ వనమాలిక వద్ద తెలంగాణరాష్ట్రవర్కింగ్ జర్నలిస్టు సంఘం, అటవీశాఖ సౌజన్యంతో రెండురోజుల జర్నలిస్టులశిక్షణ తరగతులు ప్రెస్‌అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభ ఉపన్యాస కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఈశిక్షణా తరగతులు వాస్తవానికి ములుగుజిల్లాలో ప్రారంభించాలని అనుకున్న సాంకేతిక సమస్యలు అవాంతరాలు ఎదురుకావడంతో అకాడమీ నిర్ణయంతో నల్లమల ప్రాంతాన్ని ఎంచుకున్నామన్నారు. దాదాపు 150మంది ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు శిక్షణ తరగతులకు తమపేర్లు నమోదు చేసుకున్నారని అన్నారు. రెండు సెషన్లలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా జర్నలిజంలో ఎదురవుతున్న సమస్యలు వర్తమానం, వివిధ అంశాలపై వక్తలు మాట్లాడతారని, జర్నలిస్టులకు జ్ఞానం పెంపొందించుకునేలా వివిధ అంశాలతోకూడిన పది పుస్తకాలకిట్టును అందిస్తున్నామని ఆపుస్తకాలు మీకు ఎంతో జ్ఞానాన్ని పెంపొందిస్తాయని గుర్తుచేశారు. ఈప్రారంభ సమావేశంలో ప్రముఖ సంపాదకులు శ్రీనివాస్, విశాలాంధ్ర ఎడిటర్ రామారావు, పియూడబ్ల్యూజే ఐజెయు జిల్లానాయకులు సుదర్శన్‌రెడ్డి, రాములు, కర్నయ్య, బాలయ్య, విజయ్, వెంకటస్వామి, తెలంగాణమీడియా సిబ్బంది పూర్ణచంద్రరావు, మేనేజర్ శనేశ్వర రెడ్డి, ఓఎస్‌డి రెహమాన్, దాదాపు 80మంది పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఇంకా ముగియలేదు

(మొదటి పేజీ తరువాయి)

వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో ఆయన ప్రయాణం రద్దయింది. దీనితో, దృశ్య మాధ్యమంగా బంగాల్‌లోని అలీపుర్దువార్‌లో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రాజెక్టును ప్రారంభించిన అనంతరం ఆయన సిక్కిం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారికి భారత్ తగిన శాస్తి చేసిందని హెచ్చరించారు. పాక్‌పై ఇప్పటికే మూడుసార్లు వారి సొంతగడ్డపైనే దాడులు చేశామని గుర్తు చేశారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లోని పల్జోర స్టేడియంలో జరిగిన సభను ఉద్దేశించి మాట్లాడుతూ, మమతా బెనర్జీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ముర్షిదాబాద్, మాల్దాలో జరిగిన హింసను తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వ క్రూరత్వం, ఉదాసీనతకు నిదర్శనంగా అభివర్ణించారు. మమతా బెనర్జీ సర్కారుపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని అన్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR - 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com